

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

J2239

ANDHRA PATRIKA — Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD — Regd H/VJ No 49

సంపుటం: 78; సంచిక: 13 ఉదయం * * * — విజయవాడ శనివారం 13-4-91 — పుటలు: 8, వెల: రు. 1-30పైసలు



నేడే కాంగ్రెస్ జాబితాఖరారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాద్, ఏప్రిల్ 12: రాష్ట్రంలో వచ్చేనెల లోక్‌సభ ఎన్నికలలో పోటీచేసే పార్టీ అభ్యర్థుల జాబితాను ఖరారు చేయడానికి ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ రేపు ఉదయం 11 గంటలకు గాంధీభవన్‌లో సమావేశమవుతుంది. ఈ జాబితాను రేపు ఖరారు చేసి ఢిల్లీలో పార్టీ ఉపసంఘానికి నివేదించనున్నట్లు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు తెలిపారు.

ఈరోజు గాంధీభవన్‌లో ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పార్టీ అభ్యర్థుల జాబితాను ఖరారు చేయడానికి రేపు సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి శ్రీమతి మీనాకుమారి ఆదేశించారని, ఈ మేరకు తాను రేపు ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశానని, ఈ సమావేశానికి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకుడిగా శ్రీ జగదేశ్ దేశాయ్ హాజరవుతున్నారని చెప్పారు.

రేపు జరుగనున్న ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం వివరాలను ఈ కమిటీ సభ్యులందరికీ తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

బెంగుళూరులోవున్న మాజీ కేంద్ర మంత్రి శ్రీ జలగం వెంగళరావు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిలకు కూడా ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా తెలియజేస్తున్నట్లు శ్రీ హనుమంతరావు తెలిపారు.

ప్రదేశ్ ఎన్నికల కమిటీ ఢిల్లీలోనే సమావేశమై లోక్‌సభకు పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఖరారు చేయాలని అనుకున్నామని, అయితే ముఖ్యమంత్రి శ్రీ జ్వాలాముఖరెడ్డి అనారోగ్య కారణం అవల్ల ఢిల్లీ రానందున ఈ జాబితాను రూపొందించలేకపోయామని ఆయన తెలిపారు.

గత కొద్ది రోజులుగా పార్టీ అధిష్టానవర్గం నాయకులతోను పార్టీ పరిశీలకులతోను ఢిల్లీలో చర్చలు జరిపిన శ్రీ హనుమంతరావు శుక్రవారం ఉదయం నగరానికి తిరిగి వచ్చారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీలు, ఒక్కొక్క లోక్‌సభ నియోజకవర్గంలో పోటీచేసే అభ్యర్థులకు ముగ్గురు పేర్లను ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీకి సిఫారసు చేసారని, ఆ పేర్లలో ఇద్దరి పేర్లను ఎ.ఐ.సి.సి.(ఐ) ఉపసంఘానికి ప్రదేశ్ ఎన్నికల కమిటీ సిఫార్సు చేయవలసిందిగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కోరిందని ఆ మేరకు జాబితాను ఖరారుచేసి ప్రదేశ్ ఎన్నికల కమిటీ పంపిస్తుందని శ్రీ హనుమంతరావు తెలిపారు.

ప్రదేశ్ ఎన్నికల కమిటీ రూపొందించనున్న జాబితాలో ఇద్దరు అభ్యర్థుల పేర్లతో సహా రద్దయిన లోక్‌సభ సభ్యులు కూడా ఉంటారని ఈ పేర్లలో పార్టీ ఒక్కటే ఎవరికీ ఇవ్వాలనేది పార్లమెంటరీ బోర్డు నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమర్పించనున్న అభ్యర్థుల జాబితాను ఎ.ఐ.సి.సి.(ఐ) ఉపసంఘం పరిశీలించి పార్లమెంటరీ బోర్డుకు పంపిస్తోందని ఆయన తెలిపారు. శనివారం నాడు గాంధీభవన్‌లో జరుగనున్న ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రి కూడా హాజరవుతున్నారని ఆయన చెప్పారు.

ఢిల్లీలో జరుగుతున్న పార్టీ ఉపసంఘం సమావేశానికి తాను, ముఖ్యమంత్రి వెళ్లనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశం ఎప్పుడు జరిగేది, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి శ్రీమతి మీరాకుమారి తెలుపుతారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రికి, తనకు మధ్య సత్సంబంధాలు నెలకొన్నాయని సయోధ్య దెబ్బతిన్నదని వచ్చిన వార్తల్లో ఏ మాత్రం నిజంలేదని, ఎప్పటికప్పుడు తాను ముఖ్యమంత్రితో అన్ని విషయాలు మాట్లాడుతున్నానని ఆయన చెప్పారు.

లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే, అభ్యర్థుల జాబితాను పార్టీ అధిష్టాన వర్గానికి తాను ఏమీ సమర్పించలేదని అటువంటి జాబితా ముఖ్యమంత్రి సమర్పించారా? అన్న ప్రశ్నకు ఆ విషయం నాకు తెలియదని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రచారానికి సంబంధించి పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధీ పర్యటన కార్యక్రమం ఖరారు కాలేదని ఆయన తెలిపారు రాష్ట్రంలో పార్టీ ఎన్నికల ప్రచార సామగ్రి గురించి తాను ఢిల్లీలో పార్టీ నాయకులతో చర్చలు జరిపానని పార్టీ ప్రచార ప్రతినిధిని నగరానికి పంపిస్తామని చెప్పారని శ్రీ హనుమంతరావు తెలిపారు.



పాత్యకు గురైన పంజాబ్ లారీడ్రైవరు సంతాసింగ్, బోల్తాపడిన ఆంధ్రా లారీ.

మే 20, 23, 26 తేదీల్లో ఎన్నికలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 : లోక్‌సభకు, ఆరు శాసనసభలకు ఎన్నికలు మే 20, 23, 26 తేదీల్లో జరుగుతాయి.

శుక్రవారం ఇక్కడ క్రికెట్ రిసీవ విలేఖరుల సమావేశంలో ఎన్నికల ప్రధానాధికారి శ్రీ టి.ఎన్. శేషన్ ఈ విషయం తెలిపారు. పంజాబ్, అస్సాం, జమ్ము, కాశ్మీర్‌ల ఎన్నికల తేదీ తర్వాత ప్రకటిస్తామని ఆయన చెప్పారు.

మతోన్మాదశక్తులపై ధ్వజం

సుస్థిరపాలనకు జాతీయ ఫ్రంటు హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 : కాంగ్రెస్, బి.జె.పి.లు మతతత్వాన్ని రెచ్చగొడుతూ, దేశాన్ని విచ్ఛిన్నస్థితికి తెస్తున్నాయని నేషనల్ ఫ్రంట్ ఆరోపించింది. నేషనల్ ఫ్రంట్, లెఫ్ట్ ఫ్రంట్‌లు కలిసి సమానత్వం, లౌకికవాదం, అధికార వికేంద్రీకరణతో కూడిన ప్రజాస్వామ్యం, సామ్యవాదంతో సుస్థిర ప్రభుత్వాన్ని అందిస్తాయని అది హామీ ఇచ్చింది.

ఈనెల 14న ఇక్కడ జరిగే ర్యాలీలో విడుదల చేయనున్న పార్టీ ముసాయిదా ప్రణాళికలో నేషనల్ ఫ్రంట్ ఈ హామీ ఇచ్చింది. కాంగ్రెస్, బి.జె.పి. మతతత్వ క్రిమికి తోడ్పడ్డాయని, అవి దేశాన్ని విచ్ఛిన్న స్థితికి తెచ్చాయని పేర్కొంది. నేషనల్ ఫ్రంట్, లెఫ్ట్‌ఫ్రంట్‌లు మాత్రమే దీనికి వ్యతిరేకంగా, సూత్రబద్ధంగా నిలబడ్డాయని ఫ్రంట్ చెప్పింది. ప్రజలకు లౌకిక, ప్రజాబద్ధమైన అందరూ పాలు పంచుకునే విధానాన్ని అందించడానికి రాబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలవాలని నిర్ణయించుకోవడం చాలా సంతృప్తికరమైన విషయమని పేర్కొంది

ప్రణాళికను ఫ్రంట్ భాగస్వామ్య పార్టీలకు పంపింది. దీనికి జనతాదళ్, ఫ్రంట్ ప్రణాళిక సంఘాలు తుది మెరుగులు దిద్దాయి. జనతాదళ్ కార్యవర్గం శనివారం, ఫ్రంట్ ప్రెసీడియం ఆదివారం ఉదయం విడుదలకు ముందు ప్రణాళికను పరిశీలిస్తుంది. ప్రణాళికను పీఠిక, 11 నెలల్లో ఫ్రంట్ ప్రభుత్వం సాధించినవి పూర్తి చేయనుందా మిగిలిన పనులు అవి మూడు భాగాలుగా విభజించారు. ప్రజలకు ముఖ్యంగా అణగారిన, పీడిత ప్రజలకు అధికారాన్ని బదలాయిస్తామని, అభివృద్ధి విధానంలో పాల్గొనే హక్కు కల్పిస్తామని పార్టీ వాగ్దానం చేసింది. సాంఘిక అవకాశాలను సంఘంలోని వెనుకబడిన అల్పజ్ఞానికి గురైన వర్గాలకు అందించడానికి ఫ్రంట్ కట్టుబడి ఉంటుందని ప్రణాళిక పేర్కొంది.

మండల్ కమిషన్ సిఫారసుల మేరకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న నిర్ణయాన్ని పూర్తిగా అమలు చేయడానికి ఫ్రంట్ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చింది యువజనులు, మహిళలు, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కుల, వర్గ ప్రసక్తి లేకుండా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని కూడా అది వాగ్దానం చేసింది సాంఘిక న్యాయమనేది సమాన అవకాశాలు లేదా సమానంగా చూడడం కాదని, ఏలాగైతే వారిని దగ్గరకు చేర్చడానికి సహాయపడగలమను అది తెలిపింది. గాంధీజీ అస్పృశ్యులను మెరుగుపరచడానికి ప్రయత్నించినవుడు దీనివలన సాంఘిక సమతుల్యం దెబ్బతింటుందని, ఉద్రిక్తతలకు దారితీస్తుందని కొన్ని ఛాందస వాద శక్తులు వ్యతిరేకించాయని అది పేర్కొంది. కాని అస్పృశ్యత అనే తీవ్ర సాంఘిక అవ్యవస్థ నుండి హిందూ వ్యవస్థ తిరిగి ఆరోగ్యవంతం చేయడానికే గాంధీజీ ప్రయత్నించారని ఫ్రంట్ వివరించింది. వీటన్నిటికీ లెఫ్ట్‌ఫ్రంట్ కూడా తమతో పాటు కట్టుబడి వుంటుందని, ప్రణాళిక తెలిపింది. వారికి సహకారంతో నేషనల్ ఫ్రంట్ ఈ కార్యక్రమాలన్నీ అమలు చేస్తుందని, భిన్న సాంఘిక బోధాలో ఉన్న ప్రజల సహాయంతో సమానత్వం, న్యాయం, భాగస్వామ్యం, ప్రజాస్వామ్యం, లౌకిక వాదం పునాదులతో కూడిన వ్యవస్థను అందించగలమని ఫ్రంట్ ప్రజలకు వాగ్దానం చేసింది.

నేషనల్ ఫ్రంట్ అధికారంలోకి రావడానికి ప్రజలు ఓటువేసిన తర్వాత ఫ్రంట్ ప్రభుత్వం రాజీపడకుండా అధికారాన్ని వదిలి పెట్టడానికి మతతత్వం మతోన్మాద హింసాకాండ కారణమని ఫ్రంట్ తన ప్రణాళికలో పేర్కొంది. మతం పేరిట దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు, విభజించేందుకు మతతత్వ, ఛాందసవాద పార్టీలు, సంస్థలను అనుమతించకుండేందుకు నేషనల్ ఫ్రంట్ గట్టి పైఖరి అవలంబించిందని అది తెలిపింది. అధికారం తిరిగి చేపట్టాక, నేషనల్ ఫ్రంట్ దేశ ఐక్యతకు కట్టుబడి ఉండడానికి చర్యలు తీసుకుంటుందని ఫ్రంట్ తన ప్రణాళికలో పేర్కొంది.

నల్లపాడులో దోపిడీ

గుంటూరు, ఏప్రిల్ 12 (నవవార్త): గుంటూరుకు సమీపంలోని నల్లపాడు గ్రామాలలో కొండ ప్రక్కన గల తోటలో నివసించే డాక్టర్ హనుమంతరావు ఇంటిపై శుక్రవారం తెల్లవారుఝామున 4గంటల ప్రాంతంలో గుర్తు తెలియని దుండగులు దాడి చేసి ఏడువేల నగదు, విలువైన బంగారం దోచుకుని పరారైనారు.

గుంటూరు డొంకరోడ్డుకు చెందిన డాక్టర్ హనుమంతరావు కొంత కాలంగా నల్లపాడు తోటల్లో కోళ్లఫారం నడుపుతు భార్యతో అక్కడే నివసిస్తున్నాడు. గుర్తు తెలియని దుండగులు ముందుగా టెలీఫోన్ వైర్ కట్ చేసి తర్వాత ఇంట్లోకి ప్రవేశించారు. మారణాయుధాలతో బెదిరించి 7వేలు నగదుతోపాటు ఆయన భార్య నుండి బంగారపు చెవిదిద్దులు, గొలుసు అపహరించుకొని వెళ్లారు

ఈ వార్త తెల్సిన వెంటనే గుంటూరు-2 ఎం.ఎల్.ఎ. శ్రీ చదలవాడ జయరాంబాబు రూరల్ పోలీసులతో మాట్లాడారు. శివారు ప్రాంతాల్లో రాత్రిళ్లు దోపిడీలు నివారణకు గస్తీ తీవ్రత చేయాలని కోరారు.

తాలూకా ఎస్.ఐ. శ్రీ భగీరథ బాబు దర్యాప్తు చేస్తున్నారు.

కేరళలో ప్రచారం నిశ్శబ్దం

కోచి, ఏప్రిల్ 12 : లోక్‌సభకు, అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు మరో ఆరువారాల వ్యవధిలో జరుగనుండగా, కేరళలో ప్రచార యుద్ధం ఇంకా ప్రారంభంకాలేదు.

అధికార వామపక్ష ప్రజాస్వామ్య సంఘటనకు నాయకత్వం వహిస్తున్న సి.పి.ఐ. (ఎం). రాష్ట్రంలోని 20 లోక్‌సభ స్థానాలలో 10 సీట్లకు పోటీ చేస్తున్నట్లు ప్రకటించింది మిగిలిన 10 సీట్లను సి.పి.ఐ., జనతాదళ్, కాంగ్రెస్ (ఎస్), కేరళ కాంగ్రెస్ (జె) పార్టీలకు వదిలిపెట్టింది.

140 అసెంబ్లీ స్థానాల పంపిణీపై ఈ వారాంతంలో చర్చలు జరగవలసి వుంది.

ఇదిలా వుండగా ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్‌ను తిరిగి తమ ప్రంటులో చేర్చుకోడానికి కాంగ్రెస్ (ఐ) నాయకత్వంలోని ఐక్య ప్రజాస్వామ్య ప్రంటు తంటాలుపడుతోంది. అయోధ్య వివాదం మండల్ నివేదికలపై యు.డి.ఎఫ్.తో ముస్లింలీగ్ సంబంధాలు తెంచుకుంది. తిరిగి సర్దుబాటు కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పోటాపోటీలతో, టీపాయిలలో ఎన్నికల గురించి పిచ్చాపాటీ కబుర్లు తప్ప విద్యావంతులు ఎక్కువగా వున్న కేరళ రాష్ట్రంలో ఇంతవరకు ఎన్నికల ప్రచారం కనిపించలేదు. వినిపించలేదు.

వాల్ పోస్టర్లు, జాతీయ నాయకుల కటౌట్లు, గోడరాతలు ఇంకా దర్శనమివ్వలేదు. అయితే మలయాళపత్రికలు రాష్ట్ర, దేశ రాజకీయ వార్తలకు తగినంత ప్రాధాన్యం యిస్తున్నాయి.

ప్రముఖ నాయకులకు సంబంధించిన విశేషాలను, వారు గెలిచే అవకాశాలను గురించి ప్రతిరోజూ వార్తలు ప్రచురితమవుతున్నాయి.

రాష్ట్రంలో ఎన్నికల యంత్రాంగం తనపని ముందుగానే ప్రారంభించింది. సవరించిన ఓటర్ల జాబితాను ముందే ప్రకటించారు. జాబితాలో బోగస్ పేర్లు పెద్ద సంఖ్యలో చేర్చబడినట్లు ఫిర్యాదులు వచ్చాయి ఈ ఫిర్యాదులను ఎలా పరిష్కరిస్తారో చూడాలి మరి.

గల్ఫ్ యుద్ధం పరిసమాప్తి

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 12: గురువారం సాయంత్రం గల్ఫ్ యుద్ధం లాంఛనప్రాయంగా ముగిసింది. గల్ఫ్ యుద్ధం ముగిసినప్పటికీ యుద్ధం తెచ్చిన రాజకీయ, ఆర్థిక, మానవతా సమస్యలెన్నో అలా మిగిలి ఉన్నాయి. ఇవి పరిష్కారం కావడానికి ఎన్నో ఏళ్లు పట్టవచ్చు.

ఇరాక్‌పై అమెరికా నాయకత్వంలోని బహుళజాతిసేనలు దాడి చేసిన తరువాత 86 రోజులకు భద్రతామండలి అధ్యక్షుడు పాల్ నోటర్ డీమ్ (బెల్జియం) యుద్ధం పరిసమాప్తమైనట్లు, శాశ్వత కాల్పుల విరమణ అమలు జరుగుతున్నట్లు ఇరాక్ రాయబారి అబ్దుల్ అమీర్ అల్ అన్‌బారికి ఒక లేఖ అందించారు.

అల్ అన్‌బారి ఆనందంతో ఆ లేఖను అందుకొని బాగ్దాద్‌కు ఆ విషయాన్ని తెలియజేశారు. భద్రతామండలి తీర్మానాన్ని ఇరాక్ బేషరతుగా ఆమోదించిందని ఆయన తెలిపారు

లేఖను ఖరారు చేయడానికి భద్రతా మండలి సభ్యులు గంటన్నరసేపు చర్చించారు. అనంతరం ఇరాక్ రాయబారిని పిలిచి లేఖ అందజేశారు. చరిత్రాత్మకమైన ఈ ఘట్టాన్ని కెమెరాలో బంధించడానికి కెమెరామెన్‌లను అధ్యక్షుని గదిలోనికి అనుమతించారు

ఇరాక్ విమానాలను కూల్చడానికి అమెరికాకు అనుమతి యిస్తారా అని ప్రశ్నించగా, 'ఐక్యరాజ్యసమితి అధ్యర్థంలో అలా జరగనివ్వం' అని సీనియర్ దౌత్యాధికారి ఒకరు పేర్కొన్నారు

'మీ సహకారానికి ధన్యవాదాలు' అని అల్ అన్‌బారి భద్రతామండలి అధ్యక్షుడిని ప్రస్తుతించారు. అయితే ఇరాక్‌ను యుద్ధ పరిహారం చెల్లించవలసిందిగా కోరటం భవిష్యత్ తరాలను శిక్షించడమేనని ఆయన విమర్శించారు.

ఈ లేఖను గత మంగళవారంనాడే అల్ అన్‌బారికి యివ్వాలనుకున్నారు. అయితే ఇరాక్ ప్రతిస్పందన ఎలా ఉంటుందో తెలుసుకోవాలని కొందరు సభ్యులు అనడంతో లేఖ అందజేయటం 48గంటలు ఆలస్యమైంది

ఇరాక్ విదేశాంగమంత్రి అహ్మద్ హుస్సేన్ కాల్పుల విరమణ తీర్మానాన్ని ఆమోదించడంతోనే అమలులోకి వచ్చినట్లు కొందరు సభ్యులు పేర్కొన్నారు. ఇది కేవలం లాంఛన ప్రాయమైనదనిని వారి అభిప్రాయం అయితే కొందరు. దీన్ని అంగీకరించడంలేదు అల్ అన్‌బారికి లేఖ అందిన తరువాతనే కాల్పుల విరమణ అమలు జరిగినట్లని వారు పేర్కొన్నారు అందువల్ల ఈ లేఖలో రాజీ ప్రతిపాదనగా కాల్పుల విరమణ సమయాన్ని ప్రస్తావించలేదు

దళ్ (ఎస్)లో కె. కె. మండల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12. మగధ్, బీహార్ యూనివర్శిటీల మాజీ వైస్ ఛాన్సిలర్ శ్రీ కె కె మండల్ దళ్‌కు రాజీనామాచేసి దళ్ (ఎస్)లో చేరినట్లు ఆ పార్టీ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియచేసింది బీహార్‌కు చెందిన మాజీ కాంగ్రెస్ (ఐ) ఎం. ఎల్. ఎ. శ్రీ రామ్‌స్వరూప్‌కూడా దళ్ (ఎస్)లో చేరారు వీరు ప్రధాని శ్రీ చంద్రశేఖర్ సమక్షంలో తమ పార్టీలో చేరినట్లు ఆ ప్రకటన తెలియజేసింది

పంజాబ్, అస్సాంలో ఎన్నికలు ఆపండి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 : పంజాబు, అస్సాం అసెంబ్లీలకు జరుపవలసిన ఎన్నికలు వాయిదా పడేట్లు రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ జోక్యం చేసుకోవాలని కాంగ్రెస్ (ఐ) విజ్ఞప్తి చేసింది.

ఎన్నికల జరిపేందుకు ఎన్నికల కమిషన్ నిర్ణయిస్తే ఎన్నికలు తమ పార్టీ

రాష్ట్రపతికి కాంగ్రెస్‌నాయకుల మొర

బహిష్కరించవలసి వస్తుందని కాంగ్రెస్ (ఐ) హెచ్చరించింది

గౌరవ సభ్యులతో సీనియర్ పార్టీ నాయకుల బృందం రాష్ట్రపతి భవన్‌లో శ్రీ వెంకట్రామన్‌ను కలుసుకొని ఈ తరుణంలో పంజాబు, అస్సాం అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించడంపట్ల తమ అభ్యంతరాలను తెలిపారు ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగవని వారు అభిప్రాయపడ్డారు

ఈ బృందంలో శ్రీ పి.వి. నరసింహారావు, శ్రీ ప్రణబ్ ముఖర్జీ, శ్రీ పి.ఎస్. గాడ్గిల్, శ్రీ సంతోష్ మోహన్‌దేవ్, శ్రీ హితేశ్వర్ సైకియా వున్నారు

మరో ఎనిమిదినెలలు పంజాబ్ అస్సాం రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలనను పొడిగిస్తూ గత నెలలో పార్లమెంటు ఆమోదించిన తీర్మానాన్ని ఇవాళ ఈ రాష్ట్రాలలో ఎన్నికలు జరిపాలని అధ్యక్షుడు ఎమ్మెల్యేలు కాదని శ్రీ సంతోష్ మోహన్‌దేవ్ అన్నారు.

ఈ రెండు రాష్ట్రాలలో పరిస్థితి ఇంకా చాల దారుణంగా వుందని, లేదా రెండుల్లేకుండా ఎవరూ ప్రచారం చేసుకోలేని స్థితిలో వున్నారని ప్రతినిధి బృందం రాష్ట్రపతికి తెలియచేసింది.

ఎన్నికలు జరపవాదని పార్లమెంటు నెలలోజులక్రితం ప్రకటించిన రెండు కల్లోల రాష్ట్రాలలో ఎన్నికలు జరపడానికి అవిద్యర్థ్మ ప్రభుత్వం చేకొన్న నిర్ణయంలోని ఔచిత్యాన్ని ప్రతినిధి బృందం ప్రశ్నించింది.

ఎన్నికలు జరపాలన్న నిర్ణయం ఈ రెండు రాష్ట్రాలలో వేర్పాటు వాద శక్తులకు ప్రోత్సాహమిచ్చినట్లవుతుందని శ్రీ గాడ్గిల్ పేర్కొన్నారు

బలియా నుండి చంద్ర పోటీ?

తిరువనంతపురం, ఏప్రిల్ 12

తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని బలియా నుండి ప్రధాని శ్రీ చంద్రశేఖర్ తిరిగి పోటీ చేయబోవుచున్నని తాను భావిస్తున్నట్లు కేంద్ర మంత్రి, జనతాదళ్ (ఎస్) ప్రతినిధి శ్రీ సత్యప్రకాష్ మాలవీయ చెప్పారు. శుక్రవారం ఇక్కడ జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ తరపున దేశ ప్రధాని శ్రీ చంద్రశేఖర్ అని తమ పార్టీ ప్రచారం చేస్తుందని ఆయన తెలిపారు

రాజీవ్ గాంధీయే సుస్థిర ప్రభుత్వం స్థాపించగలరు

తిరుపతి, ఏప్రిల్ 12 (నవవార్త): దేశంలో సుస్థిర ప్రభుత్వం స్థాపించగలవారు శ్రీ రాజీవ్‌గాంధీ ఒక్కరేనని వైద్య ఆరోగ్యశాఖల మంత్రిణి శ్రీమతి కుతూహలమ్మ ఇక్కడ పద్మావతి అతిథి గృహంలో తెలియజేశారు.

వాక్‌స్వాతంత్ర్యం ఉందని కదా అని ప్రతి పార్టీ ఇతరులను విమర్శించడానికి అలవాటు పడిపోయారుని ఆమె తెలిపారు.

స్థానిక కలెక్టర్ శ్రీ నాగార్జున బదిలీ విషయంలో నా హస్తం లేదని, పరిపాలనాదికారులే ఆ వ్యవహారం చూస్తారని ఆమె చెప్పారు. రు 600 కోట్ల వ్యయంతో న్యూస్‌ప్రింట్ పరిశ్రమ స్థాపనకు స్థానిక పార్లమెంటు సభ్యులు డా చింతామోహన్ ప్రయత్నించారని, అయినా కార్యరూపం దాల్చలేదని ఆమె చెప్పారు. పార్లమెంటుకి కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరు నిలబడినా ఎం. ఎల్ ఎలు అందరూ వారికి సహకరిస్తారని, అత్యధిక స్థానాలు కాంగ్రెస్ గెల్చుకుంటుందని ఆమె చెప్పారు

రు. 4 కోట్లతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో పరికరాల ఏర్పాటులకై 9 మందితో కమిటీ ఏర్పాటుచేసి, ముఖ్యమంత్రి ఈనెలాఖరుకి ప్రకటిస్తారని ఆమె చెప్పారు

దళ్ (జి) తరపున ముగ్గురు కేంద్ర మంత్రుల పోటీ

అహమ్మదాబాద్, ఏప్రిల్ 12 ముగ్గురు కేంద్ర మంత్రులు, శ్రీ దినేశ్ భాయ్ పటేల్ నెలకొల్పిన జనతాదళ్ (గుజరాత్) పార్టీ తరపున పోటీ చేయనున్నారు గుజరాత్‌కు చెందిన ఈ మంత్రులు శ్రీయుతులు మనుభాయ్ కోటాడియ, జె వి షా, శాంతిబాయ్ పటేల్‌లు. శ్రీ పటేల్ విలేఖర్లతో మాట్లాడుతూ ఎన్నికలలో జె డి.(జి) తరపున పని చేసేందుకు, వీరిని తమ మంత్రివదవులకు రాజీనామా చేయవలసిందిగా కోరినట్లు తెలిపారు వీరు ముగురు తాము గెల్చిన నియోజకవర్గాలనుండి పోటీ చేస్తారు అని ప్రశ్నించగా, కాంగ్రెస్(ఐ)తో ఇంకా ఎన్నిల పొత్తు కుదుర్చుకోలేదని, అందువల్ల ఇప్పుడే ఏమీ చెప్పజాలనన్నారు.

షె.కు.ల అభ్యున్నతికి కృషిచేయాలి: చంద్ర

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 : షెడ్యూల్డు కులాలు, తెగలవారి అభ్యున్నతికి అన్ని పార్టీల వారు ఉద్యమించాలని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ అన్నారు. యుగాలుగా నిర్లక్ష్యానికి గురి అవుతున్న వీరి సంక్షేమంకోసం, అన్ని పార్టీలు సంయుక్తంగా ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాలని అన్నారు. ఇక్కడ ఏర్పాటైన డా. అంబేద్కర్ శతజయంతి ఉత్సవాల కమిటి ప్రారంభ సమావేశంలో ఆయన ప్రసంగించారు స్వాతంత్ర్యం వచ్చి చాలా కాలమయినప్పటికీ, వీరికి సామాజిక న్యాయం కలుగజేయటంలో విఫలమయ్యాయని ఆయన అన్నారు ఇటువంటి నిర్లక్ష్యం వారి ఆగ్రహానికి హేతుభూతమవగల దన్నారు ఇప్పటికీ కూడా సమాజం వీరిని తమలో కలుపుకోవటానికి అంగీకరించడం లేదన్నారు.

వీరాళాల వసూలుకు మంత్రిజానీ విముఖత

గుంటూరు, ఏప్రిల్ 12 (నవవార్త) రాబోయే ఎన్నికల్లో జిల్లాలో ఎన్నికల ప్రచారానికై విరాళాలు వసూలు చేసేదానికి తను పూర్తి వ్యతిరేకియని, విరాళాలు వసూలు చేయటమనేది తన జీవితంలో తొలినుండి చివరి వరకు ఉండదు, ఉండబోదని వాణిజ్య, పన్నుల పరిశ్రమల మంత్రి శ్రీ ముమ్మాడ్ జానీ శుక్రవారంనాడు ఆంధ్ర పత్రికకిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెల్పారు. ఎన్నికలకు విరాళాలు ఏమైన వసూలు చేయబోతున్నారా అని అడిగిన ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు

తాను 1985, 89 ఎన్నికల్లో ఏనాడు విరాళాలు వసూలు చేయలేదనగా, ఆనాడు మా పార్టీ అధికారంలో లేదు కదా అని ప్రశ్నించటంతో నావరకు అలవాటు లేదన్నారు.

జిల్లా మంత్రిగా మీ ప్రచార వ్యూహం ఏమిటని ప్రశ్నించగా ఫ్రంట్ ప్రభుత్వంలో పీలికలు వచ్చినప్పటి నుండే ఎన్నికలు రాబోతున్నాయని తెల్సి తను కొద్ది నెలల క్రితమే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టానన్నారు. అభ్యర్థి ఎవరైనా వారి విజయానికి జిల్లా మొత్తం తిరుగుతానన్నారు బాపట్ల సీటు బి.సి.లకివ్వాలని ఒక కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ చేసిన డిమాండ్‌ను ప్రస్తావించగా, తను మైనార్టీలకు కావాలని అడగానని ఇవి పార్లమెంటు ఎన్నికలు శ్రీ రాజీవ్ ప్రధానిగా ఎన్నిక కావాల్సిన ఎన్నికలు దేశానికి సంబంధించిన ఎన్నికలు గాలట్టిన ఏపార్సు, సూచనలు ఏవీ లేవన్నారు.

గుంటూరు పట్టణ వ్యాపితంగా రోడలపై పలు కాంగ్రెస్ సినాదాలు నేడు వ్రాయిస్తున్నానని మంత్రి శ్రీ జానీ అన్నారు (అదే సమయంలో మంత్రి శ్రీ జానీ ఏ సెంటరలో ఏ సినాదం వ్రాయాలో ప్రక్కనవారికి సూచనలిస్తున్నారు)

శ్రీ రాజీవ్ తిరిగి ప్రధానమంత్రి గావటం ఖాయమని శ్రీ జానీ కోశ్యం చెప్పారు. ఏడాదికొకసారి ఎన్నికలు కావాలని ప్రజలు కోరుకోరని, దేశ ప్రతిష్టను పెంచే నాయకుడని చూసి ఆ పార్టీని గెలిపిస్తారని, స్థానిక సమస్యల ప్రభావం పెద్దగా ఈ ఎన్నికలపై ఉండబోదన్నారు

ఎన్నికలు రాష్ట్రంలో శాంతియుతంగా స్వేచ్ఛగా జరిగేలాను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు గత తెదే పాలనలో జరిగిన లంచాలకాలు, హింసను రేపిన ఎన్నికల్లో తావుండదన్నారు ఉద్యోగుల సమస్యలను సానుభూతితో పరిష్కరిస్తామని, ఎన్నికల సమయంలో వారు సమ్మె చేస్తానంటోవటం లేదన్నారు

ఎన్నికలు ఎన్ని రోజులు జరిపాలన్నది ఇంకా తేలలేదన్నారు మూడు ప్రాంతాల్లో మూడురోజులా లేదా ఎక్కువ జిల్లాలో రెండు రోజులు జరపాలా అన్నది పరిశీలిస్తున్నామన్నారు

విశ్వామిత్ర కటౌట్‌ను తొలగించాలన్న రిటర్నింగ్ అధికారుల ప్రతిపాదనలు గురించి అడగా అవేమీ తనకు తెలియవన్నారు

శ్రీ జానీ గతరాత్రి గుంటూరుకు వచ్చినప్పుడు కార్యకర్తలు ఘనస్వాగతం

ఉద్యోగ, కార్మిక సమన్వయ సంఘం అల్టిమేటం

(ఆంధ్రపత్రిక ప

స్త్రీ, బాలకార్మికులపట్ల వివక్షత ఏల?

ఏలూరు, ఏప్రిల్ 12 : ప్యాక్టరీలో పనిచేస్తున్న స్త్రీ, బాల కార్మికుల పట్ల వివక్షత తగదని, సమాన పనికి సమాన వేతనం యివ్వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎన్.టి.యు.) రాష్ట్ర చతుర్థ మహాసభ తీర్మానించింది.

మూడు రోజులపాటు ఇక్కడ జరిగిన మహాసభ తీర్మానాలను రాష్ట్ర ఐ.ఎన్.టి.యు. ప్రధాన కార్యదర్శి శ్రీ బి. భిక్షమయ్య పత్రికలకు విడుదల చేశారు,

సుప్రీం కోర్టు తీర్పు సమసరించి భూ సంస్కరణలను అమలు చేయాలని, వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టాన్ని రూపొందించాలని తీర్మానించారు.

మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని దీనిపై సుప్రీం కోర్టు స్టేని ఎత్తివేయాలని, ప్రతి వ్యక్తికి పని కల్పించాలని, రాష్ట్రంలో ప్రవేట్ పరిశ్రమల్లో లాకౌట్లు ఎత్తివేయాలని తీర్మానించారు. రాష్ట్ర ఎస్.జి.ఓ లు తలపెట్టిన ఆందోళనకు తమ మద్దతు ప్రకటించారు.

అనంతపురం రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం నెలకు 1500 రూపాయలు వుండాలని మహాసభ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. తమ సంఘ నాయకులపై రాడికల్స్ జరుపుతున్న దాడులను మహాసభ ఖండించింది.

రాష్ట్ర కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షులుగా శ్రీ డి.వి. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి. భిక్షమయ్య, ఉపాధ్యక్షులుగా జి. నాగభూషణం, ఎస్. వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా పి. ప్రసాద్, బి. కృష్ణ, కోశాధికారిగా యు. రాములు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.(వి)

కావూరి ఆంతర్యమేమిటో?

మచిలీపట్నం, ఏప్రిల్ 12: (నవవార్త): బందరు లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ కావూరి సాంబశివరావు పేరు ఖరారైందని కాంగ్రెస్ వర్గాలు తెలియజేస్తున్నాయి. శ్రీ కావూరి తప్ప ఈ నియోజకవర్గానికి దరఖాస్తు చేసిన వారెవరులేరని, అందుచేత శ్రీ కావూరే మరల ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుపుతున్నప్పటికి శ్రీ కావూరి మాత్రం లోక్‌సభ రద్దు అయిన దగ్గర నుండి ఈనాటివరకు నియోజకవర్గంలో పర్యటించలేదు. కనీసం ఒక్కసారి అయినా బందరు నియోజకవర్గంలోని ఏ ఒక్క ప్రాంతాన్ని కూడా సందర్శించలేకపోయారు. తొమ్మిదవ లోక్‌సభ రద్దు అయిన వెంటనే శ్రీ కావూరి ఆరోగ్య పరీక్ష నిమిత్తమై న్యూయార్కు వెళ్లారు. అక్కడినుండి తిరిగివచ్చి నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు పలుమార్లు శ్రీ కావూరి సన్నిహిత వర్గాలు తెలియజేశాయి. కాని అలా జరగలేదు.

శ్రీ కావూరి సాంబశివరావు అభ్యర్థిత్వం ఖరారైనట్లుగా రాష్ట్ర కాంగ్రెస్ ఎంపిక కమిటీ సభ్యుడు శ్రీ పేర్ని కృష్ణమూర్తి ప్రకటించారు. అధిష్టానవర్గం నుంచి పార్టీ టిక్కెట్టు తీసుకుని ఎట్టి పరిస్థితులలోను ఏప్రిల్ 10న నియోజకవర్గానికి వస్తున్నారని, పలు ప్రాంతాలలో పర్యటించనున్నట్లు పార్టీ వర్గాలు కరపత్రాలు కూడా వేయించి పాల్గొనబోయే కార్యక్రమాలను కూడా పేర్కొనటం జరిగింది. చివరకు 10న కూడా శ్రీ కావూరి నియోజకవర్గానికి రాకపోవటంతో ఏప్రిల్ 15కి కార్యక్రమాలను మార్పు చేస్తున్నట్లు శ్రీ కావూరి సన్నిహితులు, సహచరులు తెలియజేశారు.

గతంలో రెండు పర్యాయాలు ఈ నియోజకవర్గంనుంచి ఎన్నికైన శ్రీ కావూరి రేపటి ఎన్నికలలో పోటీపై ఎంతకు అనాసక్తి చూపుతున్నారనేది తెలియటంలేదు. గతంలో ఎన్నో సార్లు తన నియోజకవర్గంలో విస్తులవిడిగా మారుమూల ప్రాంతాలకు సైతం వెళ్లి ప్రజలను కలుసుకునేవారు. కాని మధ్యంతర ఎన్నికలు ప్రకటించగా దగ్గరనుంచి నియోజకవర్గానికి తన ముఖం చూపించకుండా ఎందుకు చాటు అవుతున్నారో ప్రజలకు అర్థంకావటంలేదు. ఎన్నికలప్పుడు తప్ప మిగతా సమయాలలో ప్రజలకు కనిపించని ఎందరో నాయకులు ఇప్పుడు యదేచ్ఛగా నియోజకవర్గాలలో పర్యటిస్తుంటే, నియోజకవర్గానికి ఎంతో కొంతసేవలు చేస్తూ, పలకొకసారి నియోజకవర్గాన్ని పర్యటించి ప్రజల కష్టసుఖాలను విచారించే శ్రీ కావూరి ఈనాడు ఎందుకు నియోజకవర్గానికి దూరమవుతున్నారో సందేహాస్పదంగా వుంది!

మహిళాఅభ్యర్థులసంఖ్యగణనీయం

భారతదేశం మాతృస్వామ్యదేశమని వ్యవహరించడం సాంప్రదాయమైంది. అంతేగాని, అన్నిరంగాలలో మహిళలపాత్ర పురుషులతో పోల్చితే చాలా హీన స్థాయిలో వుంది. ఇటీవలి 'జనగణన'-దేశంలో పురుషుల జనాభాతో కొంచెం తక్కువైనప్పటికీ మహిళలు గణనీయంగా వున్నారని తెలిపింది రాజకీయ రంగంలో మహిళల పాత్ర

పశ్చిమబెంగాల్

గూర్చి పరిశీలించినా తీవ్ర ఆశాభంగమే కలుగుతుంది....రేపు జరగనున్న ఎన్నికల సమరంలో వివిధ రాజకీయ పక్షాల తరపున మహిళలు పోటీ చేయనున్న స్థానాల సంఖ్య ఇంకా ఇదమిద్దంగా తెలియరాలేదు.

వామపక్షాల సంఘటన పాలిస్తున్న పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్ర శాసన సభ ఎన్నికలుకూడా జరగనున్నాయి. ఇందులో వామపక్షాల తరపున ఎన్నికల సమరంలో 19 మంది మహిళలు పాల్గొనబోతున్నారు. వామపక్షాలు నిలబెడుతున్న మహిళల సంఖ్య 1987 ఎన్నికలతో పోల్చితే స్వల్పంగా ఎక్కువనే చెప్పాలి. అనాడు కేవలం 15 మంది మాత్రమే పోటీ చేసారు వీరిలో సి. పి. ఐ. (ఎమ్) నుండి ఆరుగురు, సి. పి. ఐ. నుంచి ఒకరు మొత్తం ఏడుగురూ ఎన్నికలరంగానికి కొత్తవారే వీరిలో ఇద్దరు ఆదివాసి మహిళలు కూడా వున్నారు. శ్రీమతి ఆరతి హెంబ్రమ్ మరియు శ్రీమతి బిలాషి షాహిన్ వీరిద్దరూ సి. పి. ఐ (ఎమ్)కు చెందిన వారైనా వరుసగా రాణీ బంద్ (ఎస్.టి.) మరియు పారా (ఎస్.సి.) రిజర్వ్‌డ్ నియోజకవర్గాలనుంచి పోటీ చేసారు.

వామపక్షాల సంఘటన తరపున మహిళా సభ్యుల ప్రాతినిధ్యం పెంచాలన్న ఉద్దేశ్యంతోనే జరగనున్న ఎన్నికలలో మహిళల అభ్యర్థుల సంఖ్య పెంచారు.

పశ్చిమబెంగాల్ నుండి పోటీ చేయనున్న 40 మంది వామపక్ష సంఘటన అభ్యర్థులలో ఇద్దరు మహిళా అభ్యర్థులు కూడా వున్నారు. శ్రీమతి గీతా ముఖర్జీ (సి.పి.ఐ.) మరియు శ్రీమతి మలాని భట్టాచెర్జీ సి. పి. ఐ. (ఎమ్). వీరిద్దరు వరుసగా జాగవపూర్, పంస్కురా నియోజకవర్గాల నుంచి తిరిగి ఎన్నికకావాలని అభిలషిస్తున్నారు

1987లో జరిగిన శాసన సభ ఎన్నికలలో పోటీ చేసిన 15 మంది మహిళా అభ్యర్థులలో 13 మంది గెలుపొందారు. వీరిలో 11 మంది సి. పి. ఐ. (ఎమ్) పార్టీకి చెందినవారే! ఈ 11 మంది మహిళలలో రాష్ట్ర సంక్షేమశాఖామంత్రిణి శ్రీమతి ఛాయాబేరా కూడా వున్నారు. ఈవిడ రీ నామినేటెడ్ చేయబడ్డారు.

ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన శ్రీమతి అపరాజిత గోపి మరియు ఫార్వర్డ్ బ్లాక్-మార్క్సిస్ట్‌కు చెందిన శ్రీమతి శాంతి ఛటర్జీ ఈ పర్యాయం ఎన్నికలలో పాల్గొనబోవటంలేదు.

ఇద్దరు మాజీ శాసన సభ్యురాండ్రు శ్రీమతి మిత్రా (ప్రముఖ సి. పి. ఐ. నాయకురాలు) మరియు శ్రీమతి నందారాణీదల్ సి. పి. ఐ. (ఎమ్)కు చెందినవారు,లతోకూడి ఎన్నికలరంగానికి కొత్తవారు. వారూ పోటీ చేస్తున్నారు. శ్రీమతి మిత్రా కలకత్తాలోని సీల్దాహ్ నియోజకవర్గంనుంచి పోటీ చేయనున్నారు ఈ నియోజకవర్గం నుంచి గత ఎన్నికలలో సి. పి. ఐ. రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ నందగోపాల్ భట్టాచార్య పోటీచేసి విజయం పొందలేకపోయారు. ఈ నియోజకవర్గం నుండే 1982, 1987 ఎన్నికలలో పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) ముఖ్య కార్యదర్శి శ్రీ సోమెన్ మిత్రా రెండు పర్యాయాలు విజయలక్ష్మిని వరించారు.

ఈ పర్యాయం జరగబోతున్న ఎన్నికలలో చాలామంది కొత్తవారే పాల్గొనబోతున్నారు. రద్దు అయిన శాసన సభలోని 187 మంది సభ్యులలో దాదాపు 60 మందికి సి. పి. ఐ. (ఎమ్) పార్టీ ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు కల్పించడం లేదు. వీరిలో పలువురు మాజీ మంత్రులు, పార్టీ ముఖ్యులు, కార్యకర్తలు కూడా వున్నారు.

వామపక్షాల సంఘటన 1977లో అధికారం కైవసం చేసుకున్న నాటినుంచి ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల జాబితాలో మార్పులు ఎప్పటికప్పుడు కన్పిస్తూనే వున్నాయి. ఎన్నికల సమరం నుండి అయిదుగురు మాజీ మంత్రులు కూడా వైదొలిగారు. ప్రస్తుత మంత్రివర్గంలో సభ్యుడైన శ్రీ అబ్దుల్ బరికూడా వీరిలో ఒకరు. అసెంబ్లీ ఎన్నికలలో సి. పి. ఐ. (ఎమ్)చే పరిచయం చేయబడే అభ్యర్థులలో కొత్తవారు 24 శాతం పైగా వున్నారని తెలుస్తోంది

శ్రీ బరితోపాటు మరో నలుగురు శ్రీ రాబిన్ ముఖర్జీ, శ్రీ అమృతేందు ముఖర్జీ, శ్రీ రాధికా రంజన్ బెనర్జీ మరియు శ్రీ మన్సూర్ హాబిబుల్లాలు కూడా ఎన్నికల సమరంలో పాల్గొనబోవటం లేదు.

ఎన్నికలలో సైన్యాన్ని వినియోగించేదిలేదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:: రానున్న ఎన్నికలలో సైన్యాన్ని రంగంలోకి దింపే అవకాశం లేదని ప్రధాన మంత్రి శ్రీ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. "అయితే ఒకవేళ ఏదైనా చిక్కు ఏర్పడితే, ఎక్కడైనా కొన్ని సమస్యలు తలెత్తితే, ఒకవేళ ఏదైనా ప్రాంతం యొక్క భద్రతకు ముప్పుఏర్పడితే పౌర అధికారులకు సహాయపడేందుకుగాను సైన్యం రావచ్చును. అయితే అటువంటి చర్యాందోళనలకు తావున్నదని నేను భావించటం లేదు" అని ఇరాక్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని చెప్పారు.

చట్టనిబంధనల ప్రకారం ఎన్నికల వ్యవహారాలకుగాను సైన్యాన్ని రంగంలోకి దింపటానికి వీలులేదన్నారు. చట్టవిరుద్ధమైన చర్యదేనిని కూడా తాము చేపట్టే ప్రసక్తి ఉండదన్నారు. ఎన్నికల సమయంలో అసలు హింసయే జరగదని తాను చెప్పలేనన్నారు. ఎన్నికలంటేనే కొంత ఉద్రిక్తులు ఏర్పడటం సహజమని ఆయన అన్నారు.

దేశ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఎన్నికలు మంచిదేనా అని ప్రశ్నించగా ప్రస్తుత పరిస్థితులలో ఎన్నికలు నిర్వహించటం మినహా మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. దానివల్ల ఆర్థిక వ్యవస్థపై భారం పడుతుందా లేదా అనేది అనలు సమస్య కాలేదన్నారు. బి.జె.పి.తో పొత్తుకు జనతాదల్ (ఎస్) ఆలోచిస్తున్నదా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ పొత్తును కుదుర్చుకునేందుకు రెండు పార్టీల మధ్య ఉమ్మడి ప్రాతిపదిక ఏదీలేదని అన్నారు. "బి.జె.పి. పొత్తు నన్ను స్వీకరేలేదు. ఈ విషయమై బి.జె.పి.తో మేము ఎటువంటి సంప్రదింపులు జరపటంలేదు. అయితే కొంత మంది వ్యక్తులు అదేపనిగా ప్రచారం చేస్తుంటాడు" అని చెప్పారు. పాకిస్తాన్‌తో భారతదేశ సంబంధాలు పంజాబ్, కాశ్మీర్‌లలో తీవ్రవాదుల వ్యవహారం గురించి ప్రశ్నించగా తీవ్రవాదుల కార్యకలాపాలన్నీ పూర్తిగా తీవ్రవాదుల పట్ల పాకిస్తాన్ వైఖరిపై ఆధారపడి ఉంటుందని తాను భావించటం లేదన్నారు. ఇంకా ఇతర కారణాలు కూడా ఉన్నాయి. గతంలో తీవ్రవాదులకు పాకిస్తాన్ నుండి ఎటువంటి సహాయం అందేదో నాకు తెలియదు. అలాగే ఇప్పుడు వారికెంత సహాయం అందుతున్నదో కూడా చెప్పలేను. అందువల్ల పాకిస్తాన్ నుండి తీవ్రవాదులు పొందుతున్న సహాయంపై నేను వ్యాఖ్యానించటం సబబు కాదు" అని అన్నారు.

ముంబాయి లారీ డ్రైవర్ హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 12 : లారీని ఢీకొట్టి పరారైన మరో లారీ డ్రైవర్‌ను వెంటాడి హతమార్చిన విషయం తెలియవచ్చింది. ఈ దారుణ సంఘటన గురువారం అర్ధరాత్రి తాడేపల్లి వద్ద జరిగింది.

పంజాబ్ రాష్ట్రానికి చెందిన సింతా సింగ్(20) అనే లారీ డ్రైవరు డి.ఎన్.జి. 6287 నెంబరు లారీని తెనాలి నుండి విజయవాడ నడుపుతుండగా ఆంధ్రకు చెందిన ఒక లారీని తాడేపల్లి వద్ద ఢీకొంది. పశువులదాణను తీసుకువెడుతున్న ఆంధ్రా లారీ బోల్తా పడిపోయింది. అయితే లారీ డ్రైవర్‌కు గాని యితర ప్రయాణీకులకు గాని గాయాలేమీ తగలలేదు ఆంధ్రా లారీ బోల్తా పడినా సింతాసింగ్ లారీ ఆపకుండా వెళ్లిపోయాడు. కాగా ఆంధ్రా లారీలు రెండు కలిసి పశువులదాణా తీసుకువెడుతున్నాయి. మొదటి లారీ బోల్తాపడిన వెంటనే రెండో లారీని వెనకకు మళ్లించి ఢీకొట్టిన పంజాబ్ లారీని పట్టుకుని లారీ డ్రైవర్ సింతాసింగ్‌ను ఇనుప రాడ్లతో కొట్టి హత్య చేసి వెళ్లిపోయారు. సింతా సింగ్ కాకుండా ఆ లారీలో మరో ఇద్దరు డ్రైవర్లు, ఒక క్లీనరు ఉన్నారు. వారు తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయటానికి వెళ్లారు. బోల్తాపడిన ఆంధ్రా లారీకి ముందు చక్రాలు వూడిపోయాయి. తాడేపల్లి వద్ద రోడ్డు ప్రక్క శవం ఉంది. సింతాసింగ్ ముక్కుపైన బలంగాను, భుజంపైన గాయలున్నాయి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'రాష్ట్రాల ఆర్థిక స్వయంప్రతిపత్తి' దళ్ ఎన్నికల నినాదం

ఆర్థిక పరంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి విషయమై దాదాపు దశాబ్దకాలం నుంచి అనేక అనేక చర్చలు సాగుతున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలు ఈ అంశంపై కేంద్రంతో విభేదిస్తున్నాయి. ఒరిస్సాలోని జనతాదల్ మొన్న బుధవారం నాడు లాంఛన ప్రాయంగా జరిపిన సమావేశం జయప్రదమైంది. ఇందులో

ఒరిస్సా

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ రాష్ట్ర ఆర్థిక స్వయం ప్రతిపత్తి విషయమై పునరుద్ఘాటిస్తూ పిలుపునిచ్చారు.

ఒరిస్సా రాష్ట్రం తన అభివృద్ధికై ఇక ఎంతో కాలం కేంద్రం దయాదాక్షిణ్యాల మీద ఆధారపడదని, తాము రాజ్యాంగ సవరణ కోరడం ద్వారా నిర్లక్ష్యపరచబడిన రాష్ట్రాల అభివృద్ధిని కోరుతున్నామని శ్రీ పట్నాయక్ అన్నారు. పూరీలోని శ్రీ జగన్నాథ దేవాలయం బయటవున్న విశాల ప్రదేశంలో అసంఖ్యాక ప్రజలు పాజరైన సభలో శ్రీ పట్నాయక్ ఉపన్యసించారు.

రాష్ట్రాలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి అంశంమీదనే రాష్ట్రంలో జరగనున్న మధ్యంతర ఎన్నికలలో ప్రధాన నినాదంగా పోటీచేయనున్నట్టు, ఇదే దళ్ నిర్లక్షుడని శ్రీ పట్నాయక్ ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని అధికారాలను సర్వం సహా తన హస్తగతం చేసుకోవలసిన అవసరం ఏమాత్రం లేదని కూడా ఆయన అన్నారు. ఈ పద్ధతి మొత్తంగా మారాలని, అధికార వికేంద్రీకరణ జరగాలని కూడా ఆయన పునరుద్ఘాటించారు.

కేంద్రప్రభుత్వం కేవలం రక్షణ, విదేశీ వ్యవహారాలు, రైల్వే, సమాచార, కరెన్సీ మొదలైన అంశాలపైనే బాధ్యత వహించి శ్రద్ధ చూపించాలని, రాష్ట్రాలకు వాటివాటి వనరులను అవి నిర్వహించుకునేందుకు సావకాశం కల్పించాలని ఆయన కోరారు. తమతమ ఆర్థిక వనరులను తామే నిర్వహించుకునేందుకు చక్కదిద్దుకునేందుకు రాష్ట్రాలకు పూర్తి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు వుండాలని కూడా శ్రీ పట్నాయక్ అన్నారు.

పండిట్ నెహ్రూ ప్రధాన మంత్రిగా వున్నప్పుడే 1960 లో తన అభిప్రాయాలను, ఆలోచనలను మొదటిసారిగా బహిరంగపరచినట్టు, ఆనాడు వివిధ పక్షాల నాయకులు ఆమోదించారని కూడా శ్రీ పట్నాయక్ తెలిపారు. ప్రధాన మంత్రి శ్రీ చంద్రశేఖర్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బసు, నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి.రామారావు, డి.ఎమ్.కె. అధినేత శ్రీ ఎమ్. కరుణానిధి మొదలైన వారు కూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారని ఆయన తెలిపారు.

కేంద్రప్రభుత్వం శక్తిహీనురాలైందని, శుష్కించిపోయిందని, నిర్వహణగా సామర్థ్యం కోల్పోయిందని ముఖ్యమంత్రి వివరించబూనారు.

మురికివాడల వాసులే కలకత్తా 'విధాతలు'

కలకత్తా, ఏప్రిల్ 12: : కలకత్తా మెట్రోపాలిటన్ కార్పోరేషన్ (సి.ఎమ్.సి) పరిధిలోగల 21 అసెంబ్లీ స్థానాల్లోను, 3 లోక్‌సభ నియోజకవర్గాలోను మురికి వాడల్లో నివశించే వారి సంఖ్య అధికంగా వుంది. ఈ కారణంగా కలకత్తా నగరంలో ఎన్నికల ఫలితాలను మురికివాడల్లోని ఓటర్లే నిర్ణయిస్తారని చెప్పవచ్చు. కలకత్తా మెట్రోపాలిటన్ కార్పోరేషన్ పరిధిలో మొత్తం 43 లక్షలమంది నివశిస్తుండగా వారిలో ఒకింట మూడువంతుల మంది మురికివాడవాసులే కావటం విశేషం. వారు ఏ పార్టీవైపు మొగ్గుచూపితే ఆ పార్టీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించే అవకాశముంది. వాస్తవానికి కలకత్తాలోని అన్ని అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల్లో మురికివాడవాసుల సంఖ్య గణనీయంగానే వుంది. ప్రతి నియోజకవర్గంలోని ఓటర్లలో కనీసం 10 నుండి 30 శాతం మంది మురికివాడల్లో నివశిస్తున్నారు.

రాజకీయ పార్టీల భవితవ్యాన్ని తారుమారు చేయగల శక్తి వారికి వుంది. గతంలో మురికివాడల్లో నివశించేవారు తమ ఓటు హక్కును వినియోగించుకోవటంపై అంతగా శ్రద్ధ చూపేవారుకారు. ప్రాబల్యంగల పార్టీలవారు దొంగ ఓట్లు వేయించుకునేవారు అయితే దూరదర్శన్ విస్తరణవల్లను, అక్షరాస్యతా శాతం గణనీయంగా అభివృద్ధి చెందటంవల్ల పీడలు తమ ఓటు హక్కు వినియోగించుకోవటంలో అప్రమత్తంగా వుండగలరని భావిస్తున్నారు. ఈ కారణంగా గతంలో మాదిరిగా మురికి వాడల వాసుల ఓట్లను 'కొల్లగొట్టటం' రాజకీయ పార్టీలకు సాధ్యపడదని చెప్పవచ్చు.

మురికివాడల్లో ఇప్పటికీ సి.పి.ఎమ్.కు గట్టి పట్టు వున్నదని చెప్పవచ్చు. సాధారణంగా బెంగాల్ భాషను మాట్లాడే మురికివాడల వాసులైన హిందువులు, ముస్లిములు, వెనుకబడిన తరగతులవారు సహజంగానే సి.పి.ఎమ్.కు ఓటు వేస్తారు. హిందీ మాట్లాడే బెంగాల్ యేతరులు-వారు హిందువులైనా, ముస్లిమ్‌లైనా కాంగ్రెస్‌వైపు మొగ్గుచూపుతారు.

కోజీపూర్, కిటర్‌పూర్‌లలోని 'కూలీ లైన్లు'లో నివశించే ఫ్యాక్టరీ సిబ్బంది అర్థికపరమైన కోర్కెల సాధనకు తాము సి.పి.ఎమ్. వారమని చెప్పుకొన్నప్పటికీ తమ జన్మస్థానాలనుండి వచ్చిన ఆదేశాల ప్రకారం కాంగ్రెస్‌కే ఓటు వేయటం కుతూహలం కల్గించే విషయం.

స్థానికంగా అని విధాలా శక్తివంతమైనవారు గతంలో మురికివాడల ఓటర్లను ఫలానా అభ్యర్థికి ఓటు చేయవలసిందిగ శాసించేవారు. ప్రస్తుతం ఆ రోజులుపోయాయి. అయితే ఇప్పటికీ తమ జీవనభృతికోసం వారిపై ఆధారపడినవారు, వారు సూచించిన అభ్యర్థులకే ఓటు వేస్తారు. బస్తీలలోని వేశ్యావాటికల్లోను, సీల్దా-బౌబజార్‌లలోని కూరగాయల, చేపల హోల్‌సేల్ మార్కెట్‌లలోను ఇదేవిధమైన పరిస్థితులు నెలకొనివున్నాయి.

మురికివాడలవాసుల కష్టాలు తీర్చటంకోసం పాటుపడే కొన్నిలక్షలు కూడా ఓటర్లపై కొంత ప్రభావం కల్గి వుంటారు.

కలకత్తా మెట్రోపాలిటన్ కార్పోరేషన్ పరిధిలో గత 14 సంవత్సరాలుగా సి. పి.ఎమ్. పార్టీ గట్టిపట్టు కల్గి వుంది. మురికివాడలకు విద్యుత్, నీరు మొదలైనవాటిని సమకూరిస్తే క్రమంగా ఆ ప్రాంతాలకు మధ్యాదాయవర్గాలవారు వచ్చి చేరుతున్నారనీ, అయితే వారు కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపుతున్నారని సి.పి.ఎమ్. వివరించింది

డి.ఎమ్.కె.-సి.పి.ఐ. మధ్య ఒప్పందం ఖరారు

మద్రాసు, ఏప్రిల్ 12 : తమిళనాడులో డి.ఎమ్.కె., సి.పి.ఐ.ల మధ్య నేడు సీట్ల సర్దుబాటుకు సంబంధించిన ఒప్పందం కుదిరింది. ఈ రాష్ట్రంలో సి.పి.ఐ. రెండు లోక్‌సభ సీట్లు, పది అసెంబ్లీ సీట్ల కోసం పోటీ చేస్తుంది. సి.పి.ఐ.కి కేటాయించిన లోక్‌సభ నియోజకవర్గాలు నాగపట్టణం, శివకాశిలు, నాగపట్టణం నియోజకవర్గంలో సి.పి.ఐ. గత ఎన్నికల్లో గెలుపొందింది శివకాశి నుంచి ఎ.ఐ.ఎ.డి.ఎమ్.కె. టిక్కెట్టుపై పోటీ చేసి గెలుపొందిన శ్రీ కె. కాళిముత్తు తర్వాత డి.ఎమ్.కె.లో చేరిపోయారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో సి.పి.ఐ. గెలుపొందిన తిరుతరైపూండి, కోవిలపట్టి నియోజకవర్గాలను, మన్నార్‌గుడి, శ్రీవిల్లిపుత్తూర్, పెరుంతురై, పెన్నాగరం, పెల్పరాయ్, ఓమాలూర్, పరమకుడి, శివనాషి నియోజకవర్గాలను సి.పి.ఐ.కి కేటాయించారు.

స్టామంటలకు రంగస్థల నటి దుర్మరణం

ఏలూరు, ఏప్రిల్ 12: : రంగస్థల నటి శ్రీమతి ఎన్.వి. లక్ష్మి కిరోసిన్ స్టౌ మంటలకు అహాతై దుర్మరణం చెందింది.

ఇక్కడ వెన్నలపల్లి వారిపేటలో కావురం వుంటున్న రంగస్థల నటుడు శాంతారాం, ఆయన భార్య నటిమణి వెంకటలక్ష్మి పొరుగురు పెళ్లి తిరిగి వచ్చిన అనంతరం అమె టీ చేయడానికి కిరోసిన్ స్టౌ వెలిగించగా, అందులో కిరోసిన్ తక్కువుగా వుండటంతో పొయ్యి వంచి కిరోసిన్ పోస్తుండగా, నిప్పు అంటుకొని, ఆమె శరీరం కాగిపోయింది. ఆమె భర్త శాంతారాం మంటలను ఆర్పటానికి ప్రయత్నించగా సాధ్యం కాలేదు.

ఎన్నికల కమీషన్‌కు పక్షపాతం తగదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12: : రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తుండగా ఎన్నికల కమీషన్ ఎందుకు మౌనం వహిస్తున్నదని వారు ప్రశ్నించారు. వారి ధోరణిని చూస్తుంటే ఇదంతా ఒక పథకం ప్రకారం జరుగుతోందనే అనుమానాలు కలుగుతున్నాయని, ఇది ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికల్లో హింస ప్రజ్వరిల్లే అవకాశాలు ఉన్నాయని, ఈ విషయం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు.

గురువారంనాడు తెలుగుదేశం శాసనసభా పక్షం కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీయుతులు కె. కళా వెంకట్రావు, యనమల రామకృష్ణుడు రాజేశంగౌడ్, దేవయ్య, కె. వెంకట్రావు పై విధంగా అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తమ పార్టీ నిధులను సంపాదించుకోడానికి మిల్లర్లపై వత్తిడి తెస్తూ అక్రమ వసూళ్ళకు పాల్పడుతోందని, దీనికై రు. 5 కోట్ల ఆక్సిన్ని నిర్లయించారని, ఈ రకంగా డబ్బును విచ్చలవిడిగా వెదజల్లి యంత్రాంగాన్ని వాడుకొని ఎన్నికల్లో విజయం సాధించాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలని వారు కోరారు

ఎన్నికల కమీషన్ పక్షపాతంతో వ్యవహరించకూడదని, ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి కృషి చేయాలని వారు ఆకాంక్షి వ్యక్తం చేశారు.

ఎక్సైజు అధికారి అక్రమ వసూళ్లు

కరీంనగర్ ఎక్సైజు సూపరింటెండెంట్ శ్రీ జగదీష్‌కుమార్ రెడ్డి యదేచ్ఛగా అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారని, ప్రతి బార్‌షాప్ నుండి ఏడాదికి రు. 3 వేలు, మండల్ అవాక్ షాప్ నుండి రు. 5 వేలు వసూలు చేస్తున్నారని తెలుగుదేశం నాయకుడు ఆరోపించారు.

శ్రీ జగదీష్‌కుమార్ రెడ్డికి జగిత్యాల శాసనసభ్యుడు శ్రీ జీవన్ రెడ్డి అండగా నిలుస్తున్నారని, సైగా రాజకీయ స్వార్థంతో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన శ్రీ రాజేశంగౌడ్‌పై ఉన్న కోపంతో ఆయనను ఇబ్బందులు పాలు చేస్తున్నారని వారు విమర్శించారు.

ఈరకమైన అక్రమ వసూళ్లు సాగిస్తున్న శ్రీ జగదీష్‌కుమార్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేసి న్యాయవిచారణ జరిపించాలని, ఎ.సి.బి విచారణ జరిపిస్తే అన్నీ బయటపడతాయని వారు అన్నారు.

'అభ్యంతరకరమైన'పోస్టరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 : కాంగ్రెస్ (ఐ) ప్రవర్తనా నియమావళికి 'విరుద్ధంగా' ప్రజల మతభావాలను రెచ్చగొట్టే 'అభ్యంతరకర పోస్టర్' ను ప్రచురించిందని భారతీయ జనతాపార్టీ ఎన్నికల కమీషనర్‌కు ఫిర్యాదు చేసింది

ఆ పోస్టర్ ప్రతులను బి.జె.పి. అఖిల భారత కార్యదర్శి శ్రీ మదన్‌లాల్ ఖురానా విలేకర్ల సమావేశంలో పంచిపెట్టారు ఆ పోస్టరులో 'ఓం', 'చంద్రుడు, నక్షత్రం', 'ఓంకారం', 'శివుడు' గుర్తులు అచ్చువేశారు మధ్యలో రాజీవ్ గాంధీ బొమ్మ వుంది ఆ ప్రక్కనే కాంగ్రెస్ (ఐ) 'హస్తం' గుర్తు పోస్టరులో 'అన్ని మతాలకు భద్రత కల్పిస్తాం' అని రాశారు.

ఇండిపెండెంట్లకుఅచ్చిరానిరాజస్థాన్

జైపూర్, ఏప్రిల్ 12 : రాజస్థాన్ ఓటర్లు లోక్‌సభ ఎన్నికలలో ఇండిపెండెంట్ల వైపు అంతగా మొగ్గుచూపడం లేదు. గడచిన ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే, ఈ విషయం స్పష్టమవుతుంది. 1977 నుండి రాజస్థాన్‌లో ఇండిపెండెంట్ అభ్యర్థు లెవ్వరూ ధరావతును సైతం పొందలేక పోయారు అయితే ఒక ఇండిపెండెంట్ అభ్యర్థిని పలుమార్లు గెలిపించిన ఘనత కూడా రాజస్థాన్ ఓటర్లకే దక్కుతుంది. 1952 నుండి 1971 వరకు బికనీరు మాజీ మహారాజు కీర్తిసింగ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా వరుసగా ఐదు పర్యాయాలు గెలుపొంది రికార్డు సృష్టించారు. రాష్ట్రంలో గత 9 పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 16 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు మాత్రమే విజయం సాధించారు. వారిలో 11 మంది మాజీ సంస్థానాదీశులే రాజస్థాన్‌లో గత 9లోక్‌సభ ఎన్నికల్లో 928 మంది ఇండిపెండెంట్లు పోటీ చేయగా వారిలో కేవలం 25మందికి మాత్రమే

కనకయ్య కృషి ప్రశంసనీయం

తాడికొండ, ఏప్రిల్ 12 (నవవార్త) : స్థానిక శ్రీ సత్యసాయి విద్యాలయ 10 వ వార్షికోత్సవం విద్యాలయ ఆవరణలో ఎంతో ఘనంగా జరిపారు నాటి కార్యక్రమానికి స్థానిక విద్యా సంస్థల అధ్యక్షులు విద్వాన్ శ్రీ గోగినేని కనకయ్య అధ్యక్షత వహించారు ఈ సభకు ముఖ్య అతిథులుగా గుంటూరు కె.ఎల్.సి. , పబ్లిక్ స్కూల్ కార్యదర్శి డా. కె. బసవపున్నయ్య, గుంటూరు నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి డా. ఎమ్ గోపాలకృష్ణ పాల్గొన్నారు, చిన్నారి బాలలు మస్వాగతం అనే గీతంతో కార్యక్రమం మొదలయింది. శ్రీ గోగినేని వెంకాయమ్మ, కనకయ్య బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కుమారి జి. హైవతిదేవి పరిచయ వ్యాఖ్యలు పలికారు. తరువాత శ్రీ సత్య సాయి విద్యాలయం (ఇంగ్లీష్ మీడియం) ప్రిన్సిపాల్ శ్రీమతి పి. అనూరాధ పాఠశాల నివేదికను చదివారు.

ముఖ్య అతిథి శ్రీ బసవపున్నయ్య మాట్లాడుతూ, రాష్ట్రానికే గర్వకారణమైన గురుకుల పాఠశాల నెలకోల్పటానికి శ్రీ కనకయ్య ఎంతో కృషి చేసారని, తాడికొండలోనే మరో ఏడుపాఠశాలలను స్థాపించి కేవలం తాడికొండ వారికేకాక చుట్టు ప్రక్కల గ్రామాలవారికి కూడ విద్యాదానం చేస్తున్న మహామనీషి అని కొనియాడారు డా. ఎమ్ గోపాల కృష్ణ కూడా తాడికొండలో అనేక విద్యా సంస్థలను నెలకొల్పిన శ్రీ కనకయ్యను కొనియాడారు విద్యా సంస్థల అధ్యక్షులు విద్వాన్ శ్రీ గోగినేని కనకయ్య మాట్లాడుతూ, విద్యార్థులు వింటే క్రమశిక్షణలో వుంటూ, ఇటు సంస్థలకు అటు తల్లిదండ్రులను మంచి పేరుతేవాలని, తల్లితండ్రులు ఎప్పటికప్పుడు తమ పిల్లల గూర్చి తెలుసుకొని వారిని తీర్చి దిద్దాలని కోరారు ఎమన్నా సమస్యలు వుంటే తమ దృష్టికి తేవాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని, ఈ సంవత్సరం నుండి 8వ తరగతి, పిలను బట్టి 10వ తరగతి విస్తరిస్తామని దానికి విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలు కావాలని అన్నారు తాడికొండ విద్యా సంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ బి. వెంకటరామయ్య, విద్యా సంస్థల నివేదికను సభకు సమర్పించారు. జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్ తమ అస్సీసులను తెలిపారు. శ్రీమతి ఎం. కమల గోపాలకృష్ణ, శ్రీమతి రాయపాటి చారుమతి బహుమతి ప్రదానం చేసారు. శ్రీ ఎస్. మల్లిఖార్జునరావు వద్య కావ్యాలు చదవగా శ్రీ ఎస్. మాధవరావు, వందన సమర్పణ చేసారు. అనంతరం వివిధ కార్యక్రమాలు ప్రదర్శించారు.

బి.సి.లకే బాపట్ల సీటు కేటాయించాలి

పీరాల, ఏప్రిల్ 12 (నవవార్త) బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం బలహీనవర్గాలు బలమైన స్థానం కనుక బలహీనవర్గాలవారికి కేటాయించాలని ప్రకాశంజిల్లా జనతాదల్ ఉపాధ్యక్షుడు శ్రీ [illegible] డిమాండ్ చేశారు. గత ఎన్నికలలో మైనారిటీలకు చెందిన టి.డి.పి. వారికి రెండు సీటు కేటాయించబడినందున, ప్రస్తుతం ఆ పార్టీ విడిపోయినందున జనతాదల్‌కు రెండు కిల్చించాలని ఆయన కోరారు.

బాపట్ల సీటును డా. దగ్గుబాటిని ఖాయపరుస్తున్నట్లు వస్తున్న వార్తల పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు. ప్రతాధనంతో ఎంటెన్నర ఏడాది క్రితం ఎం ఎల్ ఏ గా నెగ్గి మరలా పార్లమెంటుకు తయారుకావడం ప్రతి పనికి తామే అన్నిటిలన్ని భావన ఉండటం మంచిదికాదని హెచ్చరించారు.

జనతాదల్‌కు 2 సీట్లు కేటాయిస్తే పోటీ చేసేది లేదని బాపట్ల సీటుతో సహా 6 సీట్లు ఇవ్వాల్సిందేనని, అదనం 4 సీట్లయినా ఇవ్వాలని శ్రీ పానకాలు కోరారు. బాపట్ల సీటు 1984 ఎన్నికలలో టి.పి (దూదన), 1989లో ఎస్.సి. (హరిజన) అభ్యర్థులే గెలుపొందారని, ఓటర్ల స్పష్టమైన లభిప్రాయాన్ని తెలుగుదేశం పార్టీ గుర్తించాలని ఆయన కోరారు. అదీగాక ఇటీవల జరిగిన తిమ్మసముద్రం, అంతకుముందు జరిగిన కారంచేడు వంటి సంఘటనలవలన మెజారిటీ ఓటర్లు ఆగ్రహించి ఉన్న ఈ తరుణంలో తెలుగుదేశం అభ్యర్థి రం నియోజకవర్గంలో గెలుపొందడం జరిగే పనికాదని హెచ్చరించారు

ఆంధ్రుల ఆత్మగౌరవం అనే నినాదంతో సినీ గ్లామర్ తోడుగా విజయం సాధించిన తెలుగుదేశం 89లో ఆ నినాదాలు, గ్లామరు పనిచేయలేదని, కాగా ప్రస్తుతం మండల్ కమిషన్ సిఫారసుల అమలు, అలాగే ఫిబ్రవరిలో పూనాలో జరిగిన జనతాదల్ తాతీయ

సదస్సులో ఎస్.టి, ఎస్.సి, బి.సి. మైనారిటీ, బలహీనవర్గాల ప్రజలకు రాజకీయ పార్టీలలోను, చట్టసభలలోను 60 శాతం సీట్లు కేటాయించాలని చేసిన తీర్మానం మధ్య తరగతి మధ్య, బలహీన వర్గాల ప్రజలకు ఆకర్షణగానని ఆయన పేర్కొంటూ బాపట్ల సీటును జనతాదల్‌కు మాత్రమే కేటాయించాలని లేనిచో రాబోయే పరిణామాలకు తెలుగు దేశం పార్టీయే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు

సుబ్రహ్మణ్యం ఎన్నిక

స్థానిక ఎ.ఆర్.ఎస్ అండ్ వై.ఆర్.ఎస్. కళాశాల అధ్యాపకేతర సంఘ నూతన అధ్యక్షులుగా శ్రీ పి. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎస్ రామారావు, కార్యదర్శిగా శ్రీ పి. రామారావు, కోశాధికారిగా శ్రీ టి గోపాలరావు ఎన్నికయినారు.

సెంట్రల్ అసోసియేషన్ ఆదేశానుసారంగా ఈ కార్యవర్గం వ్యవహరిస్తుందని కార్యదర్శి శ్రీ పి. రామారావు ప్రకటించారు.

ఎవరికివారే ధీమా

తిరుపతి, ఏప్రిల్ 12 (నవవార్త) చిత్తూరు జిల్లాలో కాంగ్రెస్(ఐ), టి.డి.పి, టి.డి.పి ఎవరికివారే తామే నెగ్గుతామని చెప్తున్నారు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంలో 1984 తెలుగుదేశం అభ్యర్థిగానూ, 1989 కాంగ్రెస్(ఐ) అభ్యర్థిగా డా ఎంతా మోహన్ పోటీచేసి గెలుపొందారు శ్రీ మోహన్‌కు కాంగ్రెసు స్థానిక కాంగ్రెస్ నాయకులు సహకరించడంలేదని తెలిసింది

దేశం అభ్యర్థిగా యువ ఇంజినీర్ అయిన అయ్య పేరు ప్రకటించినప్పుట్ల తెలిసింది

1983 ఎన్నికలలో తిరుపతి, పుత్తూరు, నగిరి, సత్తిపేడు, శ్రీరాల పాస్త్రి (పుత్తూరు జిల్లాలోనివి), చంద్రగిరి, సూళ్ళూరుపేట, నెల్లూరు జిల్లాలో టి డి పి అత్యధిక మెజారిటీతో గెలిచింది 1985 నాటికి తిరుపతి, నగరి స్థానాలను కొట్టిదేల ఓట్ల తేడాతో కోల్పోయింది 1989లో జరిగిన ఎన్నికలలో పుత్తూరులో గాలి ముద్దు కృష్ణమనాయుడు, శ్రీ కాళహస్తిలో గోపాలకృష్ణారెడ్డి 15 వేలు, 5 వేల ఓట్ల మెజారిటీతో నెగ్గారు. 1989 లోక్‌సభ ఎన్నికలలో తిరుపతి నియోజక వర్గంలో మొత్తం పోలైన ఓట్లు 7,70,785 కాగా కాంగ్రెసుకు 4,06,057, 52.68 శాతం, టి డి పి మిత్ర పక్షాలు 3,33 ,557, 43.27శాతం, ఇతరులు 7,337-0.95 శాతం వచ్చింది.

చిత్తూరు నియోజకవర్గంలో మొత్తం పోలైన ఓట్లు 7,41,202 కాగా కాంగ్రెసుకు 3,90,786-52.72 శాతం వచ్చింది. టి. డి. పి కి 3,082,278 -41.59 శాతం ఇతరులు 13,654-1.84 శాతం వచ్చింది. చిత్తూరు సీటు కూడా కాంగ్రెసుకే వెళ్ళింది చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా ప్రస్తుతం పి.సి.సి, అధ్యక్షులు గోపీనాథ్ పార్టీ టికెట్ కోసం ఇంటర్వ్యూలు జరుగుతున్నాయని, ఇటీవ కిచ్చగుపల్లెలో జరిగిన జనుంపంచాయితీకి ఇన్చార్జి అధికారిగా వచ్చిన గోపీనాథ్ పిసిసి చీఫ్‌కు తమ సమస్యలు తెలిపింది

ప్రస్తుతం ఎం. పి జ్ఞానేంద్రరెడ్డి చేసిన గట్టి ఇంటర్వ్యూలను చేస్తున్నట్లు తెలిసింది టి.డి.పి తరపున శ్రీమతి సుభాష్చంద్రబోస్ పేరు, తెలుగుదేశం పార్టీ తరపున శ్రీ డి.పి శ్రీనాథరెడ్డి పేరు, జనతాదల్(ఎస్) తరపున ఇంజినీర్ ఉపాకుమార్ పేర్లు వినవస్తున్నాయి. మరికొందరు ఇండిపెండెంట్లుగా పోటీ రంగంలో ప్రవేశ ప్రయత్నాలు జరుగుతున్నాయి

వికలాంగులకు యిళ్ల స్థలాలు యివ్వాలి

ఒంగోలు, ఏప్రిల్ 11 (నవవార్త) ప్రకాశం జిల్లాలోని వికలాంగులకు యిళ్ళ స్థలాలు మంజూరు చేయాలని, ప్రకాశంజిల్లా వికలాంగుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు శ్రీ సుదర్శి లాజరు డిమాండ్ చేశారు. జిల్లాలోని వికలాంగులకు బస్ సౌకర్యం కల్పించాలని, ఎంప్లాయ్‌మెంట్‌లో రిజర్వేషన్ సౌకర్యం సక్రమంగా అమలు పరచాలని, పట్టభద్రులైన వికలాంగులకు అడ్వాన్సు ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న సి.ఆర్.ఓ. పోస్టులను భర్తీ చేయాలని, వికలాంగుల కార్యాలయం 'ప్రకాశం భవన్' లోనికి మార్చాలని శ్రీ లాజర్ డిమాండ్ చేశారు.



కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు వర్ధంతి

తాడికొండ, ఏప్రిల్ 12 (నవవార్త) : విశ్వదాత, దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి 53వ వర్ధంతి సభ జరిగింది స్థానిక బస్ స్టాండ్‌లోగల కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి శిలా విగ్రహానికి గ్రామ నాయకులు ఇద్దరు దండలు వేసి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం జరిగిన సభలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ అల్లం శెట్టి రామయ్య మాట్లాడుతూ తాము 1936 నుండి రాజకీయాలలో వున్నానని నాగేశ్వరరావుపంతులుగారు తనకు బాగా తెలుసని అంటూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. శ్రీ గోగినేని నాగేశ్వరరావు (సి.పి.ఎమ్.) , కాంగ్రెస్ నాయకులు, గ్రామ ఇన్‌ఛార్జి సర్పంచ్ శ్రీ ఎ అక్కమ్మరెడ్డి, ఫ్రండ్స్ కల్చరల్ అసోసియేషన్ చైర్మన్, మండల యువజన నాయకులు శ్రీ మల్లంపాటి రాఘవరెడ్డి వారి సభ్యులు శ్రీ మున్నంగి పానకాలరెడ్డి, శ్రీ పర్వతం శీతారామయ్య, దేశం నాయకులు శ్రీ కంతేటి వినపానయ్య, శ్రీ గాలి సాంబశివరావు, శ్రీ గోగినేని సోమయ్య (మండల దేశం యువత నాయకులు), జనతాదల్ కిసాన్‌సెల్ అధ్యక్షులు శ్రీ కొల్లి శివరామ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ నాయకులు శ్రీ మున్నంగి పానకాలరెడ్డి, శ్రీ వంగా మువలారెడ్డి, శ్రీ తియ్యగూర సుబ్బారెడ్డి, శ్రీ తుమ్మల రామస్వామిరెడ్డి, శ్రీ కంతేటి రంగారావు, శ్రీ మన్నే కృష్ణారావు, శ్రీ అల్లంశెట్టి సాంబశివరావు, శ్రీ దిట్టకవి జనార్దనాచార్యులు హోటల్ రవిశంకర్ ప్రొప్రయిటర్ శివ, శ్రీ కొల్లిపర మల్లిఖార్జునరావు, నాటక అకాడమీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె ఎస్.కె. శర్మ వైభవోపేతులు పాల్గొన్నారు.

ఈ సభకు అనుకున్న ప్రకారం రాలేకపోయిన తాడికొండ విద్యాసంస్థల అధ్యక్షులు విద్వాన్ శ్రీ గోగినేని కనకయ్య ఫోన్‌ద్వారా తన సందేశాన్ని ఇచ్చారు. శ్రీ వి.వి.ఆర్.కె. శాస్త్రి వందన సమర్పణ చేసారు.

జలగంతీరుమారేనా! మిత్రులసంధికుదిరేనా!!

ఖమ్మం, ఏప్రిల్ 12 (నవవార్త) : ప్రతిష్ఠాకరమైన ఖమ్మం లోక్‌సభ స్థానానికి పోటీ చేయమని ఒత్తిడి తెచ్చినా రంగంలోకి దిగేందుకు మాజీ కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు సమ్మతించలేదని తెలిసింది. దీనితో కాంగ్రెస్ శిబిరంలో తీవ్ర కలకలం రేకెత్తింది. ఈ నేపథ్యంలో జలగం మనసు మార్చి రంగంలోకిదింపేందుకు తీవ్ర ప్రయత్నాలు ఓ ప్రక్క జరుగుతున్నాయి. పెక్కు మంది కార్యకర్తలు, నాయకులు బెంగుళూరులో ఉన్న శ్రీ జలగం వద్దకు వెడుతున్నారు. ఆయనను ఒప్పించే విషయంలో ఖమ్మం రాజకీయం బెంగుళూరుకు చేరింది. తెలుగుదేశం పాలనకు ఏర్పడిన వ్యతిరేకతతో పాటు మూడు మిత్ర పక్ష పార్టీల సంఘటిత ప్రతిఘటనకు తన వ్యక్తిగత ప్రతిష్ఠతో ఎదుర్కొని శ్రీ వెంగళరావు కాంగ్రెస్‌ను గత ఎన్నికలలో గట్టెక్కించారు. అంతేకాక ఆయన పీడలోనే తెలుగుదేశం పార్టికి ఆయువుపట్టుగా ఉన్న సత్తుపల్లి, కొత్తగూడెం అసెంబ్లీ స్థానాలలోనూ, సి పి ఎమ్. కంచుకోట అయినపాలేరులోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది.

ఆనాటి కీలక మంత్రి హోదాతో పాటు గతంలో ముఖ్యమంత్రిగా శ్రీ వెంగళరావు చేసిన సేవలు ఆయన విజయానికి అప్పుడు సోపానాలు కాగా, మారిన పరిస్థితులలో శ్రీ వెంగళరావుకైనా కొత్త నవాళ్లు ఎదురుకాక తప్పదని భావిస్తున్నారు.

బహుముఖ పోటీ

కాగా ఈ లోక్‌సభ నియోజకవర్గంలో ఈసారి బహుముఖ పోటీ తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటి వరకూ సి.పి.ఐ.(ఎం.ఎల్.) ప్రజాపంథా, యు.సి.సి.ఆర్.ఐ. (ఎం.ఎల్) జనతాదల్(ఎస్) తెలంగాణా విమోచన సమితి, భారతీయ జనతాపార్టీ, బహుజన సమాజ్ పార్టీలు తాము పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాయి. ఇంకా కాంగ్రెస్ (ఐ) అసమ్మతివాదులు ఒకళ్లిద్దరూ, మరో ముస్లిం మైనారిటీ అభ్యర్థి కూడా ఎన్నికల బరిలోకి దిగే అవకాశాలున్నాయి.

ప్రధాన పోటీదారులైనకాంగ్రెస్ (ఐ) అభ్యర్థి ఎంపికలో సతమత మవుతుండగా, మిత్రపక్షాల నస్తుబాట్లు వర్గం ఇంకా పూర్తి కానేకాలేదు. బహుముఖ పోటీలవలన పార్టీ ఓట్లు చీలి ఎవరికి లాభం, నష్టం చేకూరుతుందనేది ఇప్పుడే చెప్పటం కష్టం

అయోధ్య వివాదం అనంతరం బి.జె.పి. మధ్య తరగతి, ఉద్యోగ వర్గాల్లో కొంత ఉనికిని ఏర్పాట్లు చేసుకొన్నది, అయితే ఈ సెక్షన్లన్నీ సాంప్రదాయకంగా కాంగ్రెస్ ఓట్ల బ్యాంకు నుంచే కావటంతో ఆ పార్టీకి కొంత దెబ్బ తగులవచ్చు. జనతాదల్ (ఎస్) రంగ ప్రవేశం కూడా మధ్య తరగతి ఓట్లపైనే ప్రభావితం చూపుతుంది. ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్ కూడా మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి వలెనే వ్యక్తిఆరాధనా తత్వానికి ప్రోత్సాహిస్తుండటాన్ని వారు తాజాగా ఎన్నికల ప్రచారంలోకి దింపిన పోస్టర్‌ను చూసి గమనించవచ్చని కొంతమంది మధ్య తరగతి పౌరులూ వ్యాఖ్యానిస్తున్నారు. పటిష్టమైన నిర్మాణం, కార్యకర్తల అండదండలున్న సి.పి.ఐ., సి.పి.ఎం. మాత్రం సామాజిక న్యాయం, మండల్ కమిషన్ వంటి అంశాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లడంలో కృతకృత్యులు కాగలుగుతున్నారు. ప్రస్తుతం తెలంగాణా విమోచనా సమితి అనే సంస్థ ఒకటి తాజాగా ఎన్నికల రంగంలో దిగింది. ఇది కాంగ్రెస్ అసంతృప్తి నుంచి జన్మించింది తప్ప మరొకటి కాదు. స్థానికులకే సీట్లివ్వాలన్న నినాదంతో అప్పుడే ఈ సమితి కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీలకూ హెచ్చరికలు చేసింది. పోటీ చేస్తామని ప్రకటించిన బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి ఎవరో, ఆయన ఏ సెక్షన్‌నుంచి బయటకు వస్తారో ఇంకా నిర్ధారణ కాలేదు.

నకిలీ సెక్యులరిజం పేరుతో మిగిలిన అన్ని పార్టీలను విమర్శిస్తున్న బి.జె.పి. కూడా మైనారిటీలను బుజ్జగించేందుకే ఖమ్మం సీటుకు ఒక మైనారిటీ నాయకుని పేరు పరిశీలిస్తున్నదని ఆ పార్టీ క్రింది వర్గాలు విమర్శిస్తున్నాయి. శ్రీ జలగం వెంగళరావు సోదరుడు, మాజీ ఎం.పి. శ్రీ కొండలరావుకు సన్నిహితుడైన శ్రీ సయ్యద్ ఖాదర్ అలీ తాను బి.జె.పి. టిక్కెట్‌పై పోటీ చేసేందుకు ఆ పార్టీ కేంద్ర కార్యవర్గానికి దరఖాస్తు పెట్టి సంచలనం సృష్టించారు. శ్రీ ఖాదర్ అలీ రాజకీయ శీలలు తెలిసిన ఆ పార్టీ స్థానిక నేతాశక్తి ఈ చర్యతో నివ్వెరపోయింది శ్రీ ఖాదర్ అలీకి టిక్కెట్టు ఇవ్వడం ద్వారా తాము ముస్లిం వ్యతిరేకులం కాదని నిరూపించుకోవాలని అధిష్ఠాన వర్గం ప్రాకులాడుతుండగా, నిన్న మొన్నటి కాంగ్రెస్ నాయకునికి టికెట్ ఎలా ఇస్తారని స్థానిక బి.జె.పి. కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి ఖమ్మం జిల్లా బి.జె.పి. ఓట్లు ఆ పార్టీ పోటీ చేయకపోతే కాంగ్రెస్‌కే పడతాయని, ఇప్పుడు శ్రీ అలీ లాంటి వ్యక్తిని అభ్యర్థిగా పెడితే తాము కాంగ్రెస్‌కు తప్ప అతనికి చేసే ప్రసక్తి లేదని ఒక కార్యకర్త ఆవేశంగా చెప్పారు మరో ఆశ్చర్యకరమైన విషయం చేయుంటే ఖమ్మం సీటుపై గురి పెట్టిన ఓ కాంగ్రెస్ నాయకుని వ్యూహంలో భాగమే శ్రీ ఖాదర్ అలీ టికెట్ ప్రయాసమని, దేహశక్తికి మారుపేరుగా ఉన్న బి.జె.పి నాయకత్వం కాంగ్రెస్ వ్యూహంలో పావుగా మారడం శోచనీయమని ఒక కరసేవకుడు వ్యాఖ్యానించాడు

శ్రీ ఖాదర్ అలీకి ఇటు హిందూ, అటు ముస్లిం సెక్షన్ నుండి ఓట్లు పడే అవకాశం మృగ్యం కనుక ఆయనకు టిక్కెట్టిస్తే, కాంగ్రెస్ నాయకుని పాచిక పారినట్లేనని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు

తాతీయ నాయకుల్లో ఇప్పటివరకూ అర్హత ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్ పర్యటన మాత్రమే ఖమ్మంలో జరగాల్సి వుంది ఆయన ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం ఖమ్మంలో ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తారు ప్రధాన పోటీదారులైన కాంగ్రెస్, మిత్రపక్షాల అభ్యర్థు లెవరనేది నిర్ణయమైతేగాని ఎన్నికల సందడి ప్రారంభం కాదు సి.పి.ఐ. (ఎం ఎల్.) ప్రజాపంథా పార్టీ తమ అభ్యర్థిగా శ్రీ గడ్డం వెంకట్రామయ్యను ఎంపిక చేసింది.

యు.సి.సి. ఆర్ ఐ (ఎం.ఎల్) అభ్యర్థిగా శ్రీ పడిగ ఎర్రయ్య పోటీ చేస్తున్నారు. రాష్ట్ర జనతాదల్ (ఎస్) ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. విద్యాసాగర్ ఆ పార్టీ అభ్యర్థిగా రంగంలోకి దిగనున్నారు. తెలంగాణా విమోచన సమితి అభ్యర్థిగా శ్రీ లొడ్డు పాపిరెడ్డి పేరును ఈ వరకే ప్రతిపాదించారు. బి.జె.పి. టిక్కెట్టు శ్రీ ఖాదర్ అలీకి ఇవ్వకపోతే శ్రీ ఖాదర్ అలీకి ఇతరాలైన రాజధాని వర్గాలను ఉటంకిస్తూ వార్తలు వచ్చాయి.

విశేష పూజ ప్రారంభం

తిరుమల, ఏప్రిల్ 12 (నవవార్త) శ్రీవారి ఆలయంలో నూతనంగా ప్రవేశపెట్టిన విశేష పూజ సోమవారము ఉదయం 9-10 గంటలకు ప్రారంభమైంది. మొట్టమొదటి ఈ సేవకు రూ 3 వేలు చెల్లించి మొత్తం 5గురు భక్తులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. భక్తులకు 5 లడ్డు, 5 వడలు వస్త్ర బహుమానం యిచ్చారు. ప్రతి సోమవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు విశేష పూజ జరుగుతుంది. ఈ కార్యక్రమమునకు ఎల్ వి.ఎస్. ప్రసాద్ జె.ఇ.ఒ జనార్దననాయుడు తదితర అదికారులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో ఈ నెల 15వ తారీకు నుండి మూడు రోజుల పాటు మెట్ల ఉత్తమ నిర్వహిస్తున్నట్లు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ టి.టి.డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా తిరుమలలో 16, 17వ తేదీల్లో సదస్సు నాడు ధార్మిక కార్యక్రమాలు జరుగుతాయి.

హుండీలో రెండు లక్షల యాభై వేలు

ఒక అజ్ఞాత భక్తులు అదివారం నాడు రెండు లక్షల 50 వేలు రూపాయల శ్రీవారికి కానుకగా సమర్పించుకొన్నారు.

నాలుగేళ్ళబాలికపై అత్యాచారం

కల్లూరు, ఏప్రిల్ 11 (నవవార్త) దమ్మపేట మండలం గగేష్‌పాడు గ్రామంలో నాలుగేళ్ళ బాలికపై 14 ఏళ్ళ బాలుడు అత్యాచారం చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది

పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా వున్నాయి గగేష్‌పాడు గ్రామానికి చెందిన నాలుగేళ్ళ బాలిక మంగళవారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో వచ్చింది అదే గ్రామానికి చెందిన మారెడ్ల మారెడ్డి (14) అనే బాలుడు బాలికపై అత్యాచారం చేశాడు బాలికను వైద్య పరీక్షకు నిమిత్తం ఖమ్మంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు నిందితుడు పరారీలో ఉన్నాడని అతనికోసం గాలిస్తున్నామని అత్యాచారానికి పాల్పడిన శ్రీ మరిడి రావు ఎస్.ఐ తెలిపారు. ఇదివరకే ఆ బాలుడు ఇదే గ్రామానికి చెందిన ఒక బాలికపై అత్యాచారం చేసినట్లు తెలుగులోకి వచ్చింది. ఎస్.ఐ. కె ఎస్.ఆర్ ఆంజనేయులు ఏ.ఎస్.ఐ శ్రీ ఎస్. ఎస్.కె. ఎస్.ఎం.ఎస్ ఏ.ఎస్.ఐ శ్రీ మరిడారావు ఆధ్వర్యంలో దమ్మపేట యస్.ఐ శ్రీ బోడాపాటి రావు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

13న గుంటూరులో హరిశ్చంద్ర ప్రదర్శన

గుంటూరు, ఏప్రిల్ 12 : మెడికల్ కాలేజీ ఒపెన్ థియేటర్‌లో త్రెజరి అసోసియేషన్ వారు ఈ నెల 13న సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ప్రదర్శించే హరిశ్చంద్ర నాటకంలో ప్రముఖ రంగస్థల నటులు శ్రీ మందడపు వెంకటేశ్వరరావు, శ్రీ ఎమ్. చెంచులు, శ్రీ ప్రభాకర్ నటిస్తున్నారు. అనంతరం విజయవాడ ఎ.వి.జి. ఎల్. వి. వారు 'చికాగో' నాటకం ప్రదర్శిస్తారు. ఆనంద్‌బాబు పాటకచ్చేరి ఉంటుంది.

నెల పండుగ

అనకాపల్లి, ఏప్రిల్ 12 (నవవార్త) : ఏప్రిల్ 13 శనివారం రాత్రి శ్రీ అనకాపల్లి మాకాంబికా అమ్మవారి జాతర అతి వైభవంగా జరుపుటకు సర్వాహాలు పూర్తయినట్లు కార్యనిర్వహణాధికారి శ్రీ కడలి బాబూరావు తెలిపారు. ఆ మరుసారి అమ్మవారికి నేలపండుగ జరుగుతుందని ఆయన తెలిపారు. భక్తులందరూ ఈ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొనవలసిన దిగా ఆయన విజ్ఞప్తి చేశారు. అమ్మవారి పండుగ మొదలు అనగా మార్చి 15 నుండి నేటివరకు సుమారు 5 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని శ్రీ బాబూరావు తెలిపారు.

శ్రీ బాబూరావు అధ్యక్షంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీ బి.ఎల్. నగేష్, శ్రీ పెద్ద, ఇతర సిబ్బంది చక్కని ఏర్పాటు చేశారు.

అయ్యప్పస్వామి జన్మదినవేడుకలు

కనిగిరి, ఏప్రిల్ 12 (నవవార్త) ప్రకాశం జిల్లా కనిగిరి శ్రీ షిర్డి సాయి బాబా దేవాలయములో ఈ నెల 13, 14, 15 తేదిలలో మూడు రోజుల పాటు శ్రీ స్వామి అయ్యప్ప జన్మదిన వేడుకలను జరిపించుటకు దేవస్థానం పాలకవర్గం నిర్ణయించింది.

ఈ సందర్భముగా స్వామివారికి ప్రత్యేక పూజలు, పూలంగి సేవ, గుడి ఉత్సవములు, కర్పూర హారతిలో స్వామి వారి వేడుకలు జరిపించనున్నట్లు ఆలయ ప్రతినిది శ్రీ దరిశి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మూడు రోజుల కార్యక్రమములు భక్తులు అధికసంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.

వేడుకలు జరిపించుకొనుటకు సన్నద్ధమౌతున్న శ్రీ జగన్నాథ అంకాళి శ్వరి

జగన్నాత వేడుకలకు భారీ ఏర్పాట్లు

కనిగిరి, ఏప్రిల్ 12 (నవవార్త) ప్రకాశంజిల్లా కనిగిరిలో వేంచేసివున్న శ్రీ జగన్నాత అంకాళీశ్వరి తిరునాళ్ళ జరుపుటకు చాలా ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వహణ దేవస్థానం పాలకవర్గం అధ్యక్షులు శ్రీ దరిశి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఇందులో భక్తుల ద్వారా సుమారు లక్ష రూపాయలు విరాళములు వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమాలు 5 రోజులపాటు జరుగుతుందని శ్రీ వెంకటేశ్వర్లు తెలిపారు వస్తున్నట్లు, ఈ సందర్భంగా 100 అడుగుల ఎత్తుగల విద్యుత్ ప్రభను ఏర్పాటు చేస్తున్నట్లు, సంగీతార్చనలు, పూల అలంకరణలు, భరతనాట్యములు, డ్రామాలు, వలంటరుల నాటికలు, సంగీత ఇండ్లు, సుడిమాన్యోత్సవములు అత్యంత వైభవంగా జరుపుటకు నిర్ణయం చేశారని తెలిపారు.

'ఖమ్మం' లోరాజకీయ కలకలం

ఖమ్మం నుండి బెంగుళూరుకు

అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

కనిగిరి, ఏప్రిల్ 12 (నవవార్త) ప్రకాశం జిల్లా కనిగిరి శ్రీ షిర్డి సాయి బాబా దేవాలయములో ఈ నెల 13, 14, 15 తేదిలలో మూడు రోజుల పాటు శ్రీ స్వామి అయ్యప్ప జన్మదిన వేడుకలను జరిపించుటకు దేవస్థానం పాలకవర్గం నిర్ణయించింది.

ఈ సందర్భముగా స్వామివారికి ప్రత్యేక పూజలు, పూలంగి సేవ, గుడి ఉత్సవములు, కర్పూర హారతిలో స్వామి వారి వేడుకలు జరిపించనున్నట్లు ఆలయ ప్రతినిది శ్రీ దరిశి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మూడు రోజుల కార్యక్రమములు భక్తులు అధికసంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.

జగన్నాత వేడుకలకు భారీ ఏర్పాట్లు

కనిగిరి, ఏప్రిల్ 12 (నవవార్త) ప్రకాశంజిల్లా కనిగిరిలో వేంచేసివున్న శ్రీ జగన్నాత అంకాళీశ్వరి తిరునాళ్ళ జరుపుటకు చాలా ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఈ సందర్భంగా 100 అడుగుల ఎత్తుగల విద్యుత్ ప్రభను ఏర్పాటు చేస్తున్నట్లు, సంగీతార్చనలు, పూల అలంకరణలు, భరతనాట్యములు, డ్రామాలు, వలంటరుల నాటికలు, సంగీత ఇండ్లు, సుడిమాన్యోత్సవములు అత్యంత వైభవంగా జరుపుటకు నిర్ణయం చేశారని తెలిపారు.

ఇందులో భక్తుల ద్వారా సుమారు లక్ష రూపాయలు విరాళములు వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమాలు 5 రోజులపాటు జరుగుతుంద

డైలీసీరియల్ 36

[గత సంచిక తరువాయి]

యాదగిరిని పరంధామ్‌ని కలపి చేడీలు వేశారు. అపూర్వ దృశ్యం అది ఆ పోస్టలులోని భావిభారత పౌరులందరూ చూశారు ఆ దృశ్యాన్ని. అవితికి కొమ్ముకాస్తున్న ఓ పోలీసు ఇన్‌స్పెక్టరుకు ఓ సాధారణ పోలీసు చేడీలు వెయ్యటం అపూర్వం. ఓ గూండాని, ఏ పోలీసు ఇన్‌స్పెక్టరుని అలా ప్రక్క ప్రక్కనే నడిపించుకు వెళ్లటం మామూలుగా కనిపించే దృశ్యంకాదు.

ఆ ఇద్దర్నీ తీసుకుని నేరుగా ఆఫీసుకు చేరుకున్నాయి జీపులు. వెంటనే పరంధామ్‌ను సస్పెండ్‌చేస్తూ ఆర్డర్సు పాస్ చేశాడు జయంత్ ఆ ఇద్దరినీ జయరాజ్ కస్టడీలో వుంచాడు

అశోక్‌కు సహాయం చేస్తున్న వ్యక్తి పరంధామ్ అని తేలిపోయింది. విషయం తెలిసినందుకు ఆనందం, తన మనిషి ఇతరులతో చేతులు కలిపాడే అన్న బాధ రెండూ కలిగాయి జయంత్‌కు. నిర్దాక్షిణ్యంగా ఆ ఇద్దర్నీ ఇంటరాగేట్ చెయ్యమని, తనూ వస్తానని చెప్పాడు జయంత్.

అప్పుడు గుర్తువచ్చింది అతనికి మళ్లీ, యాదగిరి విషయం ఫోన్‌చేసి చెప్పిన అమ్మాయి.

ఎవరా అమ్మాయి ఎంత సహాయంచేసింది చాలా పెద్ద సమస్య అనుకున్న దాన్ని క్షణాలమీద తేల్చేసింది. అయినా ఎందుకు తననుంచి రహస్యంగా వుండాలనుకుంది. తెలిస్తే అశోక్ మనుషులు ఏమైనా చేస్తారని భయపడిందేమో. ఆ వ్యక్తి మంజూష కాదుగదా అనుకున్నాడు.

ఆ క్షణం అనిపించింది అతనికి ఆమె మంజూషేనేమో అని. యాదగిరి తెలిసింది ఆమెకే అనుకోకుండా ఆమె యాదగిరిని ఆ పోస్టలు దగ్గర చూసి తనకు ఫోన్‌చేసిందా. మళ్లీ అనుమానం జయంత్‌లో. ఆమె అయితే ధైర్యంగా పేరు చెప్పి వుండేది డ్రగ్స్ పట్టించిన వ్యక్తి పేరు చెప్పటానికి జంకుతుందా?

ఏది ఏమైనా ఆమె విషయం కూడ తెలుసుకోవాలి. ఫోన్ అమ్మాయి రహస్యం కనిపెట్టాలి అనుకున్నాడు

ఇంటరాగేషన్ ప్రారంభమైంది. యాదగిరిని ఓ గదిలో, పరంధామ్‌ని మరో గదిలో విడివిడిగా వుంచి ప్రశ్నించటం ప్రారంభించారు.

యాదగిరి గదిలో జయంత్ వుంటే, పరంధామ్ దగ్గర జయరాజ్ వున్నాడు.

పోలీసులు ప్రశ్నించడం అంటే దాని అర్థం పూర్తిగా వేరు. ఆ వ్యక్తి శరీరం హూనమైపోతుంది. పైకి బాగానే వుంటాడు కాని ఎక్కడి ఎముకలు అక్కడ విరిగిపోతాయి ఆ వ్యక్తి దగ్గర నుంచి నిజం చెప్పించిందాకా వదిలిపెట్టరు. చర్మాన్ని ఒలిచెయ్యడం అంటే ఏమిటో ప్రత్యక్షంగా తెలుస్తుంది అక్కడ.

గోళ్లల్లోకి సూదులు గుచ్చడం, మనిషిని పడుకోబెట్టి అరికాళ్లమీద లారీలతో కొట్టడం, మోకాలి ఎముకమీద లారీ నుంచి దాని రెండు వైపులా ఇద్దరు మనుషులు కూర్చుని ఆ లారీని క్రిందికి వైకి దొర్లించటం, వ్రేళ్లమధ్య ముళ్లుపెట్టి నొక్కటం, నాలుక పూర్తిగా బయటకు లాగేసి సిగరెట్లతో కాల్చటం వేళ్ల మీద బూట్లతో తొక్కటం ఇవన్నీ మామూలు.

ఇంత చేసినా నిజం చెప్పని నేరస్తులూ వున్నారు. వారికి వేరే పద్ధతులు వున్నాయి అన్ని రోజులూ తన స్టేషన్‌లో నేరస్తులను శిక్షించటానికి అలవాటుపడిన పరంధామ్ ఆ రోజు శిక్షింపబడుతున్నాడు.

ఎక్కువసేపు ఆ బాధ ఓర్చుకోలేకపోయారు ఆ ఇద్దరు. మెల్లగా మాట్లాడటం ప్రారంభించారు.

* * * * * * *

మంజూష ఊహించినదానికన్నా చాలా పెద్ద సంచలనమే ఎదురైంది. ఆమె అసలు వేషంతోనే ఆటో నడపటంవల్ల నగరం, నగరమే కదిలిపోయింది. సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ అయిపోయింది. ఆమె, ఆమె ఆటో వింతగా చూడసాగారు అందరు.

ఎవరో కాలేజి అమ్మాయి కావాలని సరదాకి అలా ఆటో నడుపుతోంది అనుకున్నారు మొదట. కాని అదికాదు ఆమె నిజంగానే జీవనాధారం కోసం ఆటో నడుపుతోంది లని నమ్మటం కష్టం అయింది జనానికి. కథలు కథలుగా చెప్పుకోసాగారు మంజూష గురించి అందరూ.

దాదాపు అన్ని పత్రికలూ ప్రచురించాయి మంజూష ఫోటో, వివరాలు. నగరంలో ఆటో నడుపుతున్న మొదటి అతివ అంటూ రాశాయి ఆమె గురించి కొన్ని పత్రికలు. ధైర్యంగా ఆమెకు ఆటో అద్దెకిచ్చినందుకు అభినేత్రి గురించి కూడా రాశాయి. అభినేత్రి ఇంటర్వ్యూ కూడ ప్రచురించాయి.

అభినేత్రి కోరుకున్నదీ అదే. మంజూషతో పాటు తనకూ పబ్లిసిటీ వస్తుందని ఊహించింది అదే నిజమైంది.

మంజూష ఇంటికే వచ్చాడు శర్మ. ఆమె తండ్రి తాలూకు డబ్బు మొత్తం సెటిల్ చేసి ఆ చెక్‌ను ఆమె తల్లికి అందించాడు. తనను క్షమించమంటూ మంజూషను పదేపదే వేడుకున్నాడు. అతను పశ్చాత్తాపపడుతున్నాడన్న విషయం గ్రహించింది మంజూష. నవ్వి అతన్ని సాగనంపింది.

అంతటితో శర్మ విషయం మరచిపోయింది ఆమె పూర్తిగా.

తన కారణంగా అభినేత్రికి పబ్లిసిటీ రావటంవల్ల ఆమెకు మరికొన్ని దగ్గరైంది మంజూష. దానితో జయంత్ అప్పగించిన పనిమీద తన దృష్టి లగ్నం చేసింది.

* * * * * * *

అశోక్‌కు సంబంధించిన మొత్తం విషయాలన్నీ చెప్పేశాడు యాదగిరి. అశోక్‌కు పరంధామ్‌కు మధ్య వున్న సంబంధాలు కూడ పూర్తిగా తెలిసిపోయాయి జయంత్‌కు.

యాదగిరి చెప్పిన గుర్తుల ప్రకారం, అందించిన సమాచారం ప్రకారం అశోక్‌కు సంబంధించిన అన్ని అడ్డాల మీద రెయిడ్ చేశాగు పోలీసులు. గోల్కొండ దగ్గర వున్న ఇల్లు, ఎర్రమంజిల్ దగ్గర వున్న ఇల్లు అన్నీ రెయిడ్ చేశారు. దాదాపు రెండు కోట్ల రూపాయల పైగా విలువైన డ్రగ్స్ సీజ్ చేశారు. ఆ సంబంధంగా చాలా మందిని అరెస్ట్ చేశారు. రంగా, మస్తాన్, మరికొందరు ముఖ్యులు మాత్రం దొరకలేదు. అయితే పోలీసులకు అర్థంకాని విషయమల్లా అశోక్ తన సరుకును మొత్తంగా ఎక్కడ దాచి వుంచాడు అన్నది. ఆ విషయం యాదగిరి కూడ చెప్పలేకపోయాడు. అతనికీ తెలియకపోయి వుండవచ్చు అనుకున్నాడు జయంత్.

స్వర్గసౌఖ్య కాంప్లెక్స్‌పైన జయంత్ స్వయంగా రైడ్ చేశాడు. అక్కడ వారికేమీ దొరకలేదు. చిత్రంగా -/ కాంప్లెక్స్‌లో గూర్ఖా తప్ప మరెవ్వరూ లేరు. దాదాపు నిర్మానుష్యంగా వుంది. అయితే అందులో వున్న సౌకర్యాలు చూసి జయంత్‌తోసహా మొత్తం పోలీసు బృందమే ఆశ్చర్యపోయింది.

అశోక్ నగరంలో లేడని ఢిల్లీ వెళ్లాడని తెలిసిపోయింది జయంత్‌కు. దానివల్ల అశోక్ ఇంటిమీద రెయిడ్ చెయ్యలేదు జయంత్. అదీగాక డ్రగ్స్ తన ఇంటిలోనే దాచుకునేంత మూర్ఖుడుగాడు. అతను అన్నది జయంత్ నమ్మకం. అక్కడ పోలీసు కాపలా మాత్రం వుంచాడు.

అశోక్‌మీద వారెంట్ రెడీ అయింది. డ్రగ్స్ స్మగ్లింగ్ పెద్ద ఎత్తున చేస్తున్నాడని, వెంటనే ఎక్కడ వున్నా కస్టడీలోకి తీసుకోవాలని వారెంట్ ఇష్యూ చేశారు.

అతను ఏ మార్గంలో నగరంలోకి అడుగు పెట్టినా వెంటనే అరెస్ట్ చెయ్యాలని పలపన్ని కూర్చున్నాడు జయంత్. ఏ క్షణం అతను ఢిల్లీ నుంచి వస్తాడా అని ఎదురుచూస్తున్నాడు.

* * * * * *

చాలాసేపటివరకు మౌనంగా తాగుతుండిపోయారు పాండే, యోగీంద్ర. ఆ ఇద్దర్నీ గమనిస్తూ తన ఆలోచనల్లో తానుండిపోయాడు అశోక్.

చాలా నిశ్శబ్దంగా, ప్రశాంతంగా వుంది వాతావరణం. అంత ప్రశాంత వాతావరణంలో కూర్చుని మహాప్రళయం సృష్టించటానికి పథకం తయారు చేస్తున్నారు వాళ్లు.

"'ఏం అశోక్. ఏం ఆలోచిస్తున్నావు" అడిగాడు యోగీంద్ర నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ.

"ఏంలేదు. మన విషయమే"

"అశోక్ ఈ పని చెయ్యటానికి నువ్వే సమర్థుడవని, చేస్తావని నమ్మకంతో పిలిపించాం" నవ్వుతూ చెప్పాడు దేశ్‌ముఖ్ పాండే.

అంత తాగినా అతను ఏమాత్రం తూలటం లేదని, కనీసం తడబడటం కూడ లేదని గమనించాడు అశోక్.

"మీ నమ్మకం వృథాకాదు" నిశ్చయంగా అన్నాడు అశోక్. మాంసం అమ్మటానికి సిద్ధపడిం తరువాత జంతువు చస్తుందన్న జాలి వుండకూడదు అనుకుంటూ.

"కాని అనుకున్నది అనుకున్నట్లు జరగాలి. ఏమాత్రం తేడా రాకూడదు"

"నా పనులన్నీ అలాగే వుంటాయి. అలా కాకపోతే ఈ రోజు ఇంతవాడిని అయేవాడినా. మీరు పిలిచేవారా" వ్యంగ్యంగా అన్నాడు.

"అదే మాక్కావాలి"

ఓరగా చూశాడు అశోక్ ఆ ఇద్దరి వంకా.

"మీ సిటీలో రెండు మతాలవాళ్లు ఎక్కువగా వుండేది పాతబస్తీలోనే కదా" అడిగాడు పాండే అసలు విషయానికి వస్తూ.

"అవును"

"అదే మనకు అనువైన స్థలం కూడ. నువ్వు మీ నగరంలో అడుగుపెట్టిన మరుక్షణం మన ఆపరేషన్ స్టార్ట్ కావాలి. రాత్రికి రాత్రి నీ మనుషులు పాత బస్తీమీద విరుచుకుపడాలి. ఎవరు ఏ మతం అని చూడకండి. దొరికినవాళ్లని దొరికినట్లు నిర్దాక్షిణ్యంగా నరికెయ్యండి. పిల్లలా, పెద్దలా అన్న జాలి ఏమాత్రం అక్కరలేదు. రక్తం వరదలు కావాలి. ఆ బస్తీ మొత్తం బీభత్సంతో నిండిపోవాలి" మెల్లగా స్థిరంగా చెబుతున్నాడు పాండే.

మౌనంగా వింటున్నాడు అశోక్. అది తనకు సంబంధించిన విషయం కానట్లు తాపీగా విస్కీ తాగుతున్నాడు యోగీంద్ర.

"ఈ మతం వారిని ఆ మతం మీద, ఆ మతంవాళ్లని ఈ మతంమీద రెచ్చగొట్టండి. జనం భయంతో తలుపులు మూసుకున్నా వదలిపెట్టకండి. ఇళ్లలోకి దూరి నానాబీభత్సం చేయండి. ఆ రాత్రి మీ నగరానికి రాష్ట్రానికి కూడ కాళరాత్రి కావాలి. రాముడిని కొలిచే వారిని చంపుతున్నపుడు రహీమ్‌ను గురించి అరవండి. రహీమ్‌ను పూజించేవారిని చంపుతున్నప్పుడు రాముడ్ని పొగడండి. దానితో రెండు మతాల మధ్య అగ్గి రాజుకుంటుంది. మీరెంత బీభత్సం సృష్టించాలంటే జనం వీధుల్లోకి రావటానికి కూడ భయపడాలి. రాత్రయితే ఇంట్లో వున్నా ఒణికిపోవాలి. చివరికి ఆ బస్తీ భయంతో నిర్మానుష్యం కావాలి" అర్థమయిందా అన్నట్లు చూశాడు అశోక్ వంక పాండే.

"సరిగ్గా అప్పుడు నేను రాజీనామా చేస్తాను. మతకల్లోలాల వల్ల నా మనసు కరగిపోయిందని, ఆ దారుణాలు చూడలేక పోయానని ఏడుస్తూ స్టేట్‌మెంట్లు ఇస్తాను. ప్రజల్ని రక్షించలేకపోయిన ప్రభుత్వం వెంటనే రాజీనామా చెయ్యాలని ఉరేగింపులు తీస్తాను. నిరాహారదీక్ష చేస్తాను" నవ్వుతూ చెప్పాడు యోగీంద్ర.

"మీ ముఖ్యమంత్రి రాజీనామా చేశాడా సరే. లేదా లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందన్న కారణంతో ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తాం" మెల్లగా చెప్పాడు పాండే.

"ప్రభుత్వం బర్తరఫ్ అయితే మళ్లీ ఎన్నికలు వస్తాయి గదా. మీరే గెలుస్తారని ఏమిటి నమ్మకం" అడిగాడు అశోక్.

"అది తరువాత విషయం అశోక్. ముందు అవతలి పార్టీవారి ప్రభుత్వం పడిపోతుంది. అదీ కాక ఈ క్షణం నుంచే ఆ పార్టీవారిని తన వైపు తిప్పుకోవటానికి అన్ని ప్రయత్నాలు చేస్తాడు యోగీంద్ర. ఆ విధంగా ఎన్నికలు లేకుండానే యోగీంద్ర ముఖ్యమంత్రి కావచ్చు. అలాకాక ఎన్నికలే వచ్చినా మనమే గెలుస్తాం. నీలాంటి వాడి సహాయము, మతఘర్షణల్ని వారు అరికట్టలేక పోయారన్న ప్రచారము చాలుగదా" నవ్వుతూ చెప్పాడు దేశ్‌ముఖ్ పాండే. (ఇంకావుంది)

గ్రామాల్లో నీటికొరతకునివారణచర్యలు

(నిమ్మరాజు చలపతిరావు)

గుంటూరు, ఏప్రిల్ 12 (నవవార్త): ప్రస్తుత వేసవికాలంలో గుంటూరుజిల్లా పరిషత్ పరిధిలోని గ్రామాల్లో త్రాగునీటి కొరత ఎదుర్కొనేందుకు యుద్ధ ప్రాతిపదికపై పలు పనులు చేపట్టేందుకు పంచాయతీరాజ్ ఇంజనీర్‌శాఖ రు. 90లక్షలతో ఒక కార్యాచరణ పథకాన్ని రూపొందించింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి తెల్లాయి. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ రాయపాటి శ్రీనివాస్ కృషి మేరకు ఇప్పటికే ముఖ్యమంత్రి త్రాగునీటి కొరత నివారణకు ఈ జిల్లాకు రు. 50లక్షలు ప్రకటించారు. మిగిలిన నిధులు కూడా తెప్పించేందుకు డా. శ్రీనివాస్ కృషి చేస్తున్నారు.

జిల్లాలో 728 ప్రధాన గ్రామాలు, 962 శివారు గ్రామాలున్నాయి. 1985 ఏప్రిల్‌లో ఇంజనీర్‌లు సర్వే చేసి 383 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. ఈ గ్రామాలలో త్రాగునీటికి రక్షిత మంచినీటి పథకాలు, బోర్‌వెల్స్, బావులు లాంటి ఎలాంటి సౌకర్యాలులేవు. అయితే 1990 ఏప్రిల్‌నాటికి 253 గ్రామాల్లో మంచినీటి సరఫరా పనులు, 1996 ఏప్రిల్ ఒకటో తేదీ నాటికి 30 గ్రామాలు పూర్తి చేశారు. ప్రస్తుతం ఇంకా 100 గ్రామాలలో త్రాగునీటి సమస్య పరిష్కరించవలసి ఉంది.

కార్యాచరణ పథకం

గుంటూరు, తెనాలి, నర్సరావుపేట డివిజన్‌లలో ప్రస్తుత వేసవి కాలంలో ఏ విధంగానైనా (కాల్వలు కట్టి వేయటం, పూడిపోవటం) 175 గ్రామాల్లో త్రాగునీటి కొరత ఏర్పడగలదని భావించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయుటలో డివిజనల్ ఇంజనీర్లు శ్రీ సోమనాధశాస్త్రి, శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ వి.ఎస్. రాజు తల మునకలై ఉన్నారు

ఈ మూడు డివిజన్‌లలో 407 గ్రామాల్లో 729 బోర్‌వెల్స్ త్రవ్వుటకు రు. 55.80 లక్షలు, 75 గ్రామాల్లో, 75 బోర్‌వెల్స్ మరమ్మత్తులకు రు. 5.10లక్షలు, 19 గ్రామాల్లో 20 చేదుడు బావులు త్రవ్వేందుకు 10లక్షలు, 32 గ్రామాల్లో 32 బావులలో పూడికలు తీసి రిపేర్లు చేయుటకు రు. 5 35 లక్షలు, 52 గ్రామాల్లో టాంకర్స్ ద్వారా త్రాగునీటి సరఫరాకు రు 10.80 లక్షలు ఖర్చు చేసేందుకు కార్యాచరణ పథకంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

గుంటూరు డివిజన్‌కు రు. 49.50 లక్షలు, తెనాలి డివిజన్‌కు 14.05 లక్షలు, నర్సరావుపేట డివిజన్‌కు రు 23 50లక్షలు కేటాయించాలని ఆ ప్రతిపాదనలలో కోరారు.

చాలీచాలని నిధులు

ప్రతి సంవత్సరం కనీసావసర పథకం (రాష్ట్రం) క్రింద రు. 124లక్షలు, త్వరితగతిన గ్రామీణ నీటిసరఫరా (కేంద్ర ప్రభుత్వం) క్రింద రు 101 లక్షలు మొత్తం రు. 225 లక్షలు మాత్రమే విడుదల అవుతున్నాయి.

దశలవారీగా మిగిలిన 100 గ్రామాల్లో మంచినీటి కొరత నివారణకు తీసుకోవలసిన గ్రామాల్లో పూర్తి చేయుటకు అగ్రిమెంటేషన్, గొట్టపు బావుల విస్తరణ మొదలగు పనులు పూర్తికి ఈ సొమ్ము సరిపోవులేదు. ఈ పద్దు క్రింద ఉన్న పనులు త్వరితగతిన పూర్తికి కనీసం తక్షణం రు. 1525 లక్షలు కావలసి ఉంది.

కనీసావసర పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం నుండి 1990-91లో విడుదలైన రు. 144 లక్షలకుగాను, ఏప్రిల్ 1991 నాటికి ఈ పద్దులో లోటు క్రింద 97.95 లక్షలకు చేరుకుంది రు. 690.46లక్షల ఖర్చుతో 219 పనులు చేపట్టవలసి ఉండగా, 84 పనులు పూర్తి చేశారు. మిగిలిన 135 పనులు వివిధ స్థాయిలలో ఉన్నాయి.

త్వరితగతిన గ్రామీణ నీటి సరఫరా పథకం క్రింద 1990-91లో కేంద్ర ప్రభుత్వం నుండి రు. 81లక్షలు విడుదల కాగా, 144 33 లక్షలు ఖర్చు అయింది. మొత్తం 932.95 లక్షల ఖర్చుతో 182పనులు చేపట్టవలసి ఉండగా, 35 పనులు పూర్తి చేశారు. 147 పనులు వివిధ స్థాయిలలో ఉన్నాయి.

గొట్టపుబావులు

ఈ పద్దు క్రింద 1990-91 వార్షిక నిర్వహణ కొరకు రు. 19.75 లక్షలు విడుదల కాగా, రు 39.69 లక్షలు ఖర్చు అయింది. జిల్లాలో మొత్తం 5836 గొట్టపుబావులుండగా, ప్రస్తుతం 5716 మాత్రమే పని చేస్తున్నాయి. 44 మంది సిబ్బంది పని చేస్తున్నారు.

పరిష్కారానికి వ్యూహం

జిల్లాలో ఇంకా సమస్యాత్మక గ్రామాలుగా ఉన్న 100 గ్రామాల్లో త్రాగు నీటి సమస్య పరిష్కారానికి రు. 8కోట్ల 60లక్షలు కావలసి ఉంది. 1994లోపు జిల్లా వ్యాపితంగా నీటి కొరత నివారించటానికి ఇంజనీర్లు ఒక పథకం సిద్ధం చేశారు.

1991-92లో 260లక్షలతో 30 గ్రామాలు, 1992-93లో 270 లక్షలతో 30 గ్రామాలు, 1993-94లో 330 లక్షలతో 40 గ్రామాల్లో త్రాగు నీటి కొరత నివారించటానికి రంగం సిద్ధమైంది. అయితే నిధుల కొరతవలన కార్యరూపం దాల్చులేదు.

రేషన్ కార్డుల పునరుద్ధరణ

బొబ్బిలి, ఏప్రిల్ 12 (నవవార్త) .విజయనగరం జిల్లాలో పనుపుపచ్చ కార్డులుగా మార్చబడిన రేషన్‌కార్డులు ఆరుపచ్చ కార్డులుగా పునరుద్ధరణ జరిగిందని, సమస్యలున్నవారు ఎం.ఆర్ ఒ లేక ఆర్ డి.ఒ.ల వల్ల పరిష్కారం పొందాలని విజయనగరం జాయింట్ కలెక్టర్ శ్రీ పి సాంబశివరావు తెలిపారు.

ఊపు అందుకున్న రాజకీయపార్టీల ప్రచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 : ఎన్నికల కమిషన్ లోక్‌సభ, శాసనసభ ఎన్నికల తేదీలను నేడే ప్రకటించనున్నది. ఈ తరుణంలో రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశాయి.

ఉత్తరప్రదేశ్, హర్యానా, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో, కేంద్రపాలిత పాండిచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. అస్సాం, పంజాబ్‌లలో కూడా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు జరపాలని కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌కు సిఫార్సు చేసింది. రాష్ట్రపతిపాలన క్రిందవున్న మూడవ రాష్ట్రం జమ్ము, కాశ్మీర్ గురించి ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికల తేదీని ప్రధాన ఎన్నికల కమిషనర్ నిర్ణయిస్తారు ఆ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతోపాటే జరుగుతాయని భావిస్తున్నారు.

ఇదిలావుండగా రాజకీయ పార్టీలు తమ ప్రచార కార్యక్రమాన్ని ఇంకా ముమ్మరం చేశారు. అభ్యర్థుల జాబితాలకు, ఎన్నికల ప్రణాళికలకు తుది మెరుగులు దిద్దుతున్నారు

పశ్చిమ బెంగాల్ వామపక్ష సంఘటన ఇప్పటికే తమ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది ఉత్తరప్రదేశ్, దక్షిణాది రాష్ట్రాల్లో బి. జె. పి. తన అభ్యర్థుల జాబితాను ఖరారు చేసింది కాంగ్రెస్ (ఐ) కొన్ని పేర్లను ఖరారు చేసినప్పటికి అది ఇంకా తుది జాబితా ప్రకటించాల్సివుంది

ఇప్పటి వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), పశ్చిమబెంగాల్ వామపక్ష సంఘటనలో దాని మిత్రపక్షాలైన ఫార్వర్డ్ బ్లాక్‌లు మాత్రమే తమ ఎన్నికల ప్రణాళికలను విడుదల చేశాయి

ఇదిలావుండగా ఉత్తర్‌ప్రదేశ్, బీహార్‌లలో జనతాదళ్, జనతాదళ్ (ఎస్)ల మధ్య ఎన్నికల పొత్తు కుదిరే అవకాశాలు కనుమరుగయ్యాయి జనతాదళ్-జనతాదళ్ (ఎస్)ల మధ్య వైరంవల్ల ఓట్లు చీలిపోయి కాంగ్రెస్ (ఐ), బి జె పి లు లాభం పొందుతామనే భావం ఉన్నప్పటికి ములాయమ్‌సింగ్ యాదవ్‌తో పొత్తు కుదరకపోవటమన్నా ఇచ్చింది లేదని జనతాదళ్ నాయకులు విశ్వసిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

ఈ రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరే ప్రసక్తి లేదని బీహార్ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ అన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయమ్ సింగ్ దేనిమీద ఆధారపడి పొత్తు కుదిరే అవకాశము ఉందంటున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

తమిళనాడు, పాండిచ్చేరిలలో ఎ ఐ ఎ డి. ఎమ్. కె కాంగ్రెస్ (ఐ) పార్టీలు సీట్ల సర్దుబాటును సంబంధించిన ఒప్పందం కుదుర్చుకున్నారు.

సీట్ల సర్దుబాటుకు సంబంధించి డి. ఎమ్. కె. జనతాదళ్, రెండు కమ్యూనిస్టు పార్టీలు, ఎ. ఐ. ఎ డి. ఎమ్. కె. (తిరువుక్కరసు) పార్టీలతో ఒప్పందం కుదుర్చుకోవాల్సివుంది. 234 సభ్యులు గల తమిళనాడు అసెంబ్లీలో 175 సీట్ల కోసం అభ్యర్థులను నిలబెడుతున్నట్లు డి. ఎమ్. కె ప్రకటించింది

ప్రార్థనాస్థలాలుప్రచారానికివాడరాదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 : ఎన్నికలలో ఓట్లు పొందే నిమిత్తం ప్రజలలో కులమత భావాలను రేకెత్తించటం, మసీదులను, దేవాలయాలను ఇతర ప్రార్థనా స్థలాలను ఎన్నికల ప్రచార సాధనాలుగా ఉపయోగించటం వంటి అంశాలపై నేటి నుండి నిషేదం అమల్లోకి వచ్చింది. ఎన్నికలకు సంబంధించిన ప్రకటన లాంఛన పూర్వకంగా వెలువడటంతో రాజకీయ పక్షాలు, అభ్యర్థులు ఆచరించవలసిన నియమావళి అమల్లోకి వచ్చింది.

ఈ నియమావళి ప్రకారం వివిధ మతాల మధ్య, కులాల మధ్య, భాషావాదుల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టే కార్యకలాపాలలో రాజకీయ పక్షాలు, అభ్యర్థులు పాలుపంచుకోరాదు ఎన్నికల సంఘం వర్గాలు ఈ విషయం తెలిపాయి.

ఆయా రాజకీయ పార్టీలు, వ్యక్తుల విధానాలను, కార్యక్రమాలను మాత్రమే విమర్శించేందుకు ఎన్నికల సంఘం నియమావళి అనుమతిస్తుంది. అభ్యర్థుల వ్యక్తిగత జీవితాన్ని విమర్శించాలేదు ఇతర పార్టీలను, పార్టీ కార్యకర్తల కార్యక్రమాలను వక్రీకరించరాదు

అదికారంలో వున్న పార్టీలు అనుసరించవలసిన నియమావళి, ఈ నెల 2న అమల్లోకి వచ్చింది అదే రోజు నుండి మంత్రులు విచేచనా రహితంగా నిదులు సమకూర్చటంపై నిషేధం కూడా అమల్లోకి వచ్చింది.

ఎన్నికల సందర్భంగా వివిధమైన అవకతవకలకు పాల్పడరాదని కూడా నియమావళి వివిధ పార్టీలను, అభ్యర్థులను హెచ్చరిస్తోంది ఓటర్లకు దనాన్ని ఎరచూపటం, బెదిరించటం, పరరూపధారణ ఎన్నికల చట్టం ప్రకారం నేరం పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయరాదు. ఓటర్లను పోలింగ్ బూత్‌ల వద్దకు చేరవేయటం వంటి కార్యక్రమాలను రాజకీయ పార్టీలు చేపట్టరాదు.

పెరిగిన పొగాకు ఎగుమతులు

గుంటూరు, ఏప్రిల్ 12 (నవవార్త) : ప్రస్తుత సీజన్‌లో విదేశాలకు పొగాకును ఎగుమతులలో గణనీయమైన ప్రగతి సాధించమని, ఈ సంవత్సరం 263 కోట్ల రూపాయల మేరకు పొగాకును ఎగుమతిచేసి గత ఏడాదికన్న రు. 91 కోట్ల మేరకు వ్యాపారాన్ని పెంచినట్లు టుబాకోబోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ రెడ్డియ్య చెప్పారు

మనదేశం నుండి రష్యా, ఇంగ్లాండ్, నేపాల్, బెల్జియం, ఫ్రాన్స్ దేశాలకు పొగాకు ఎగుమతిచేస్తామన్నారు. నేటివరకు వివిధ వేలం కేంద్రాలనుండి రైతులు 60 మె.కిలోల పొగాకు విక్రయించారన్నారు గత ఏడాది రాష్ట్రంలో సగటు దర కిలో రు 14-69 లదంగా ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో రు 29.30 లభించిందన్నారు.

రిటర్న్స్ దాఖలు చేయవలసిన బాధ్యత అస్సెస్సీలదే

సకాలంలో సక్రమంగా పూర్తి వివరాలు నిర్ధారణతో కూడిన రిటర్న్ దాఖలు చేయవలసిన బాధ్యత అస్సెస్సీలపైనే ఉన్నదని, ఈ విషయంలో ఎట్టి బాధ్యతా రాహిత్యం గావించినా దానికి వారే బాధ్యులని, దీనిపై వచ్చే దుష్ఫలితాలను వారే అనుభవించవలసి ఉంటుందని, ఇన్‌కంటాక్స్ డిప్యూటీ కమీషనర్ శ్రీ పై రవీంద్రనాథ్ సున్నితంగా హెచ్చరించారు.

స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఒక సభలో ఆయన ప్రసంగించారు. చాంబర్ అధ్యక్షులు శ్రీ ఆత్మూరి (ఎర) ఆంజనేయులు అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ కోట రామచంద్రరావు స్వాగతం పలికారు.

శ్రీ రవీంద్రనాథ్ ప్రసంగిస్తూ, గిఫ్ట్ టాక్స్ విషయంలో పాత పద్ధతినే పాటించవలసి ఉన్నదని, ఈ విషయంలో ప్రభుత్వం ఎంతో రాయితీ కల్పించిందన్నారు.

అధ్యక్షులు శ్రీ ఆంజనేయులు ప్రసంగిస్తూ ఇన్‌టాంక్స్ చట్టంతోపాటు వాణిజ్య, కార్మిక శాఖ తూనిక కొలతల చట్టాలు వ్యాపారులను ఎన్నో ఇబ్బందిపాలుచేస్తున్నాయని ఆవేదనతో అన్నారు టాక్స్ గుంజటమేగాని, ఆపద సమయంలో వ్యాపారులను ఆదుకోవాలన్న ధ్యాస ప్రభుత్వాలకు లేదన్నారు. ఏదైన స్వల్ప లోపాలున్నచో అధికారులు సరిదిద్దాలి కాని వారిని వేధించరాదన్నారు

సభలో చాంబర్ కార్యదర్శి శ్రీ వింత కృష్ణారావు, సాంఘిక సేవా కార్యకర్త శ్రీ గుడివాడ వుల్లారావు ప్రసంగించారు.

జీవహింస కూడదు

బొబ్బిలి, ఏప్రిల్ 12 (నవవార్త) విజయనగరం జిల్లా కలెక్టరు అడిలోరియంలో జరిగిన జంతు సంక్షేమ మండలి జిల్లాశాఖ సమావేశంలో జంతువులను చంపడం, హింసించడం చాలా హీనమైన పనులని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ జీవరక్షా సమితి కార్యదర్శి శ్రీ పీలాము కృష్ణ, శ్రీ పి ఎల్ ఎన్ రాజు, జాయింట్ కలెక్టర్ శ్రీ డి. సాంబశివరావు, పి డి కామేశ్వరరావు, డి జగన్నాథరావు, జిల్లా కలెక్టరు శ్రీ టి రాజ విధి విషయాలు వివరించారు

గైరుహాజరు టీచర్లకు మెమో

ఏలూరు, ఏప్రిల్ 12 (నవవార్త) ఏలూరు మున్సిపల్ పాఠశాలలను ఇన్‌చార్జి కమీషనర్ శ్రీ వి వి చలపతిరావు ఆకస్మికంగా తనిఖీ చేయగా, కొందరు టీచర్లు గైర్‌హాజరు అయిన విషయం బయటపడింది.

ఐదు స్కూళ్లలో ఎక్కొక్క టీచరు విదులకు గైరుహాజరుకాగా, మరికొన్ని స్కూళ్లలో హెడ్‌మాస్టర్లు ఆలస్యంగా వచ్చారు మరొక స్కూలులో ఏ మహిళా టీచరు పర్మినెంట్ అప్పెంట్

ఈ స్కూలులో ఇద్దరు టీచర్లు వుంటే, విద్యార్థి ఒక్కడే వున్నాడు.

ఈ విధిత పరిస్థితులను చూసి విస్తుపోయిన కమీషనర్ మొ

ఓరుగల్లునివి యొనరించిన నరవర యుప్రియము తన మనంబున కను దా
నొరులకు నవి సేయుకునికి నీరాయణము నరము ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
స్థాపకులు : 1938-1972

ఎ.జి.పి వాలకం!

ఇటీవలి వరకు అస్సాంను పాలించిన అస్సాం గణపరిషత్ అధికారం కోల్పోయిన వెంటనే నిట్టనిలువునా చీలిపోవడం ఆశ్చర్యం కలిగించే పరిణామం కాదు. ఈ చీలిక ఏనాడో సంభవించి ఉండవలసింది. ఎడమొగం పెడమొగంగానైనా ఇరువర్గాలను కలిపి ఉంచిన ఘనత అధికారానికే చెందుతుంది.

కొదమసింహాల వంటి యువనాయకులు ప్రఫుల్లకుమార్ మహంతా, భృగుకుమార్ ఫుకాన్‌ల సారథ్యంలో కలకాలం కలిసి వర్ధిల్లుతుందనుకున్న అస్సాం గణపరిషత్ ఇంత తొందరలోనే ముక్కిపోయి ముక్కలుకావడం అత్యంత బాధాకరమైన అంశం.

అస్సాం గణపరిషత్ ఆషామాషీగా అవతరించిన పార్టీ కాదు. గాలికి కొట్టుకువచ్చి నీటికి పుట్టుకొచ్చిన అమాంబావతు పార్టీ కాదు. దాని అవతరణ వెనుక ఘనమైన పోరాట చరిత్ర ఉంది. అఖిల అస్సాం విద్యార్థి సంఘం పతాకం కింద రాష్ట్ర ప్రజలందరినీ సంఘటితపరచి, కేంద్రం పెత్తనం మీద, "విదేశీయుల" సమస్య మీద హింసాయుత తిరుగుబాటును వెల్లువెత్తించి ఆ ఉద్యమం నిప్పుల వాగులో నుంచి ఉద్భవించింది అస్సాం గణపరిషత్. రాజీవ్‌గాంధీ ప్రభుత్వంతో అస్సాం ఒప్పందాన్ని కుదుర్చుకొని అసెంబ్లీ ఎన్నికలలో అఖండ విజయం సాధించింది. అతి పిన్నవయస్కుల సారథ్యంలో అధికారపరమపదాన్ని అందుకొని ప్రపంచ రాజకీయ చరిత్రలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. అయితే అధికారానికి చేరుకోవడానికి పూర్వం అదెంతటి ఘనచరిత్రను సృష్టించిందో అధికారంలోకి అడుగుపెట్టినప్పటి నుంచీ అంతటి వక్రగతులు పట్టింది. అవకాశవాద, పదవీ రాజకీయ కుమ్మ లక్షణాలతో వికృతావికృతంగా తయారైన కొన్ని జాతీయ పార్టీల మాదిరిగా అస్సాం గణపరిషత్ కూడా అనతికాలంలో భ్రష్టుపట్టిపోవడం బాధాకరమే. పోరాటం నడిపిన పార్టీని అధికార భోగభాగ్యాలు ఉక్కిరి బిక్కిరి చేసి ఆపాదమస్తకం మలినపరుస్తాయని కాంగ్రెస్ పార్టీ విషయంలోనే కాదు గణపరిషత్ విషయంలోనూ రుజువయింది.

మాజీ ముఖ్యమంత్రి మహంతా మాజీ హోమ్‌మంత్రి భృగుకుమార్‌ల మధ్య వ్యక్తిగత విభేదాలే ఆ పార్టీ చీలికకు దారితీశాయి. అంతేగాని ఏ సిద్ధాంత వైరుధ్యమో తలఎత్తి పార్టీ చీలిపోలేదు. ఈ అగ్రనాయకులిద్దరూ పదవులలో ఉన్నప్పుడే పరస్పరం తీవ్ర అరోపణలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి మీద హోం మంత్రి సకల ఆరోపణాస్త్రాలూ సంధించారు. మహంతాపై అవినీతి కుంభకోణాల బురద బాగానే చిమ్మింది.

రాజీవ్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న అస్సాం ఒప్పందం ఆచరణలో ప్రతిఫలించలేదు. "విదేశీయుల"ను గుర్తుపట్టి బయటకు పంపించడంలో ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోయింది. ఈలోగా రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలు గణపరిషత్ పాలనపై తిరుగుబాటు ప్రకటించాయి. బోడోల ఆందోళన, ప్రత్యేక రాష్ట్రోద్యమాలు బయలుదేరాయి. అస్సామీల పాలనపై అస్సామీయేతర తెగలు ధ్వజమెత్తాయి. వీటన్నిటికీ మించి 'ఉల్ఫా' వేర్పాటువాద హింసాయుత ఆందోళన అస్సాం గణపరిషత్‌ను ఇరకాటంలో పడవేసింది. ఆస్సాంను ప్రత్యేక దేశంగా ప్రకటించుకోవాలనే లక్ష్యంతో రూపుదిద్దుకున్న "ఉల్ఫా"కు దాని హింసాయుత ఆందోళనకు అస్సాం గణపరిషత్ నేతల అండదండలున్నాయనే ఆరోపణ బాహాటంగానే వినవచ్చింది. స్వయంగా హోమ్‌మంత్రి భృగుకుమార్‌కు 'ఉల్ఫా' ఉద్యమంతో ప్రమేయమున్నదని వినవచ్చింది. ఇది అస్సాం గణపరిషత్‌ను అది భాగస్వామిగా ఉన్న కేంద్రంలోని అప్పటి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని కూడా ఇరకాటంలో పడవేసింది. ఉల్ఫాను అదుపులోకి తేకపోతే రాష్ట్రపతి పాలన విధించక తప్పదని నేషనల్ ఫ్రంట్ పాలకులు ఎ.జి.పి. ప్రభుత్వాన్ని హెచ్చరించి వదిలేశారు. చంద్రశేఖర్ ప్రభుత్వం అవతరించిన మరుక్షణమే ఆ పని కానిచ్చివేసింది.

ఎ.జి.పి. అధికారం కోల్పోయిన క్షణం నుంచి అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవలసిందని మహంతాపై పార్టీలో ఒక వర్గం నుంచి ఒత్తిడి పెరిగింది. మహంతా మర్యాదగా తప్పుకొని నాయకత్వాన్ని ఇంకొకరికి అప్పగించి ఉంటే బాగుండేది. తన మీద చేసిన ఆరోపణలను ఉపసంహరించుకుంటే నాయకత్వం నుంచి తప్పుకుంటానంటూ అసమర్థుడి రాజీపథకాన్నొక దానిని ప్రతిపాదించి ఆయన తాడును తెగేదాకా లాగారు. ఎ.జి.పి.లో చీలిక నేషనల్ ఫ్రంట్‌కు గొంతులో వచ్చి వెలక్కాయ వంటి పరిణామం. చీలిన రెండువర్గాలలో ఎవరిని కలుపుకోవాలి ఎవరిని దూరం చేయాలో తేల్చుకోవడం దానికంత తేలికైన పని కాబోదు. ఫ్రంట్ ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా చేసిన దినేశ్ గోస్వామి భృగుకుమార్ వర్గంలో ఉన్నారు. నేషనల్ ఫ్రంట్ ప్రాథమికంగా మహంతా వర్గంతో సాన్నిహిత్యాన్ని ప్రదర్శించింది. గోస్వామి ఒత్తిడి ఫలిస్తే ఫ్రంట్ మహంతాను వదిలేసి భృగుకుమార్ వర్గాన్ని చేరదీయవచ్చు.

ఏమైనప్పటికీ గణపరిషత్ చీలిక అస్సాంలో కాంగ్రెస్‌కు మేలు చేసి కాంగ్రెసేతర పక్షాలకు కీడు కలిగించే పరిణామం.

కాలేజిసర్వీస్‌కమిషన్ పునర్‌వ్యవస్థీకరణ

కాలేజీ సర్వీసుకమిషన్‌అనేది తెలుగుదేశం పాలనా కాలంలో రాష్ట్రంలో ఏర్పాటైనట్టి మరొక నూతన వ్యవస్థ ప్రయివేట్ యాజమాన్యాల నిర్వహణలోని డిగ్రీ మరియు జూనియర్ కళాశాల అధ్యాపక సిబ్బంది నియామకంలో ప్రభుత్వం జోక్యం చేసుకుంటూ ఈ నూతన వ్యవస్థకు శ్రీకారం చుట్టినది. అంతకు ముందు వరకు గూడ ఈ నియామకాలలో పూర్తిగా యాజమాన్యానికే హక్కు ఉండేది. ఇక్కడ కూడా ప్రభుత్వానికి ప్రమేయం ఉన్నప్పటికి అది కేవలం నామమాత్రమైనట్టిదే

ప్రయివేట్ విద్యా సంస్థలలో అధ్యాపక సిబ్బందిని ఐదుగురు సభ్యులు గల సెలక్షన్ కమిటీ ఎంపిక చేసేది. ఈ కమిటీలో కళాశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్‌తో పాటు ఇరువురు విశ్వ విద్యాలయాల ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధిగా జిల్లా విద్యాశాఖాధికారి సభ్యులుగా ఉండేవారు. ఈ కమిటీలో జిల్లా విద్యాశాఖాధికారి ప్రమేయం పూర్తిగా సాంకేతిక పరమైనట్టిదే. అధ్యాపకులను ఎంపిక చేసే సందర్భంలో, ప్రభుత్వం నిర్దేశించినట్టి నిబంధనల ప్రకారం వివిధ కేటగిరీలకు సంబంధించినట్టి రిజర్వేషన్ సక్రమంగా అమలు జరుగునట్లు చూడటమే జిల్లా విద్యాశాఖాధికారి బాధ్యత. తగిన అర్హతలు గల అభ్యర్థులు ఎన్నికగునట్లు చూడటమే విశ్వ విద్యాలయాల ప్రతినిధులు చేసే పని అనగా రిజర్వేషన్‌లను అతిక్రమించకుండా కనిన విద్యార్హతలు గలవారిని పాలక వర్గాలు ఎంపిక చేసుకొనునట్లు చూడటమే ప్రభుత్వ మరియు యూనివర్శిటీ ప్రతినిధుల బాధ్యతలు. అంతకు మించి అక్కడ వారి ప్రమేయం ఏమి ఉండదు. అనగా పాలకవర్గాలు, నిబంధనలకు లోబడి, ఇష్టపడిన వారిని ఇతర సభ్యులందరు దాదాపు ఆమోదించటం జరుగుతుంది.

అప్పటికి అమలులో నున్న ఈ విధానాన్ని తెలుగుదేశం ప్రభుత్వం వ్యతిరేకించినది. ప్రతిభతో ప్రమేయం లేకుండా, అనేక ఇతరమైన కోణాలవల్ల, నామమాత్రపు సెలక్షన్ కమిటీల ద్వారా అభ్యర్థులు ఎంపిక అవుతున్నట్లు ప్రభుత్వం భావించినది. ఆ సంస్థలు పూర్తిగా ప్రయివేటు యాజమాన్యంలోనివే అయినప్పటికీ, సిబ్బంది జీతభత్యాల నిమిత్తం ప్రభుత్వం నూటికి నూరు శాతం గ్రాంటును విడుదల చేస్తున్నది. అంతేకాక ఆ సిబ్బందికి, ప్రభుత్వోద్యోగులతో సమానంగా ఉదార పెన్షన్ పథకాన్ని కూడా అమలు జరుపుతున్నది. ఈ స్థితిలో ప్రయివేట్ యాజమాన్యాలు నిర్వహిస్తున్న సెలక్షన్ విధానాన్ని చూస్తూ ఊరుకుండవలసిందేనా అన్న ప్రశ్న తలెత్తినది. ఈ సెలక్షన్‌ల సందర్భంలో పాలకవర్గాలు అనేక అక్రమమైన పద్ధతులకు పాల్పడుతున్నట్లు ప్రభుత్వానికి అనేక మార్గాల ద్వారా రూఢియైన సమాచారం అందటంతో, ఈ దుష్ట విధానాన్ని మొదలంటూ తొలగించాలని ప్రభుత్వం సంకల్పించినది.

ఒక ప్రక్క ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులేమో సర్వీస్ కమిషన్ పరీక్షలు వ్రాసి ఎంపికవుతుండగా, అదే ప్రయివేట్ కళాశాలలో ఎలాంటి పరీక్షలు లేకుండా, కేవలం డొనేషన్‌లు లేదా పాలకవర్గాల దయా దాక్షిణ్యాలమీదో ఆధారపడి ఎంపిక జరుగుతుండటం ఎంతవరకు సమంజసం, ఎంత కాలం దీనిని చూస్తూ, సహిస్తూ ఉండాలని ప్రభుత్వం తనను తాను ప్రశ్నించుకున్నది. ఎంపిక సందర్భంలో వ్యాపార సరళిలో పెద్ద ఎత్తున అర్థిక పరమైన లావాదేవీలు జరగటాన్ని ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించ దలచింది. దీని ప్రతిఫలంగా, ప్రయివేట్ కళాశాలలలో అధ్యాపకుల నియామకాలను నిషేధిస్తూ, ఈ నియామకాల సందర్భంలో పాలక మండలుల జోక్యాన్ని పూర్తిగా తొలగిస్తూ 1985లో రాష్ట్ర ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేసినది.

అంతేకాక, ప్రయివేట్ కళాశాలలో అధ్యాపక పదవులకు తగిన అభ్యర్థులను ఎంపిక చేసే బాధ్యతను నిర్వహించుటకు ప్రత్యేకంగా చేసే బాధ్యతను నిర్వహించుటకు ప్రత్యేకంగా ఒక "కళాశాలల సర్వీసు కమిషన్" ఏర్పాటును ప్రభుత్వం ఆ ఆర్డినెన్స్‌లో ప్రతిపాదించినది. ఈ కమిషన్‌లో ఒక అధ్యక్షుడు, కార్యదర్శితో పాటు ఇరువురు సభ్యులు కూడా ఉంటారు.

ఈ కమిషన్ ప్రభుత్వ సర్వీసు కమిషన్ వలెనే తన కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ప్రయివేట్ యాజమాన్యాలు ఎప్పటికప్పుడు తమ సంస్థలలో ఏర్పడబోవు ఖాళీలవివరాలను కమిషన్‌కు తెలియపరచవలసి ఉంటుంది.పాలక మండలులు అందించే ఈ 'వేకెన్సీ' రిపోర్టుల ఆధారంగా, రాబోవు విద్యా సంవత్సరంలో ప్రయివేట్ రంగంలో సబ్జక్టువారీగా ఏర్పడనున్న ఖాళీల సంఖ్యను కమిషన్ నిర్ధారించి, సకాలంలో వాని భర్తీకి తగిన చర్యలు తీసుకుంటుంది.

పత్రికల ద్వారా ఈ ఖాళీలను ప్రకటించి, అభ్యర్థుల నుంచి దరఖాస్తులను పొందటం, వానిని పరిశీలించి, క్రోడీకరించి, అర్హతగల వారికి పరీక్షలు నిర్వహించటం, పరీక్షలలో నిర్ణీత ప్రమాణాలను అందుకున్న వారికి తిరిగి ఇంటర్వ్యూలు నిర్వహించి, ఖాళీల సంఖ్యను బట్టి అర్హతగలవారిని ఎంపిక చేయటం, అనంతరం వారిని అవసరాలకు అనుగుణంగా వారిని ఆయా కళాశాలలకు పంపటం కమిషన్ చేయవలసిన ముఖ్యమైన విధులు.

అయితే ఈ కమిషన్‌ను ప్రైవేట్ కళాశాలలు వ్యతిరేకించి కోర్టు కెక్కాయి. అయితే కోర్టు తాత్కాలికంగా కమిషన్ విధులు నిర్వహించకుండా స్టే మంజూరు చేసేవప్పటికి, తుది తీర్పులో కమిషన్ ఏర్పాటును కోర్టు సమర్థించినది. ప్రయివేట్ కళాశాలల అధ్యాపకుల వేతనాలను పూర్తిగా ప్రభుత్వమే చెల్లిస్తున్నందున, వారి నియామకాలలో ప్రభుత్వం జోక్యం చేసుకొనటం ఎంతైనా సమంజసం అని కోర్టు తీర్పు యిచ్చినది. ఇదంతా అయ్యేలోగా సర్వీస్ కమిషన్ ఏర్పాటు జరిగి ఏడాదిన్నర అయిపోయింది. ఇంతకాలము కమిషన్ చేసేదేమీలేక మీనమేషాలు లెక్కిస్తూ ఉండి పోయింది. కోర్టు తీర్పు తర్వాత కమిషన్ అన్ని కళాశాలలో ఖాళీల జాబితాలను తెప్పించుకొని, తన కార్యక్రమం యదావిధిగా ప్రారంభించినప్పటికీ, కమిషన్‌ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకపోవటంతో పాటు, తదితరరంగాను కమిషన్ విషయంలో ప్రభుత్వం తగిన శ్రద్ధావక్తులు చూపని కారణంగా, కమిషన్ తగిన సమయంలో అధ్యాపకుల ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేయలేక పోయినది.

తమ నిర్ణయం ప్రజలలో కుల తత్వాన్ని, వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తుందని వస్తున్న విమర్శలను త్రోసివుచ్చుతూ తాను వివాదాన్ని కోరుకోవడం లేదని అందరికీ న్యాయాన్ని మాత్రమే ఆకాంక్షిస్తున్నామని శ్రీ సింగ్ అన్నారు. ఫ్రంట్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంవల్ల కులపరంగా రక్తపాతం జరుగగలదని కొందరు ఎయాందోళనలు వ్యక్తం చేశారని అయితే అది నిజం అయ్యేయా అని ఆయన ప్రశ్నించారు. ఎటువంటి రక్తపాతం జరుగలేదని, కేవలం మత పరంగా విభేదాలు తెచ్చేందుకు జరిగిన ప్రయత్నంలో భాగంగా మతఘర్షణలు మాత్రమే జరిగాయని శ్రీ సింగ్ అన్నారు

ఆర్థికంగా వెనుకబడి ఉన్న వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదన కొత్తదేమీ కాదని అయితే దానికి తగినంత ప్రచారం మాత్రం లభించలేదని ఆయన అన్నారు. పత్రికలు కూడా కేవలం వివాద విషయం వరకే తమ దృష్టిని కేంద్రీకరించాయని శ్రీ వి.పి. సింగ్ అన్నారు.

రానున్న ఎన్నికలలో నేషనల్ ఫ్రంట్, వామపక్ష సమాఖ్యకు ఉత్తరాదిలో బి. జె.పి., దక్షిణాదిలో కాంగ్రెస్ (ఐ) ప్రధాన శత్రుపక్షం కాగలదని ఆయన అన్నారు. రద్దయిన లోక్‌సభలో తమ పార్టీలకు ఉన్న స్థానాలను కాపాడుకోవడం కూడా కాంగ్రెస్ (ఐ), బి.జె పి. పార్టీలకు కష్టమేనని మాజీప్రధాని జోస్యం చెప్పారు. ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ప్రచారాన్ని ముగించుకొని వచ్చిన శ్రీ సింగ్ రానున్న ఎన్నికలలో తమ నేషనల్ ఫ్రంట్ - వామపక్షాల సమాఖ్యకు తగిన మెజార్టీ లభించగలదనే ధీమాను వ్యక్తం చేశారు.

జనతాదల్ (ఎస్)తో ఎటువంటి ఎన్నికల పొత్తు జరిగే అవకాశాలు లేవని ఆయన అన్నారు. జనతాదల్ (ఎస్) పార్టీ గురించి గానీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ యాదవ్ గురించి కానీ పెద్దగా పట్టించుకోనవసరంలేదని ఆయన అన్నారు. శ్రీ యాదవ్‌కు బలమైన స్థావరాలుగా పేర్కొనబడుతున్న ఉత్తరప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలలో ముగ్గురు శాసనసభ్యులు తమ పార్టీలో చేరారని దీనినిబట్టి ధోరణి ఎలా ఉందో అవగతం అవుతోందని ఆయన అన్నారు.

తమ జనమోర్చా మాజీ అనుయాయులు శ్రీ అరుణ్ నెహ్రూ శ్రీ అరిఫ్ మహమ్మద్ ఖాన్‌లు పార్టీనుండి వేరుపడే అవకాశం ఉందా అని ప్రశ్నించగా వ్యక్తుల గురించి తాను మాట్లాడబోనని ఆయన అన్నారు.

కేరళలో కాంగ్రెస్ (ఐ), ముస్లిం లీగ్‌లు తమ పూర్వమైత్రిని కొనసాగించాలని అవగాహనకు వచ్చిన విషయాన్ని ప్రస్తావించగా ఎన్నికలలో ఏమి జరుగుతుందో వేచిచూద్దాం అని శ్రీ సింగ్ వ్యాఖ్యానించారు.

కర్నాటకలో జనతాదల్, జనతాదల్ (ఎస్) పార్టీలమధ్య అవగాహన సాధించే విషయంలో తమ పార్టీ రాష్ట్ర నాయకులు ఒక నిర్ణయాన్ని తీసుకుంటారని ఆయన అన్నారు. శ్రీ దేవగౌడతో అవగాహన పెట్టుకునే విషయంలో తమ పార్టీలో పేర్వేరు అభిప్రాయాలు ఉన్నాయని ఆయన అన్నారు.

కాంగ్రెస్ (ఐ)ని విడరాదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ తీసుకున్న నిర్ణయం గురించి వ్యాఖ్యానించమని కోరగా రాజకీయాలలో ఏదైనా జరుగవచ్చునని శ్రీ సింగ్ పేర్కొన్నారు

టిక్కెట్ల పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ప్రారంభమైందని 60 శాతం టిక్కెట్లు సమాజంలో అణచివేయబడిన వర్గాలకు కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు. పార్టీ టిక్కెట్లకై అగ్రవర్ణాలవారి నుండి కూడా డిమాండ్ ఎక్కువగా ఉందని ఆయన అన్నారు.

జనతాదల్ పార్టీ వ్యక్తిగతంగా 300 పైగా సీట్లకు తమ అభ్యర్థులను నిలబెడుతుందని ఇతర భాగస్వామ్యాలు, వామపక్షాలతో కలిసి మొత్తం లోక్‌సభ స్థానాలన్నిటికీ పోటీ చేయగలమని ఆయన తెలిపారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ ప్రధానిని విమర్శించడం గురించి ప్రస్తావిస్తూ ఈ అంశంపై చర్చ జరుగవలసి ఉందని తమ పార్టీకి సమన్య ప్రాతిపదికగా గల రాజకీయాల పట్ల విశ్వాసం ఉంది కానీ వ్యక్తి ప్రాతిపదిక రాజకీయాలపై లేదని శ్రీ సింగ్ స్పష్టం చేశారు

వండర్ బాయ్ 'అజార్'కు విజ్‌డమ్ అవార్డ్

లండన్, ఏప్రిల్ 12: : భారత క్రికెట్ జట్టు క్యాప్టెన్ వండర్ బాయ్ మహ్మద్ అజారుద్దీన్‌కు 1990 సంవత్సరానికి విజ్‌డమ్ క్రికెటర్స్ అవార్డు లభించింది. 1984-85లో భారత్‌లో జరుగుతున్న ఇంగ్లండ్ సిరీస్‌లో అజార్ టెస్టు రంగప్రవేశం చేసి వరుసగా మూడు టెస్టులలో సెంచరీలు చేయడమేకాక వర్డల్ రికార్డ్‌ను నెలకొల్పాడు. అంతేకాక వండర్ బాయ్ అజార్ ప్రపంచంలో వున్న అత్యుత్తమ ఫీల్డర్స్‌లో ఒకడుగా బాసికెక్కారు. అజార్ దగ్గర బంతి వుంటే బ్యాట్స్‌మన్‌లు వరుగులు తీయటానికి సాహసం చేయరు. అంతేకాక అజార్ క్యాప్టెన్ బాధ్యతలు స్వీకరించిన పృటినుంచి బ్యాటింగ్‌లో చక్కటి ప్రతిభను కనపర్చడమేకాక గొప్ప క్యాప్టెన్‌గా పేరును కూడా సంపాదించుకున్నాడు.

నిజంగా అజార్‌కు ఈ అవార్డ్ లభించడం యావత్ భారత క్రీడాభిమానులు గర్వించదగ్గ విషయం. మునుముందు అజార్ భారతజట్టుకు అనేక సంవత్సరాలు క్యాప్టెన్‌గా కొనసాగుతూ భారత్‌కు ఎనలేని కీర్తిని సాధించి పెడతాడని ఆశిద్దాం. గత ఏడాది ఇంగ్లండ్‌లో ఇంగ్లండ్ జట్టుతో జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లో అజార్ భారత్ జట్టుకు సారధ్యం వహించాడు.

అలాగే ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ మైక్ అథర్టన్, వెస్టిండీస్ ఓపెనర్ డెస్మన్‌హేన్స్, ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ మార్క్వా, గ్లామర్గన్ క్యాప్టెన్ అలన్ బుచర్‌లకు కూడా ఈ పురస్కారం లభించింది.

ఇంగ్లండ్‌కు విజయం వరించకుండ మోసం చేసాడనే విమర్శ వచ్చిన హేన్స్‌కురు ఈ అవార్డ్ లభించడం గమనార్హం. ట్రినిడాడ్‌లో ఇంగ్లండ్ జట్టుకు విజయం వరించకుండా చూసేందుకుగానే హేన్స్ కాలయాపన చేసాడనే విమర్శ వుంది.

ఆ జట్టులో గాయపడిన రిచర్డ్స్ స్థానంలో హేన్ వెండేస్ జట్టుకు సారధ్యం వహించాడు.

గత ఏడాది జరిగిన ఇంగ్లిస్, కౌంటీ మ్యాచ్‌లలో హేన్స్ 69 వరుగులు యావరేజి సాధించి తమ జట్టుకు చాంపియన్‌షిప్ వరించడానికి కారకుడయ్యాడు.

మురిపించిన మోహన వేణుగానం

విజయవాడ, ఏప్రిల్ 12: అదొక సంగీత గంగా ప్రవాహం, శ్రోతలు మంత్రముగ్ధులైన వేళ అది ఇప్పుడిప్పుడే పేనవి పడగాడ్పులను దవిచూస్తున్న విజయవాడ సంగీత ప్రియులకు అదొక బృందా రమణీయసీమ అయింది ఆ ముగ్ధమోహన యుగం వేణుగానాన్ని విని ఆనందంతో ఉద్భూతలూగిన శ్రోత కరువైన సమయం అది. అలనాటి కృష్ణుని వేణుగానాన్ని తలవుల్లోకి తెచ్చుకుంటూ ఆనంద తన్మయుడు కాని శ్రోత అక్కడ లేడు. ఆగనినాదం, చెక్కు చెదరని చిరునవ్వు, అలుపులేని ఆ వేణుగానం తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రాన్ని పవిత్రయమునానదీ తీరంగా మార్చివేశాయి. గురువారం సాయంత్రం సుమారు 3 గంటలసేపు వినుగు, విరామం లేకుండా సాగిన ఆ సంగీత సభని, దాన్ని రసరమ్యం చేసిన శ్రీమతులు సిక్కిల్ నీల, సిక్కిల్ కుంజమణి సోదరీమణులను తనివితీర అభినందించని శ్రోతకరులైన క్షణం అది.

సద్గురు సంగీత సభ 30వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటైన సంగీత సభ రసవత్తరంగా సాగింది. మనసులోని మర్మము (హిందోళం) వనజాక్షి (కళ్యాణి రాగ వర్ణం) మారదైరి రమణి (నాసికా భూషణి) రామకథ (మధ్యమావతి) శ్రీరామ పాదమా (అమృతవాహిని) ఎవరిమాట (కాంభోజ) అనే త్యాగరాజ కృతులు, మానస సంచరరే (శ్యామరాగం) అనే నడాశివ బ్రహ్మేంద్ర స్వామి రచన, నానాటి బ్రతుకు నాటకము (రేవతి) అనే అన్నమయ్య కీర్తన, స్వాతి తిరుణాళి తిల్లానాలకు ఈ కచేరిలో ప్రాణం పోశారు నీలా, మంజమణులు ప్రధానాంశంగా సాగిన మధ్యమావతి సుమారు నలభై నిమిషాలు నడిచి రసరమ్యంగా తోచింది. కాంభోజిలో చూపిన నేర్పు అనితరసాధ్యం.

ఎంతో పక్వమైన నాదం, స్వర రాగ ప్రస్తారాలలో అనుభవంతో కూడిన నేర్పు, అనువైన ప్రక్కవాద్య సహకారం, పరస్పరం ఉన్న చక్కటి అవగాహన ఈ సభకి నిండుదనాన్నిచ్చిన కొన్ని ప్రత్యేకతలు.

తన్యావర్తనం సుమారు అరగంటసాగి శ్రోతలని ఆనందపరవశులను చేస్తూ, జడివాన కురిపించింది

చిన్నం చిరికిడియా (భారతి కృతి) తక్కువ సమయంలో ముగిసినా పని తనాన్ని నట్టి ఇచ్చింది. శ్రీ ఎం.ఎ. సుందరేశన్ వయొలిన్‌పై శ్రీ ఎస్. రాజారావు మృదంగంపై, శ్రీ టి.వి. వాసన్ ఘటంపై అద్భుతంగా సహకరించి ఒకరితో ఒకరు పోటీపడి సభని రక్తి కట్టించారు. ఒక గొప్ప సంగీత సభలో శ్రోతలు పాలుపంచుకునే అదృష్టాన్ని విజయవాడ పౌరులకు కల్పించిన సంగీత సభవారు అభినందనీయులు.

ఆడిటోరియంలోని సీట్లలో నాలుగోవంతు కూడా నిండక పోవడం షరా మామూలే!

ఎన్నికల నిర్ణయం బాధ్యతారాహిత్యం

దళ్ మినహా అన్ని పార్టీల వ్యతిరేకత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: పంజాబ్, అస్సాం రాష్ట్రాలలో లోక్‌సభ, శాసనసభల ఎన్నికలను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని జనతాదళ్ మినహా మిగిలిన ప్రధాన రాజకీయ పార్టీలు తీవ్రంగా విమర్శించాయి.

కాంగ్రెస్ (ఐ) దానిని బాధ్యతారాహిత్యచర్యగా వర్ణించింది. ఈ నిర్ణయం పేర్పాటు వాద శక్తులను ప్రోత్సహిస్తుందని ఆ పార్టీ పేర్కొంది. తమ పార్టీ ఈ ఎన్నికలలో పాల్గొంటుందా, లేదా అనే విషయం గురించి వ్యాఖ్యానించేందుకు పార్టీ ప్రతినిధి శ్రీ వి. ఎన్.గాడ్గిల్ నిరాకరించారు.

ఈ రెండు రాష్ట్రాలలో ఎన్నికలను నిర్వహించాలని నిర్ణయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రిస్క్‌తో కూడిన నిర్ణయం తీసుకుందని బి.జె.పి. ఉపాధ్యక్షుడు శ్రీ కె.ఎన్. శర్మ వ్యాఖ్యానించారు. ఈ రెండు రాష్ట్రాలలో శాంతియుతంగా స్వేచ్ఛగా సక్రమంగా ఎన్నికలను నిర్వహించవలసిన బాధ్యత ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పైనే ఉందని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సి.పి.ఎం. విశితంగా విమర్శించింది. ఈ రెండు రాష్ట్రాలలో ఎన్నికలను నిర్వహించరాదని ఆ పార్టీ రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌కు విజ్ఞప్తి చేసింది.

ఈ విషయంలో తన అధికారాన్ని వినియోగించాలని తమ పార్టీ ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసిందని సి.పి.ఎం. పాలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ హరికిషన్‌సింగ్ సూర్జిత్ తెలియజేశారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం ఎన్నికలను నిర్వహించి సాధారణ పరిస్థితిని పునరుద్ధరించాలని అన్ని రాజకీయ పార్టీలు ఒక అవగాహనకు వచ్చేందుకు సిద్ధపడుతుండగా ప్రభుత్వం తొందరపాటు నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. రాజకీయ పార్టీల అభిప్రాయాలను మన్నించాలనే గౌరవం ప్రభుత్వానికి ఏమాత్రం లేదని ఆయన అన్నారు. ఈ చర్యవల్ల ఎదురయ్యే ఫలితాలను దేశం అనుభవించవలసి ఉందని ఆయనఅన్నారు.

కాగా సి.పి.ఎం. మిత్ర పక్షమైన జనతాదల్ మాత్రం కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షించింది. ప్రజలు సానుకూలంగా ప్రతిస్పందించి తమ ప్రజాస్వామ్య కాంక్షను వ్యక్తం చేయగలరనే అభిప్రాయాన్ని విదేశాంగశాఖ మాజీ మంత్రి శ్రీ ఐ.కె.గుజ్రాల్ వ్యక్తం చేసారు. స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు జరిగేందుకు అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

భయంవద్దు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: : తుపాకీతో బెదిరించి పంజాబ్‌లో తీవ్రవాదులు ఓట్లు సంపాదిస్తారని భయాందోళనలు అనవసరమని ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్ గురువారంనాడు ఇక్కడ చెప్పారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు రాజ్యాంగ హక్కులను వినియోగించటాన్ని ప్రభుత్వం అనుమతించదని ఆయన స్పష్టం చేశారు.

రుణాలు చెల్లించే గడువు పెంచాలి

ఏదనందిపాడు, ఏప్రిల్ 12: (నవవార్త) : కొన్నాళ్లుగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ వేతన కార్యదర్శులు రాష్ట్ర స్థాయిలో జరుపుతున్న సమ్మె కారణంగా రాష్ట్రంలో రైతులు తీవ్ర నష్టాలకు గురౌతున్నారని, ఇందుకురాష్ట్ర ప్రభుత్వం చేతకానితనమే కారణమని రైతుల ఆరోపిస్తున్నారు.

ఈ ఏడాది మార్చి 15 లోగా గతంలో రైతులు తీసుకున్న రుణాలు చెల్లించితే తిరిగి సంఘం ద్వారా కొత్త రుణాలు తీసుకునేందుకు అర్హులు అయ్యే వారమవి అయితే వేతన కార్యదర్శుల సమ్మె కారణంగా మార్చి 15 లోగా రైతులు రుణాలను చెల్లించలేకపోయారని వారు తెలిపారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతుల కనీస కోర్కెలను పరిష్కరించి రైతులు రుణాలు చెల్లించే గడువును జూన్ 30 వరకు పొడిగించితే రైతాంగానికి అన్ని విధాల సౌకర్యంగా ఉంటుందని కాకుమాను, పెదనందిపాడు, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు మండలాలలోని రైతులు కోరుతున్నారు.

వేతన కార్యదర్శుల సమన్వయం పరిష్కరించాలని పలువురు రైతు నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కార్మిక సంఘాల హెచ్చరిక

గుంటూరు, ఏప్రిల్ 12: (నవవార్త) : తమ కోర్కెల సాధనకై ఈ నెల 3వ తేది నుండి అమరణ దీక్ష సాగిస్తున్న ఏ.పి.ఎస్.ఇ.టి. ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ జె వి. సూర్యనారాయణ దీక్షను విరమింపచేయటానికి ప్రయత్నించిన ఎడల రాష్ట్రంలోని ఐ.ఎన్.టి.యు.సి. కార్మిక సంఘాలన్నీ ఏకమై ప్రభుత్వాన్ని స్థంభింప చేయాల్సి వస్తుందని ఐ.ఎన్.టి..యు.సి. రాష్ట్ర అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కొత్త రాజారావు సిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. క్రాంతికుమార్, ఆర్. టి.సి. డివిజనల్ కార్యదర్శి శ్రీ ఎన్.వి. రావు హెచ్చరించారు. ఎంతో కాలంగా ఉద్యోగులు దీక్షలు, ఊరేగింపులు జరిపినా బోర్డుకి చీమకుట్టినట్లు లేదన్నారు.

భార్యనే కడతేర్చిన కసాయి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 12. (నవవార్త) : ఇంటి కీచులాటలు చిలికి చిలికి గాలీవానగా మారడంతో భార్యనే పొడిచి చంపిన ఉదంతం ఇక్కడ పాతబస్తీలో వెలుగులోకి వచ్చింది. అందిన సమాచారం ప్రకారం కురగాని సూర్యకాంతం (40) అనే ఆమెను ఆమె భర్త కె. అప్పారావు (50) గురువారం సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో కత్తితో పొడిచి చంపాడు. కురగాని అప్పారావు గురువారం సాయంత్రం బాగా తాగి ఇంటికి వచ్చాడు. ఇద్దరి మధ్య గొడవ రావడంతో అప్పారావు దాబా పై అంతస్తునుంచి దూకివస్తానని దూకడానికి ప్రయత్నించడంతో భార్య సూర్యకాంతం అనగా, వెంటనే అతడే ఇంట్లో ఉన్న కుంగాయలు కోసే కత్తి తీసుకొని ఆమె మెడపై పొడిచి చంపాడని తెలిసింది. సూర్యకాంతం ఇక్కడ పాతబస్తీలోని వాగుసెంటర్‌లో కూరగాయల వ్యాపారం చేస్తుంది. భర్త అప్పారావు కూలిగా పనిచేస్తాడు. చనిపోయిన సూర్యకాంతంకు 18 ఏళ్ల కొడుకు కూడా ఉన్నాడు. అతను కోడిగుడ్లు వ్యాపారం చేస్తున్నాడు. కాగా, ముద్దాయిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేసును రెండవ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తేలని అభ్యర్థులు: ఊపులేని ప్రచారం

మచిలీపట్నం, ఏప్రిల్ 12: (నవవార్త) : లోక్‌సభ మధ్యంతర ఎన్నికలకై అన్ని రాజకీయ పార్టీలు తమ తమ అభ్యర్థులను ఖరారు చేసుకోవటంలో నిమగ్నమై ఉన్నాయి. రాష్ట్రంలో వున్న రెండు ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు మాత్రం అభ్యర్థుల కరారులో ఒక దానితో ఒకటి పోటీ పడుతూ నేటికీ అధికారికంగా ఏ ఒక్కరి పేరును ఖరారు చేయలేదు. కాగా కాంగ్రెస్ పార్టీ మాత్రం కొన్ని స్థానాలలో పాత అభ్యర్థులే తిరిగి పోటీపట్ల సముఖత వ్యక్తం చేయటంవలన కొందరు అభ్యర్థులు వారి వారి ప్రాంతాలలో ప్రచారంలో నిమగ్నమై ఉన్నారు. మరి కొందరు సీట్లకోసమై కుస్తీ పడుతూ హైదరాబాదు, ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. ఇంకొందరు తమకు అవకాశం లేదని తెలిసినప్పటికీ, అధికారికంగా పేర్లు ప్రకటించేవరకూ వేచి చూడలన్న ఆశతో ఢిల్లీలోనే మకాం పెట్టి వున్నారు. కాగా నియోజకవర్గాలలో మాత్రం కార్యకర్తలు తమ తమ నాయకులకే పార్టీ సీటు కేటాయిస్తారని ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ముసుగులాట తేలితేకాని ఎన్నికలవేడి ఊపు అందుకోదు.

తెలుగుదేశం పార్టీ కూడా ఈనాటి వరకు అధికారికంగా ఎవ్వరి పేరును ప్రకటించలేదు. కానీ కొందరు అభ్యర్థులకు మాత్రం పార్టీ నాయకుడు శ్రీ ఎన్.టి. రామారావు మీరు మీ ప్రాంతాలకు వెళ్లి ప్రచారం చేసుకోమని, అచ్చట మీరే మీ అభ్యర్థి అని తెల్పటంతో, కొంతమంది అభ్యర్థులు మాత్రం ప్రచారంలో నిమగ్నమై ఉన్నారు. ఈ విధంగా సుమారు 18 మంది అభ్యర్థుల పేర్లు ఇప్పటివరకు ఖరారైనట్లుగా తెలుస్తున్నది.

కొందరు ఆఖరులోనైనా తమకు సీటు రావచ్చునన్న ఆశతో పార్టీ కార్యాలయం చుట్టూ శ్రీ రామారావు చుట్టూ తిరుగుచున్నారు.

ఇది ఇలా ఉండగా తెలుగుదేశం, మిత్రపక్షాలు, జనతాదల్ మధ్య సీట్ల సర్దుబాటు విషయంలో నేటివరకు ఒక ఒప్పందానికి రాలేకపోయాయి. ఎవరికి వారు తమకే ఎక్కువ సీట్లు కేటాయించాలన్న పట్టుదలతో కూర్చోవటంతో సీట్ల సర్దుబాటు విషయమై అటు తెలుగుదేశానికీ, జనతాదల్‌కు, మిత్ర పక్షాలు ఒక కొలిక్కి రాలేకపోయాయి. సీట్ల సర్దుబాటు పూర్తి అయితేగాని అభ్యర్థుల ఎరిశీలన పూర్తి చేయటం కుదరని కారణంగా ఆఖరుకు సర్దుబాటు విషయమై నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావుతోనే చర్చలు జరపాలని మిత్రపక్షాలు, జనతాదల్ నిర్ణయించటంతో ఎన్నికల తేదీ ప్రకటనకు ముందే సీట్ల సర్దుబాటు కుదరగలదన్న ఆశాభావాన్ని వివిధ పార్టీలు వ్యక్తం చేస్తున్నాయి.

గత ఎన్నికల వరకు తెలుగుదేశంతో సీట్ల సర్దుబాటు జరుపుకుని, కలిసికట్టుగా ఎన్నికలలో పోటీ చేసే బి.జె.పి. పార్టీ ఈ ఎన్నికలలో ఒంటరిగా రాష్ట్రంలోని అన్ని స్థానాలకు పోటీ చేయాలని నిర్ణయించటంతో ప్రస్తుతం రాష్ట్రంలో ముక్కోణపు పోటీ అనివార్యమైంది. కాంగ్రెస్, తెలుగుదేశం అభ్యర్థుల ఎంపికలో బి.జె.పి. ముందంజలో వున్నది.

మొత్తం 42 స్థానాలకుగాను ఇప్పటి వరకు 35 మంది అభ్యర్థుల పేర్లు ఖరారైనట్లుగా రాష్ట్ర బి.జె.పి. కమిటీ తెలియజేయటంతో ఆ పార్టీ అభ్యర్థులు ప్రచారంలో కూడా పాల్గొనటం జరుగుచున్నది. ఈ 35 స్థానాలకు అభ్యర్థుల ఎరిశీలన పూర్తి అయ్యిందని కేంద్ర కమిటీ అధిష్టానవర్గం కూడా ఆమోదం తెలియజేసిందని బి.జె.పి. తెలియజేయటంతో కాంగ్రెస్, తెలుగుదేశంకన్న ముందుగా అభ్యర్థుల జాబితా ఖరారు చేసిన ఘనత బి.జె.పి.కి దక్కుతుంది. ఇక మిగిలిన అభ్యర్థుల ఖరారు కూడా త్వరలోనే ఎన్నికల తేదీ ప్రకటనలోపే పూర్తి అవ్వగలదని ఆ ఎపార్టీ వర్గాలు చెప్పుచున్నాయి.

ప్రస్తుతం వివిధ నియోజక వర్గాలలో జరుగుచున్న ప్రచార సరళి సూస్తుంటే కేవలం గోడలు మాత్రం ఎవరికి వారు ఆక్రమించుకోవటం జరిగింది. కొందరు అభ్యర్థుల పేర్లు వ్రాయగా, మరి కొందరు పార్టీ పేరుతో తమ పార్టికీ వేయండని వ్రాస్తూ రిజర్వు చేసుకున్నారు.

అభ్యర్థుల ఖరారు పూర్తి అయితేగాని ఎన్నికల వేడి గ్రామాలలో ప్రవేశించదు. ప్రస్తుతం ఎవ్వరు ఏ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తారనేది చర్చగా సాగుతున్నది. ఎన్నికల తేదీ ప్రకటించిన పిదప గానీ రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను రంగంలోకి దించటం జరగదు. అప్పటి నుంచి అసలైన ఎన్నికల ప్రచారం, ఎన్నికల వేడి ఉత్సాహం, కోలాహలం వాడ వాడలా గ్రామ గ్రామాన కన్పించదు.

కాంగ్రెస్‌కే తిరిగి పట్టం

హైదరాబాద్, ఏప్రిల్ 12: : లోక్‌సభ ఎన్నికల తరువాత అనిశ్చిత పార్లమెంటు ఏర్పడుతుందని తాను భావించడంలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి పేర్కొన్నారు.

భారత వాణిజ్య, పారిశ్రామిక మండలి సమాఖ్య సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలు రాజకీయ సుస్థిరతను సమాకూర్చిపెట్టగలవని, తమ పార్టీ (కాంగ్రెస్-ఐ) మంచి మెజారిటీతో అధికారంలోకి తిరిగి రాగలదనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేసారు.

ఎగుమతుల లబ్ధిదారుల జాబితాలో రాష్ట్రప్రభుత్వాలను కూడా చేర్చి ప్రోత్సాహక పథకాలను రూపొందించాలని ఆయన కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

25న విజయవాడలో పాప్ సింగర్ 'రేమో' ప్రోగ్రాం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 12· భారతదేశంలో నెంబర్‌వన్ పాప్ సింగర్‌గా పేరుగాంచిన రేమో ఫెర్నాండెజ్ మ్యూజికల్ ప్రోగ్రాం ఈనెల 25న విజయవాడ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్స్‌లో నిర్వహింపబడుతుంది.

ధమ్సప్ ఆఫ్ విజయవాడ బాటిలింగ్ కంపెనీ, న్యూ గోల్డ్ రైబన్ పేపర్స్ కంపెనీవారు ఈ కార్యక్రమానికి స్పాన్సర్స్‌గా వ్యవహరిస్తారు. ఈ ప్రదర్శన శ్రీయుతులు పి. శ్రీనివాస్ చౌదరి, ఎం.వి.ఆర్.మూర్తి, ఎన్. అజయ్‌కుమార్, పి. అప్పారావులు నిర్వహిస్తున్నారు.

28న విశాఖలో

ఈనెల 28న రేమో ఫెర్నాండెజ్ మ్యూజికల్ ప్రోగ్రాం సిరిపురం జంక్షన్‌లోవున్న గురజాడ కళాక్షేత్రంలో నిర్వహింపబడుతుంది. అప్సరా హోటల్ వారు ఈ కార్యక్రమానికి స్పాన్సర్స్‌గా వ్యవహరిస్తారు.

పనులు చేయుటలో ఆలస్యం

నూజివీడు, ఏప్రిల్ 12: (నవవార్త) : గ్రామసీమలు స్వయం అభివృద్ధికి ప్రభుత్వం మంజూరుచేసిన రోజ్‌గార్ నిధులను సద్వినియోగపరుచుటలో సర్పంచ్‌లు చొరవగా పని చేయాలని నూజివీడు మండల సమావేశంలో పంచాయితీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కె. గోపాలరావు విజ్ఞప్తి చేశారు. సమావేశానికి మండలాధ్యక్షుడు శ్రీ పల్లెర్లమూడి పద్మకుమార్ అధ్యక్షత వహించారు. రోజ్‌గార్ నిధులలో 10 శాతం నిధులతో సామాజిక వనపథకం అమలుచేయడం కష్టమని గొల్లపల్లి సర్పంచ్ శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు అలాగే నూజివీడు నియోజకవర్గ పరిధిలో క్రొత్తగా ప్రవేశపెట్టిన ఐ.సి డి.ఎస్ కేంద్రాల స్థాపన విషయమై ఆయా గ్రామాల సర్పంచ్‌లకు ప్రాజెక్టు ఆఫీసర్ ముందుగా తెలియచేయకపోవడంపట్ల శ్రీ వెంకటేశ్వర్లు నిరసన వ్యక్తం చేశారు.

ఐ సి డి.ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి పి. కృష్ణవేణి మాట్లాడుతూ గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణానికి ఆయా గ్రామ పంచాయితీలు స్థలం కేటాయించాలని కోరారు

1990-91లో 1 లక్షా 20 వేల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు

వేళాపాళా లేని విద్యుత్ కోత

నిర్ణీత సమయాలు పాటించకుండా పట్టణ పరిధిలో విద్యుత్‌కోత విధించడంవల్ల విద్యార్థినులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు డిగ్రీ, ఇంటర్‌మీడియట్ పరీక్షల కాలమందు ఈ విధంగా విద్యుత్ శాఖాధికారులు వేళాపాళ లేకుండా విద్యుత్ కోత విధిస్తున్నారని కుమారి బీబిజాన్, సుజాత, ధనలక్ష్మి, వాణి, సాయికుమారి, కృష్ణవేణి తదితరులు ఆరోపించారు.

సినిమాథియేటర్లమూత

మద్రాసు, ఏప్రిల్ 12· సినిమా థియేటర్ల కార్యకలాపాలను పరిశీలించేందుకుగాను నిఘా కమిటీని ఏర్ప



ప్రచార సంరంభం ఆరంభం

ప్రస్తుత సభ్యులకే టిక్కెట్లు

లక్నో, ఏప్రిల్ 12 : వచ్చే ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంటులలో ప్రస్తుత సభ్యులయిన ప్రధాన రాజకీయ పార్టీల వారందరికీ దాదాపు టిక్కెట్లు లభించవచ్చును.

కాంగ్రెస్, బి.జె.పి.లు ఇప్పటికే తమ ప్రస్తుత పార్లమెంటు, అసెంబ్లీ సభ్యుల పేర్లను అధిష్ఠానవర్గాలకు సిఫారసు చేశాయి. మిగతా పార్టీలు కూడా తమ జాబితాలను ఖరారు చేసే కార్యక్రమంలో మునిగి ఉన్నాయి. గత పార్లమెంటులో కాంగ్రెస్‌కు 15 మంది సభ్యులుండగా, అసెంబ్లీలో 94 మంది ఉన్నారు. వారంతా గతంలో పోటీచేసిన నియోజకవర్గాల్లోనే ఇప్పుడు నిలబడతారని కాంగ్రెస్‌వర్గాలు తెలిపాయి. జనతాదల్, జనతాదల్ (ఎస్)లు కొద్ది రోజుల్లో తమ అభ్యర్థుల జాబితాలను ఖరారు చేస్తాయి.

నాలుగు ప్రధాన పార్టీలు మొత్తం 85 పార్లమెంటు, 425 అసెంబ్లీ స్థానాలకు తమ అభ్యర్థులను నిలబెడుతున్నాయి. కాంగ్రెస్, బి.జె.పి. పార్టీలోనే టిక్కెట్లకు ఎక్కువ డిమాండ్ కనబడుతోంది.

దాదాపు 25,000 మంది బి.జె.పి. పార్టీ తరఫున అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు పోటీచేయడానికి ఉత్సుకత చూపుతున్నారు. కాగా కాంగ్రెస్ వారి సంఖ్య 20,000 ఉంది. ఈ రెండు పార్టీల ప్రదేశ్ యూనిట్లకు కేంద్ర పార్టీ పరిశీలకులు తుది జాబితాను ఖరారు చేయడానికి పేర్లను పంపేందుకు తోడ్పాడుతున్నారు.

గతంలో 425 అసెంబ్లీ స్థానాలకు గాను కాంగ్రెస్ 94 గెల్చుకోగా, బి.జె.పి. 235 సీట్లకు అభ్యర్థులను నిలబెట్టి 56 గెల్చుకుంది.

రాష్ట్రంలోని 42 స్థానాలలో అప్పుడే దాదాపు అన్ని రాజకీయపక్షాలూ ప్రచారం ప్రారంభించాయి. అయితే ఇప్పటికీ ఏ ఒక పార్టీ కూడా అధికారికంగా అభ్యర్థుల్ని ప్రకటించకపోయినా ప్రచారం మాత్రం చురుకుగా సాగుతోంది. అన్ని పార్టీలు దీపో నాలుగైదు నియోజకవర్గాలలో తప్ప మిగతావాటిలో అభ్యర్థుల్ని ఖరారుచేసి, వారికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చాయి దానితో వారు విజయం సాధించాలనే తాపత్రయంతో వారి వారి నియోజకవర్గాలలో సుడిగాలిలా పర్యటిస్తున్నారు. గోడల మీద రాతలు వ్రాయిస్తున్నారు.



బుధవారం కాంగ్రెస్(ఐ)లో చేరిన కేంద్రమాజీమంత్రి శ్రీ బసవరాజ్ పాటిల్ అన్వారి న్యూఢిల్లీలో ఎ.ఐ.సి.సి. ప్రధానకార్యదర్శి శ్రీ గులాంనబీఆజాద్‌తో మాట్లాడుతున్న దృశ్యం.

ప్రచారం ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. కాబట్టి ఇప్పటికీ ఏ ఒక్క రాజకీయపక్షం ప్రచారంలో ముందువరుసలో వుందని చెప్పుకోవడానికి వీల్లేదు. రాష్ట్రంలో ప్రధానపోటీదారులు తెలుగుదేశం, కాంగ్రెస్(ఐ). ఈ పక్షాలతో దీటుగా బి.జె.పి. కూడా రాజకీయంగా తృతీయ ప్రత్యామ్నాయశక్తిగా ఎదగాలనే ఉబలాటంతో తన పరిధిమేరకు ప్రచారంలో వెనుకబడకుండా వుంది

ఇక మిత్రపక్షాల సంగతి సరే సరి! ఎన్నికల ప్రకటన వెలువడుతున్నా సీట్ల సర్దుబాటు అంశమై తెలుగుదేశంపార్టీతో ఒక అవగాహనకు ఇప్పటికీ రాలేకపోతున్నాయి. జనతాదల్ 10స్థానాలు, సిపిఐ 5స్థానాలు, సిపిఎం 4 స్థానాలు తమకు కేటాయించమని కోరుతున్నాయి. అయితే తెలుగుదేశంపార్టీ అన్ని స్థానాలు కేటాయించడానికి నసే మిరా అంగీకరించడంలేదు. రాష్ట్రంలో 89 నాటి పరిస్థితులకీ, ఇప్పటికీ మౌలికంగా మార్పులు ఏమీ రాలేదని దేశం వాదన. ఇప్పుడు మీ బలం పెరిగిందీ లేదు, మా బలం తరిగింది లేదని అప్పుడు ఎన్నిసీట్లకు పోటీచేశారో, ఇప్పుడు కూడా అన్ని సీట్లు కోరడమే ధర్మమని టిడిపి వాదిస్తోంది. అంతగా అయితే మిత్రపక్షాలు గీచిగీచి బేరమాడితే టిడిపి అప్పుడు బిజెపికి వదిలిన 2 స్థానాలు వీరికి కేటాయించడానికి సుముఖంగా వున్నట్లు తెలుస్తోంది. అంతకుమించి వారికి అదనంగా ఒక్కస్థానం కూడా కేటాయించ కూడదని టిడిపి గట్టిగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి టిడిపి 89లో ఎన్ని స్థానాలకు పోటీచేసిందో, ఈ సారి కూడా అన్ని స్థానాలకు పోటీచేయాలని ఆ పార్టీ తాపత్రయం, నిర్ణయం కూడా!

తెలుగుదేశం పోరు చూడు....

8వ లోక్‌సభలో ప్రాంతీయపార్టీ అయి వుండి కూడా ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించి ఒక వెలుగు వెలిగిన తెలుగుదేశంపార్టీ తిరిగి పూర్వప్రాభవాన్ని పొందాలని ఉత్సాహపడిపోతున్నది. నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా, ప్రతిపక్షనేతగా జాతీయస్థాయి రాజకీయాలలో కీలకపాత్ర నిర్వహిస్తున్న ఎన్టీఆర్ తన ప్రతిష్ఠకు, గౌరవానికి తగ్గకుండా ఈసారి రాష్ట్రంలో తగినన్ని స్థానాలు సంపాయించాలని దృఢసంకల్పంతో వున్నారు.

42 నియోజకవర్గాలలో గతంలో పోలైన ఓటింగ్‌సరళిని, ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తెలుగుదేశంపార్టీ రాజకీయ విశ్లేషకులు ఈసారి తమకు 26 స్థానాలు రావడం తథ్యమని ఘంటాపథంగా చెబుతున్నారు. ఆరు మారైనా, నూరుఅరైనా సరే ఈసారి తమకు అంతకు ఒక్కస్థానం కూడా తగ్గదని వారు ఢంకా బజాయిస్తున్నారు.

శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు ఆంధ్రప్రాంతంలో నాలుగు స్థానాలు మినహాయించి మిగతావి అన్ని మావే నని వారు అంటున్నారు. ముఖ్యమంత్రి స్వంతజిల్లా నెల్లూరు సీటుని ఈసారి వాళ్ళు గెలుచుకోగలరా అని టిడిపి వర్గాలు సవాల్ చేస్తున్నాయి. గుంటూరు జిల్లాలోని 4 స్థానాలు, తూర్పుగోదావరి జిల్లాలోని 3స్థానాలు, పశ్చిమగోదావరి జిల్లాలోని 2 స్థానాలు, ఇక ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, బొబ్బిలి, పార్వతీపురం, విశాఖపట్టణం, అనకాపల్లి తాము గెలుచుకుతీరుతామని కూడా దేశంవర్గాలు అంటున్నాయి.

ఇక రాయలసీమలో కడపతోపాటు మరో అయితే ఇంకా ఒకటి,రెండూ సీట్లు పోతామేతప్ప మిగతావి అన్ని మావేనని దేశం వర్గాల ధీమా! తెలంగాణాలో కూడా హైదరాబాద్, సికింద్రాబాద్ స్థానాలతోపాటు రెండుమూడు చోట్ల పోయినా మిగతావి అన్ని కూడా గెలుచుకోగలమనే ఆత్మవిశ్వాసంతో ఈ వర్గాలు వున్నాయి.

అధికారంలో ఎవరు ఉన్నా వారిమీద ఎంతో కొంత అసంతృప్తి రావడం తథ్యమని, 16 నెలలుగా అధికారంలో లేకపోవడమే తమకు ప్లస్‌పాయింట్ అని దేశం వర్గాల భావన! అదిగాక ఈ 16 నెలలూ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అవిసితి, అసమర్థ ప్రభుత్వంగా ఎలా వ్యవహరించింది ప్రజల ముందు ఎండగడతామని ఆ వర్గాలు చెబుతున్నాయి.

రాష్ట్రంలో తుపాను, తరువాత వర దలు రావడం, చాలామందిని ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరాతిఘోరంగా విఫలంకావడం, ప్రపంచబ్యాంకు నిధుల్ని పెద్ద ఎత్తున దుర్వినియోగం చేయడం, రాజధాని నగరంలోను, పరిసర ప్రాంతాలలోను పెద్ద ఎత్తున మతకలహాలు జరగడం, వీటి వెనుక పాలకపక్ష శాసన సభ్యులే వున్నారని ఆరోపణలు రావడం ఏడాది తిరిగీ తిరక్కముందే ముఖ్యమంత్రిని మార్చడం, అన్నిటి ధరలు ఆకాశాన్నంటిపోవడం ఈ రకం వైఫల్యాలు అన్ని ప్రజల ముందు ప్రచారం చేయాలని ప్రజలు వాస్తవాలు గ్రహించి తమకు ఓటువేసి గెలిపిస్తారని దేశంవర్గాలు ఆశాభావంతో వున్నాయి.

పోయిన ఎన్నికలలో అభ్యర్థులకు వారు జనవాహినిని మాత్రమే నరఫరా చేసిన దేశం అధిష్ఠానవర్గం ఈసారి అభ్యర్థులకు దాదాపు 7లక్షల రూపాయల నల్లడబ్బు మూటల్ని కూడా నరఫరా చేయాలని భావించినట్లు తెలుస్తోంది.

మతకలహాలతోపాటు కాంగ్రెస్ వైఫల్యాలు, బోఫోర్స్ కుంభకోణం మొదలైన అంశాలతో దేశం ఆడియో, వీడియో క్యాసెట్లని రూపొందించింది. భారీ ఎత్తున ఎన్టీఆర్ కటౌట్లని నిర్మిస్తున్నారు. ఈనెల 19న బ్రహ్మర్షి విశ్వామిత్ర సినిమాను విడుదల చేస్తున్నారు. దేశం అభ్యర్థి భుజంమీద ఎన్టీఆర్ చేయివేసి వున్న దృశ్యంతో వాల్ పోస్టర్లు లక్షలకు లక్షలు అమ్మివేయిస్తున్నారు. ఇక జెండాల సంగతి చెప్పాల్సిన పనిలేదు. తెలుగుదేశంపార్టీ జెండాలతో రాష్ట్రం అంతా పసుపుమయం చేయాలని ఆ పార్టీ ఆలోచన! ఏదివిమైనా నగానికంటే ఎక్కువస్థానాలు ఎలాగైనా కైవశం చేసుకోవాలని తెలుగుదేశంపార్టీ వ్యూహం రూపొందించి దానిని అమలు జరుపుతున్నది.

ఈనెల 14న ఢిల్లీలో జరిగే నేషనల్ ఫ్రంట్ ర్యాలీ, బహిరంగసభ, ప్రణాళిక విడుదలలో పాల్గొని హైదరాబాద్‌కు తిరిగివచ్చిన అనంతరమే పార్టీ ప్రచారం ప్రారంభించాలని ఎన్టీఆర్ నిర్ణయించారు. బహుశా ఈనెల 19న ప్రచారం ప్రారంభించవచ్చు. చైతన్య రథం సింగారించుకోవడం కూడా అయిపోయింది. ఈసారి దేశవ్యాప్తంగా ప్రచారం చేయాలా లేదా అనే విషయాన్ని ఎన్టీఆర్ ఇంకా నిర్ణయించుకోలేదు రాష్ట్రంలోనే కేంద్రీకరించి ఎక్కువ ప్రచారం చేయాలని ఇక్కడ ఎక్కువసీట్లు గెలుచుకొని జాతీయస్థాయిలో తన ప్రతిష్ఠను ఇనుమడింప చేసుకోవాలని ఎన్టీఆర్ ఉన్నట్లు తెలుస్తోంది.

ఇక కాంగ్రెస్ విషయానికివస్తే పులి మీద పుట్రలా అర్థాంతరంగా వచ్చిపడిన ఈ ఎన్నికలు ముఖ్యమంత్రి ఎన్.జనార్దన్‌రెడ్డికీ, పి.సి.సి.నేత వి. హనుమంతరావుకీ అగ్నిపరీక్షలా పరిణమించాయనడంలో సందేహంలేదు. రాష్ట్రంలో ఏ కొంచమైనా సీట్లుతగ్గి, కేంద్రంలో రాజీవ్‌గాంధీ అధికారంలోనికివస్తే వీరి పని ఇరకాటంలో పడిపోతుంది. నర్వశక్తులూ ఒడ్డి పోరాడి 30-35 స్థానాలకు తగ్గకుండా సాధించాలని వీరు గట్టి పట్టుదలతో వున్నారు.

రాష్ట్రంలో అధికారంలో లేనప్పుడే 39స్థానాలు రాగా, అధికారంలో ఉన్న సమయంలో ఆ సంఖ్యకి సమీపంగానైనా సీట్లు గెలుచుకోకపోతే అధిష్ఠాన వర్గం ఆగ్రహానికి గురికావలసి వస్తుందని కూడా వీరికి ఒక భయం వుంది. 'సుస్థిర పాలనను అందిస్తాం' అనే నినాదంతో 1980లో మాదిరిగా వీళ్ళు ప్రజలముందుకు రాలేకున్నారు.

రాష్ట్రంలోను, చివరకు దేశంలోను కూడా ఏ పార్టీ అవలంబించని వినూత్నతరహా రీతిలో ప్రచారం చేయాలని పిసిసినేత భావిస్తున్నట్లు తెలుస్తోంది. తన ప్రచారపరిధి ఎవరూ కాపీకొట్టని రీతిలో మిగతాపార్టీలు ప్రచారం ప్రారంభించిన తరువాతనే రంగంలోకి దూకాలని ఆయన పథకం రూపొందించారని అంటున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎక్కువభాగం ఆయన పర్యటించారు.

ఇక జనార్దన్‌రెడ్డి మాటకొస్తే ఎన్నికలమాట వెలువడిన నాటి నుంచి ఆయన సుడిగాలిలా రాష్ట్రమంతా చుట్టేస్తున్నారు. ప్రజలకు రకరకాల వాగ్దానాల్ని కురిపిస్తున్నారు. ప్రతిపక్షాల్ని దుమ్మెత్తిపోస్తున్నారు. సీనియర్ తెలుగు దేశంపార్టీ అధినేత కంటే కూడా జనార్దన్‌రెడ్డే ప్రచారంలో ఒక అడుగు ముందున్నారని చెప్పుకోవచ్చు ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించిన తరువాత వచ్చిన ఈ తొలి ఎన్నికలు తనకు పరీక్షలాంటివని, ఈ ఎన్నికలలో ఎక్కువస్థానాలు సంపాయించి తన ప్రతిభను, ప్రతిష్ఠను నిలబెట్టుకోవాలని జనార్దన్‌రెడ్డి యోచిస్తున్నారు. మొత్తానికి 35 స్థానాలకు తగ్గకుండా సీట్లను కైవశం చేసుకోవాలని కాంగ్రెస్‌వర్గాలు గట్టిపట్టుదలతో వున్నాయి.

పిసిసి నేతకు, ప్రభుత్వనేతకు మధ్య సమన్వయలేదని కూడా వార్తలు వస్తున్నాయి. అయితే వీటిని ఇరువురు తోసిపుచ్చుతున్నా కొన్ని స్థానాలకు అభ్యర్థుల్ని నిర్ణయించే విషయమై వీరి మధ్య స్వల్ప అభిప్రాయభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ప్రచారంలో తెలుగుదేశానికి తగ్గకుండా వుండాలని కూడా వాళ్ళు భావిస్తున్నారు. రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీల కటౌట్లను భారీ ఎత్తున తయారుచేయిస్తున్నారు.వాల్‌పోస్టర్లు, గోడల మీద రాతలలో కూడా ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు. ఆడియో, వీడియో క్యాసెట్లు గాంధీభవన్‌లో తయారవుతున్నాయి. అయితే ఈసారి కాంగ్రెస్‌పార్టీ గతంలో ప్రచారం చేసినట్లు పాములు, తేళ్లు, జెర్రులు, కప్పలు లాంటి క్రిమికీటకాలు, జంతువుల లొమ్ములతో ప్రచారం చేయడం విరమించుకున్నది. మొత్తానికి రాష్ట్రంలో నువ్వా, నేనా అనేరీతిలో ఈ రెండు పక్షాలు ఎన్నికలసమరాంగణానికి ప్రచార కదనశంఖం పూరించాయి.

తృతీయ ప్రత్యామ్నాయశక్తిగా ఎదగాలనుకుంటున్న బిజెపి కూడా వీటితో సమంగా ప్రచారంలో వుంది. ఇప్పటికే ఆ పార్టీ జంటనగరాలలో తన ఇతరప్రాంతాలలో అభ్యర్థుల్ని ఖరారుచేసి ప్రచారం చేసుకోవలసినదిగా వారికి ఆదేశాలు ఇచ్చింది. రామనామ స్మరణతో, అయోధ్యలో రామమందిర నిర్మాణం నినాదం పేరుతో ఆ పార్టీ అభ్యర్థులు రంగంలో ఉన్నారు. రాష్ట్రంలో తమ ఉనికిని కాపాడుకోవాలనే కోరికతో ఆపార్టీ వుంది. కనీసం ఒక్కస్థానం అయినా గెలుచుకోవాలని ఆపార్టీ అగ్రనేతలు ధృఢసంకల్పంతో వున్నారు.

మొత్తానికి అందరికీ కేంద్రబిందువైన ఓటర్ మారాజు చేతిలోనే పార్టీల భవితవ్యం, అభ్యర్థుల జాతకం ఆధారపడి వుంది. ఇంతకూ ఓటర్ మారాజు తమరి తీర్పు ఎటు?

చేసినతప్పిదాన్ని ఒప్పుకోండి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.జనార్దన్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని, ముఖ్యమంత్రి 'నియమ' బద్ధుడేనని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ టి.ఎన్.శేషన్ "క్లీన్‌చిట్" ఇచ్చిన దృష్ట్యా ముఖ్యమంత్రిపై చౌకబారు ఆరోపణలు చేసిన తెలుగుదేశం వాయిదా బుధవారం కాంగ్రెస్(ఐ)లో చేరిన కేంద్రమాజీమంత్రి శ్రీ బసవరాజ్ పాటిల్ అన్వారి న్యూఢిల్లీలో ఎ.ఐ.సి.సి. ప్రధానకార్యదర్శి శ్రీ గులాంనబీఆజాద్‌తో మాట్లాడుతున్న దృశ్యం.

'దేశం'కు కాంగ్రెస్ చురక

కులు బహిరంగంగా చెంపలేసుకొని తమ తప్పిదాన్ని ఒప్పుకోవాలని కాంగ్రెస్‌కు చెందిన శ్రీ పి.వి.శేషారెడ్డి, శ్రీ వనపల్ల చెంచయ్య, శ్రీ విష్ణువర్ధన్‌రెడ్డి, డి.కిరణ్‌కుమార్ (శాసనసభ్యులు) నేడిక్కడ విడుదల చేసిన ఒక సంయుక్తప్రకటనలో డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి ప్రభుత్వ హెలికాప్టర్‌ను ఎన్నికల ప్రచారానికి ఉపయోగించి అధికార దుర్వినియోగం చేశారంటూ నేషనల్ ఫ్రంట్ చైర్మన్ శ్రీ ఎన్.టి.రామారావు పాడుపుడిగా ఎన్నికలసంఘానికి చేసిన ఫిర్యాదు నిరాధారమైందని, ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని ఎన్నికల ప్రధానాధికారి నిర్ధారించిన దానిపై రామారావు ప్రజలకేం సమాధానం చెబుతారని వారు ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో శ్రీ రామారావు, ఆయన అల్లుళ్లు కాంగ్రెస్‌పార్టీపై, ముఖ్యమంత్రిపై బురదచల్లి రాజకీయలబ్ధి పొందాలనుకుంటే అది వట్టి భ్రమ మాత్రమే అవుతుందని వారన్నారు. తెలుగు దేశం హయాంలో ప్రభుత్వ హెలికాప్టర్‌ను ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకుని, అందుకు సంబంధించిన అద్దె మూడులక్షల రూపాయలను ఇంతవరకు చెల్లించకుండా ఎగనేసిన శ్రీ రామారావుగారు "అందరూ తనలాగే తప్పుడు విధానాలు అవలంబిస్తారనుకోవడం" పొరపాటని వారు ఎద్దేవా చేశారు. మామగారి రాజ్యంలో తమ ఇష్టారాజ్యంగా అధికారాన్ని చెలాయించి 'రుబాబు' చేసిన అల్లుళ్లకు ఏడాదిన్నరగా అధికారం లేకపోవడంతో పిచ్చిపట్టినట్లుందని, అధికారంలేదన్న అక్కసుతో ముఖ్యమంత్రిపై వారు మతిభ్రమించి ఆరోపణలు చేస్తున్నారని వారు విమర్శించారు.

కాంగ్రెస్‌వైపే ఓటర్ల మొగ్గు

మారాంతరంలేని పరిస్థితుల్లో భారత రాష్ట్రపతి 9వ లోక్‌సభని రద్దుచేసి మధ్యంతర ఎన్నికలను ప్రకటించారు.

అంతవరకు స్పష్టమైన మెజారిటీ లేని అతుకుల బొంతవంటి రెండు ప్రభుత్వాలు దేశాన్ని అస్తవ్యస్తంగా పాలించాయి జనతాదల్ పేరుతో నానా పార్టీల వాళ్లని కలుపుకుని శ్రీ వి.పి.సింగ్ పరిపాలన సాగించి మండల్ చిచ్చురగిల్చి పదవీచ్యుతుడయ్యారు. దానికి తోడు అప్పటి భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ లాల్‌కృష్ణ అద్వానీ తీసుకొచ్చిన రామజన్మభూమి సమస్య శ్రీ వి.పి. సింగ్‌కి కొరకరానికొయ్య అయింది. ఏడాదంతేనం శ్రీ వి.పి.సింగ్ పరిపాలన తరువాత భారత రాజకీయ రంగంలో చాలా గమ్మత్తయిన ప్రతిష్ఠంభన కొనసాగింది.

మధ్యంతర ఎన్నికల గురించి ఏ పార్టీ కూడా బాహాటంగా మాట్లాడలేకపోయింది. అయితే ఒక్క బి.జె.పి. మాత్రం మొదటి నుండీ మధ్యంతర ఎన్నికలు జరపమని కోరుతూనే ఉంది.

ఇటువంటి సందిగ్ధకరమైన పరిస్థితులు నెలకొని ఉండగా మళ్లీ అనేక పార్టీలు కూడికలు తీసివేతలు చేసిన జాబితాలు చేతపట్టుకుని రాష్ట్రపతిని కలిసి మంతనాలు సాగించాయి. ఆ మంతనాల ఫలితంగా శ్రీ చంద్రశేఖర్ ప్రధాన మంత్రి అయ్యారు. చంద్రశేఖర్ జనతాదల్ [ఎస్] పార్టీ పేరుతో స్వంత వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దీనికి కాంగ్రెస్ [ఐ] మద్దతు ఇస్తానని రాష్ట్రపతికి తెలిపింది. తనకంటే ఎన్నో స్థానాలు తక్కువ బలం కలిగిన చంద్రశేఖర్‌కి కాంగ్రెస్ [ఐ] మద్దతు కొనసాగుతుందని ఎవరూ ఊహించి ఉండరు. కాకపోతే ఎంతకాలం అని మాత్రమే ఎదురుచూడడం జరిగింది. చూసినట్లు గానే శ్రీ చంద్రశేఖర్ మూడు నెలలకే పదవిని వదలాల్సి వచ్చింది.

పదవులను వదిలిపెట్టిపోతున్న పార్లమెంటు సభ్యులు మాత్రం దేశానికి ఏమీ చెయ్యలేకపోయినా వారి వారి జీతభత్యాలను మాత్రం దర్జాగా పెంచుకుని ఇళ్లకి మరిలారు

ఇప్పుడు ఎన్నికలు వచ్చేస్తున్నాయి. ప్రజలలో మళ్ళీ కలవరం మొదలయింది. ఏ పార్టీ నాలుగుకూలాలపాటు అధికారంలో ప్రతికిబట్ట కడుతుందోనని ప్రతి పౌరుడూ ఆలోచిస్తాడు

వెంటనే కమిషన్ అంటూ ఒక పార్టీ, రామజన్మభూమి అంటూ మరో పార్టీ, స్థిరత్వం అంటూ మరో పార్టీ నినాదాలు, దానాలు చేస్తూ ముందుకు వస్తున్నాయి. దేని విధానం దానికి గొప్పగానే ఉంటుంది. పాపం మాజీ ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌గారు మండల్ వాదంతో పాటు సెక్యులరిజం, సాంఘిక న్యాయం అనే పాటను అందుకొన్నారు. భారతీయ జనతా పార్టీ మాత్రం రాముడు - రొట్టె - న్యాయం అనే నినాదాన్ని చేపట్టింది. అంతేకాకుండా అనలయిన సెక్యులరిజం అందిస్తాం అని కూడా ఆ పార్టీ అంటోంది. దీనిపై శ్రీ ఎల్.కె. అద్వానీ మాట్లాడుతూ భారతదేశంలో హిందువులు అధికసంఖ్యాకులు కావడం వల్లే ఈ దేశం సెక్యులర్ దేశంగా మిగిలి ఉంది' అని అన్నారు. ఒక విధంగా అది కూడా నిజమేనేమోనని అనిపిస్తుంది.

అలాగే ప్రస్తుత తాత్కాలిక ప్రధాన మంత్రి కూడా సెక్యులరిజం సమానత్వం మొదలయిన అంశాలనే ఎంచుకున్నారు.

అయితే కాంగ్రెస్ [ఐ] పార్టీ మాత్రం 'సుస్థిర ప్రభుత్వం' అనే పాటనే వీనుల విందయిన పల్లవితో హోరెత్తిస్తోంది. నిజానికి రద్దయిన లోక్‌సభలో అతిపెద్ద సంఖ్యలో ప్రాతినిధ్యం గల ఏకైక పార్టీ కాంగ్రెస్ [ఐ]. ప్రస్తుతం ఈ సుస్థిర నినాదం ఎంత వరకు పని చేస్తుందో చూడవలసి ఉంది

1989లో జరిగిన ఎన్నికలలో ఒక అభ్యర్థికి ఒకే అభ్యర్థి అనే సూత్రంతో కాంగ్రెస్ మీద అన్ని పార్టీలూ తిరుగుబాటు చేసాయి. ఒక విధంగా కాంగ్రెస్ వ్యతిరేకతని సొమ్ము చేసుకున్నాయి.

ఈసారి ఏం జరుగుతుందో అంతా అనిశ్చితంగా ఉంది. ఈ అంశాన్ని కొంత మంది పత్రికా రచయితలు చేసిన పరిశోధన మనకి కొంత వరకు గెలుపు ఓటమిలను తేల్చి చెప్పగలదని అనుకోవచ్చు.

దేశంలోని ఏడు పెద్ద పెద్ద నగరాలలో జరిపిన ఇంటర్వ్యూలో అసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. ఢిల్లీ, మద్రాసు, బొంబాయి, కలకత్తా, బెంగుళూరు, లక్నో, పాట్నాలలో ఒక్కొక్క చోట దాదాపు 200 మందికిపైగా వ్యక్తులను ఇంటర్వ్యూ చేస్తే కాంగ్రెస్ [ఐ]కే ఎక్కువ విజయావకాశాలు కనిపించాయి. ఈ రకంగా చూస్తే కాంగ్రెస్ [ఐ]కి 42 శాతం మంది, జనతాదల్ [ఎస్]కి 26 శాతం మంది, జనతాదల్‌కి 17 శాతం, భారతీయ జనతాపార్టీకి 11 శాతం అనుకూలంగా అభిప్రాయాలు వెల్లడయ్యాయి. శ్రీ దేవీలాల్ వ్యక్తిగతంగా ఈ సర్వేలో పేర్కొనడం జరిగింది. అయితే ఆయన నాయకత్వాన్ని కేవలం 1 శాతం ప్రజలే బలపరిచారు. మొత్తం ఏడు నగరాలలోనూ ఆయనకి అతి తక్కువ అనుకూలత వ్యక్తమయింది. ఏ పార్టీ అయినా అసలు ఈ ఎన్నికల్లో మెజారిటీ సాధిస్తుందా అని అడిగిన ప్రశ్నకు 44 శాతం మంది అవునని, 50 శాతం మంది ఏ పార్టీకి మెజారిటీ రాదని 5 శాతం మంది ఏ విషయమూ చెప్పలేమని అన్నారు. అలాగే ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది, మెజారిటీ సాధిస్తుంది అని అడిగినప్పుడు కాంగ్రెస్ [ఐ] 66 శాతం, జనతాదల్, నేషనల్ ఫ్రంట్ 12 శాతం, జనతాదల్ [ఎస్] 9 శాతం, బి.జె.పి 11 శాతం ఎటూ చెప్పలేని వాళ్ళు 1 శాతం తేలారు.

ఎవరికి ఓటేస్తారు? అని అడిగితే కాంగ్రెస్‌కి 40 శాతం, నేషనల్ ఫ్రంట్‌కి 12 శాతం, జనతాదల్ [ఎస్]కి 9 శాతం, బి.జె.పి.కి 12 శాతం, ఎటూ చెప్పలేమని 1 శాతం చెప్పారు. శ్రీ వి.పి. సింగ్ ప్రభుత్వం చంద్రశేఖర్ ప్రభుత్వాలలో ఏది బాగా ఉంది అని అడిగిన ప్రశ్నకు శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వమే బాగుందని 51 శాతం, సమానంగా ఉందని 25 శాతం, బాగా లేదని 27 శాతం చెప్పగా 3 శాతం మంది ఏమీ చెప్పలేక పోయారు.

రాజీవ్‌గాంధీ తరవాత శ్రీ చంద్రశేఖర్‌కే అధిక శాతం ఆదరణ లభించినట్లు సర్వే తెలుపుతోంది.

ప్రధానమైన సమస్యల విషయంలో అయోధ్యకు అత్యధిక శాతం అంటే 22 శాతం ప్రజలు గుర్తించారు. మండల్ కమిషన్ సిఫార్సులను 13 శాతం, అవినీతిని 2 శాతం, నిరుద్యోగాన్ని 16 శాతం, అధిక ధరలను 22 శాతం, అస్థిరత్వాన్ని 15 శాతం మంది గుర్తించారు. అంతే కాకుండా దేశ ఐక్యతకు భంగకరమని 4 శాతం మంది చెప్పారు.

ప్రస్తుతం కాంగ్రెస్ [ఐ], బి.జె.పి. పార్టీల మధ్యనే ప్రధానమైన పోటీ ఉన్నట్లుగా కూడా అనిపిస్తోంది. మిగిలిన పార్టీలన్నీ కనీసం అభ్యర్థులను కూడా నిలబెట్టుకో లేనంతటి అల్పమైనవే.

వివిధ నాలు గురించి ప్రజలలో చాలా తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అలాగే పై ఏడు నగరాలలో కూడా ఇదే విధమైన భావం వ్యక్తం అవుతోంది. జనతాదల్ [ఎస్], జనతాదల్ విలీనానికి 16 శాతం ప్రజలు అనుకూలత వ్యక్తం చేయగా 70 శాతం మంది వ్యతిరేకించారు. అలాగే జనతాదల్ [ఎస్], కాంగ్రెస్ [ఐ] విలీనం గురించి 28 శాతం అనుకూలంగానూ 58 శాతం మంది వ్యతిరేకంగానూ స్పందించారు. వామపక్షాలు, జనతాదల్, నేషనల్ ఫ్రంట్‌ల పొత్తును 33 మంది అనుకూలించగా 53 మంది వ్యతిరేకించారు. అలాగే వామపక్షాలు, కాంగ్రెస్ [ఐ] పొత్తును 16 శాతం అనుకూలంగా 70 శాతం వ్యతిరేకత వ్యక్తం చేశారు.

మొత్తం మీద పరిస్థితి అంతా సాధారణ మానవునికి అర్థమైపోతూనే ఉంది. ఎన్నికల చైతన్యం ఎటువైపు మొగ్గుతుందో వేచి చూడవలసిందే కానీ బొత్తిగా పరిశీలనలపై ఆధారపడడం కష్టం. భారతీయ జనతా పార్టీకి ఢిల్లీలో 20 శాతం, లక్నోలో 26 శాతం, బెంగుళూరులో 21 శాతం మద్దతు సంపాదించింది.

మొత్తం మీద సర్వేలో పాల్గొన్న వారందరిలోనూ అధిక సంఖ్యాకులు ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాదనే చెప్పారు. దాదాపు 66 శాతం మంది కాంగ్రెస్ [ఐ] తిరిగి అధికారంలోకి రానున్నదనే భావిస్తున్నారు. ఎన్నికల వరకూ వేచి ఉందాం.

కాంగ్రెస్(ఐ),అన్నాడి.ఎమ్.కె లమధ్యసీట్లపంపిణీ

మద్రాసు, ఏప్రిల్ 12: మేనెలలో జరుగనున్న లోక్‌సభ, రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో తమిళనాడు, పుదుచ్చేరిలో తాము పోటీ చేయనున్న నియోజకవర్గాల పేర్లను అఖిలభారత అన్నాడి.ఎమ్.కె, కాంగ్రెస్(ఐ) పార్టీలు గురువారం ప్రకటించాయి. కుమారి జయలలిత అభ్యర్థన మేరకు ప్రతిష్టాకరమైన దక్షిణ మద్రాసు లోక్‌సభ సీటును కాంగ్రెస్(ఐ) అన్నాడి.ఎమ్.కె కు వదిలివేయటం విశేషం గురువారం ఇక్కడ విడుదలైన ఒక సంయుక్త ప్రకటనపై ఎ.ఐ.ఎ.డి.ఎమ్.కె ప్రధాన కార్యదర్శి కుమారి జయలలిత, తమిళనాడు కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ కె. రామమూర్తి సంతకాలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎ ఐ ఎ డి.ఎమ్ కె దాని [illegible] అన్నాడి 66సీట్లకు పోటీ చేస్తాయి

1989 ఎన్నికల్లో కాంగ్రెస్(ఐ) 28 సీట్లు గెల్చుకున్నది ఈ పర్యాయం వాటిల్లో ఒక్క సీటు లోకి దిగవుతుంది. 1984, 1989 ఎన్